నవతెలంగాణ 1
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్-ములుగు
శుక్రవారం జులై 19, 2024 www.navatelangana.com

విద్యుత్ ప్రమాదాల పట్ల ప్రతి ఒక్కరికీ అవగాహన అవసరం

వినియోగదారులు విద్యుత్ అధికారులు, సిబ్బంది సేవలను సద్వినియోగం చేసుకోవాలి

ఎన్పీడీసీఎల్ సూపెరింటెండింగ్ ఇంజనీర్ మల్హార్ నాయక్

నవతెలంగాణ-ములుగు

నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్ ములుగు జిల్లా భూపాలపల్లి సర్కిల్ పరిధిలో వినియోగదారులకు విద్యుత్ ప్రమాదాల పట్ల అవగాహన కల్పిస్తున్నామని సూపెరింటెండింగ్ ఇంజనీర్ మల్హార్ నాయక్ తెలిపారు. గురువారం మల్హారు నాయక్ మాట్లాడుతూ ప్రజలు బట్టలు ఆరవేసే జివి దండెం వైర్లపై నుండి విద్యుత్ వైర్లు వెల్లడం వలన విద్యుత్ వైర్లలో ఇన్సులేషన్ సరిగ్గా లేకపోవడం వలన దండెములకు విద్యుత్ సరఫరా అయ్యి షాక్ గురయ్యే ప్రమాదం ఉందని, కనుక ప్లాస్టిక్ దండెములను ఉపయోగించాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లో ఇనుప రేకులకు తగులకుండా వైర్లను వినియోగించుకోవాలని సూచించారు. ప్రధానంగా భద్రత పట్ల నిర్లక్ష్యం , అవగాహన లోపం వలన విద్యుత్ వినియోగదారుల గహాలలోని నాణ్యమైన వైరింగ్ లేకపోవడం వల్ల , నాసిరకం విద్యుత్ పరికరాలు వాడటం వలన, రైతులు స్విచ్ బోర్డు,మోటార్ స్టార్టర్ ల దగ్గర భద్రత ప్రమాణాలు (ఎర్తింగ్) పాటించక పోవడం వలన విద్యుత్ ప్రమాదాలు తరచుగా జరుగుతున్నాయని అన్నారు.



విద్యుత్ ప్రమాదాల నివారణకు అనుసరించాల్సిన పలు సూచనలు చేశారు. ముఖ్యంగా రైతు సోదరులు తమ వ్యవసాయ అవసరాల నిమిత్తం, వ్యవసాయ పంపుసెట్లను వినియోగించినప్పుడు కరెంటు మోటార్లు, ఫుట్ వాల్వులు, సర్వీసు వైర్లకు ఇన్సులేషన్ విద్యుత్ ప్రసారం జరిగి ప్రమాదాలు జరుగుతున్నాయనీ, కరెంటు మోటార్లను కాని, పైపులను కాని, ఫుట్ వాల్వులను కాని ఏమరపాటుతో తాకకూడదనీ, వ్యవసాయ పంపుసెట్లను, స్టార్టర్లను విధిగా ఎర్త్ చేయవలెననీ, విద్యుత్ ప్రమాదాలు ఎర్త్ చేయబడని పరికరాల వల్లే జరుగుతాయన్నారు. పశువులను మేతకు తీసుకువెళ్ళినప్పుడు కరెంట్ ట్రాన్స్ఫార్మర్లు, స్తంబాలు దగ్గరికి వెళ్ళకుండా కాపరి వాళ్ళు జాగ్రత్త వహించాలని కోరారు. ఇంటి వైరింగ్ కు సరైన ఎర్తింగ్ చేయండనీ, నాణ్యమైన ప్లగ్గులు, సెల్ ఫోన్ చార్జర్లను ఉపయోగించండన్నారు. ట్రాన్స్ ఫార్మర్ల వద్ద అనధికారంగా ఫ్యూజులు మార్చడం, రిపేరుచేయడం, ఎబి స్విచ్లు ఆపరేట్ చేయడం, కాలిన తీగలను సరిచేయడం ప్రమాదకరమని, వ్యవసాయ పంపుసెట్లకు ఫేజ్ కన్వర్టర్ వాడటం నిషేధమని అన్నారు.

సెల్ఫోన్ ఛార్జింగ్ పెట్టి తడి చేతులతో తాకి మాట్లాడం వలన షాక్కు గురై చనిపోతున్నారని,చార్జింగ్ బంద్ చేసి మాట్లాడాలని సూచించారు. కొన్ని చోట్ల జంతువుల నుండి పంట రక్షణ కొరకు విద్యుత్తు ఫెన్సింగ్ వేస్తున్నారని, ఇది చట్ట రిత్యా నేరం, పంట చుట్టు విద్యుత్తు ఫెన్సింగ్ ఉన్నచోట జాగ్రత్త చాలా అవసరం అటు వైపు వెళ్ళకుండా జాగ్రత్త వహించాలని, పొలాలకు విద్యుత్ కంచెలు వేయరాదన్నారు. గ్రామీణ వినియోగదారులు తమ పరిధిలోని క్షేత్రస్థాయి విద్యుత్ సిబ్బంది లైన్మెన్, లైన్ ఇన్స్పెక్టర్, సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్, సబ్ ఇంజనీర్, సెక్షన్ ఆఫీసర్లను సంప్రదించి వారి సేవలను పొందాలన్నారు. మీ నెలవారీ కరెంట్ బిల్లులో ముద్రించిన ఏఈ ల ఫోన్ నెంబర్ ముద్రించి ఉంటుందనీ, ఆ నెంబర్ ను సంప్రదించి సేవలు పొందాలని ఆయన తెలిపారు.

లక్కీడ్రాలో గెలిచిన ముగ్గురికి బహుమతులు

నవతెలంగాణ-వరంగల్

గోల్డెన్ జాయ్ లక్కీ డ్రాలో గెలిచిన ముగ్గురికి బుధవారం ఇండెల్ మని గోల్డ్లోన్ జోనల్ మేనేజర్ రమేష్రాజు చేతుల మీదుగా బహుమతులను ప్రదానం చేశారు. అనంతరం మేనేజర్ రమేష్ రాజు హాజరై మాట్లాడుతూ ఇండెల్ సంస్థ మూడున్నర ఏండ్ల క్రితం వరంగల్లో బ్రాంచ్ని ప్రారంభించిందని, వరంగల్ ప్రజలకు తమ సేవలు ఎల్లవేళలా అందుబాటులో ఉంటాయని అన్నారు. గోల్డెన్ జాయ్ లక్కీ డ్రాలో వరంగల్వాసులు ముగ్గురు లక్కీ డ్రాకు ఎంపిక కావడం అభినందనీయమాన్నరు. మొదటి బహుమతి ధర్మారంకు చెందిన చిలువేరు సాంబయ్య కువాషింగ్ మెషిన్, రెండో బహుమతి మొబైల్ ఫోన్ సౌందర్యకు, మూడో బహుమతి గోల్డ్ కైన్ నిరంజన్ గెలుచుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరియా మేనేజర్ ఆకాష్ రత్న, మేనేజర్ చెద రాల రాజు, అసిస్టెంట్ మేనేజర్ ఆకుతోట క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.



సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

నవతెలంగాణ-చెన్నరావుపేట

వర్షాకాలంలో అంటువ్యాధులు వ్యాపించే అవకాశం ఉన్నందున సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ ప్రకాశ్ అన్నారు. గురువారం మండలంలోని జోజీపేట గ్రామంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని ఆయన సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత పట్ల ప్రజలను చైతన్యం చేయ్యాలని సూచించారు. ఇంటిచుట్టు మురుగు నీరు నిలువ లేకుండా చూడాలన్నారు. ఈ సందర్భంగా 50మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. జ్వర పీడుతులకు రక్త నమూనాలు సేకరించారు. కార్యక్రమంలో వైద్యాధికారి సరోజ, హెల్త్ సూపర్ వైజర్లు రామెల్, సువార్త, వైద్య సిబ్బంది వెంకటరెడ్డి, సురేందర్, సరియ, లింగమూర్తి, పుష్పలత, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలి

-ఎస్ఐ సిహెచ్ రఘుపతి

నవతెలంగాణ-ఖానాపురం

యువత మొబైల్ ఫోన్లలో అవసరం లేని యాప్లను ఇన్స్టాల్ చేసుకుంటూ, అనవసరపు లింకులను ఉపయోగించడం వలన సైబర్ నేరాలకు గురయ్యే అవకాశం ఉంటుందని వాటిపట్ల యువత అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ సిహెచ్ రఘుపతి అన్నారు. ఈ సందర్భంగా వారు మండలంలోని బుధరావుపేటలో గల ఆదర్శ పాఠశాలలో సైబర్ క్రైమ్, మాదక ద్రవ్యాల నిర్మూలనపై పాఠశాల ప్రిన్సిపల్ సధాకర్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. చదువుకునే విద్యార్థులు మాదకద్రవ్యాల, సైబర్ క్రైమ్ల పట్ల అవగాహన కలిగి ఉండాలని అన్నారు. మొబైల్లో తెలియని లింకులను క్లిక్ చేయకుండా, చిన్న పిల్లలు ఇష్టానుసారంగా గేమ్స్ ను ఫోన్లో డౌన్లోడ్ చేయకూడదని సూచించారు. మొబైల్కు గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేసి ఓటిపి చెప్పమని అడిగితే చెప్పకూడదని తద్వారా సైబర్ క్రైమ్ బారిన పడే అవకాశం ఉంటుందని సూచించారు. సైబర్ నేరాలకు గురైన బాధితులు 1930 టోల్ ఫ్రీ నెంబర్కి ఫోన్ చేసి సమాచారం అందించాలని కోరారు. యువత మాదక ద్రవ్యాలకు బానిస కాకుండా తల్లిదండ్రులను గౌరవపరిచే విధంగా చదువుకొని ఉన్నత స్థానాలలో స్థిరపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐ శ్రీ రాజగోపాల్, ఎర్రన్న, కళాశాల సిబ్బందితోపాటు పలువురు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



బాధిత కుటుంబానికి చేయూత

నవతెలంగాణ-పర్వతగిరి

వర్ధన్నపేట పట్టణానికి చెందిన తోట జనార్ధన్ ఇటీవల గేదె దాడిలో గాయపడి మతి చెందాడు. కాంగ్రెస్ పార్టీ వర్ధన్నపేట పట్టణ అధ్యక్షులు మైస సురేష్ ఆధ్వర్యంలో గురువారం కాంగ్రెస్ పార్టీ నాయకులు బాధిత కుటుంబ సభ్యులకు 50కిలోల బియ్యం అందజేశారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిలర్ సమ్మెట సుదీర్, నాయకులు సిలువేరు శ్రీధర్, అయిత ప్రవీణ్కుమార్,మహ్మద్ అన్వర్, వంశీ, అశోక్ పాల్గొన్నారు.

ప్రభుత్వ వైద్యురాలు చీటింగ్..

సంతకం తేడాతో చెక్కు జారీ..

మోసగించిందని బాధితుడు పోలీసు స్టేషన్ ఫిర్యాదు..



నవతెలంగాణ-నర్సంపేట

ఓ ప్రభుత్వ వైద్యురాలు సంతకం తేడాతో ఇచ్చి మోసగించిందని వ్యక్తి పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేశాడు. బాధితుడు కథనం ప్రకారం.. నర్సంపేట పట్టణానికి చెందిన ప్రముఖ ప్రభుత్వ వైద్యురాలు మోతె నవత కొద్దిరోజుల క్రితం సంగెపు నరేష్ అనే వ్యక్తి దగ్గర భూమి కొనుగోలు చేసింది. ఈ వ్యవహారంలో చివరిగా రూ. 5లక్షలు ఇవ్వాల్సి ఉంది. చెక్కు ఇస్తాను రిజిస్ట్రేషన్ చేయమని కోరగా అంగీకరించాడు. అనుకున్న ఒప్పందం ప్రకారం చెక్కు తీసుకొన్న తదుపరి రిజిస్ట్రేషన్ చేశాడు. ఆ తర్వాత కొద్ది రోజుల తర్వాత చెక్కు తీసుకుని బ్యాంకు కు విత్ డ్రా చేసుకోవడానికి వెళ్లగా అక్కడ సంతకం మ్యాచ్ కావడం లేదు అంటూ బ్యాంకు అధికారులు చెప్పారు.ఈ విషయంపై డాక్టర్ నవతను నరేష్ సంప్రదించగా నీకు డబ్బులు ఇచ్చేదే లేదంటూ బుకాయించింది. తనకు సంతకం మ్యాచ్ కాకుండా ముందస్తుగానే డాక్టర్ పతకం ప్రకారం చెక్కు ఇచ్చి మోసగించందని గ్రహించిన నరేష్ పోలీసులను ఆశ్రయించాడు. సదరు డాక్టర్పై చట్ట ప్రకారం చర్యలు తీసుకోని న్యాయం చేయాలని వేడ్కొన్నాడు.

ఉమ్మడి వరంగల్లో 1.46 లక్షల మందికి రుణ మాఫీ

రూ.816.78 కోట్లు సర్వత్రా సంబురాలు

కౌలుదార్లకు, రైతుమిత్రలకు వర్తించని 'మాఫీ'

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి వరంగల్ జిల్లాలో రాష్ట్ర ప్రభుత్వం రూ.1లక్ష రుణమాఫీకి సంబంధించిన నిధులను బ్యాంకులకు జమ చేయడంతో రైతులు పెద్ద ఎత్తున సంబురాలు జరుపుకున్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లావ్యాప్తంగా 1లక్షా46 వేల119 మంది రైతులకు రూ.816.78 కోట్ల నిధులను రాష్ట్ర ప్రభుత్వం రైతుల ఖాతాల్లో జమ చేసింది. ఈ సందర్భంగా రైతులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సంబురాలు ఘనంగా నిర్వహించారు. రైతు వేదికల్లో రైతులతో సాయంత్రం ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి ముఖాముఖి కావడం, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, కలెక్టర్లు, వ్యవసాయాధికారులు, రైతులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. 2022మే 6వ తేదీన వరంగల్ నగరంలో రాహుల్గాంధీ కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన బహిరంగసభలో వరంగల్ రైతు డిక్లరేషన్ను ప్రకటించారు. ఇందులో భాగంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రూ.2 లక్షల రుణాన్ని ఏకకాలంలో మాఫీ చేస్తామని ప్రకటించింది. ఇందులో భాగంగా గురువారం సాయంత్రం 4.00 గంటలకు రాష్ట్రవ్యాప్తంగా రైతు వేదికలలో సంబురాలు నిర్వహించారు. తొలుత రూ.1 లక్ష రుణాన్ని మాఫీ చేస్తూ రైతుల ఖాతాల్లో రాష్ట్ర ప్రభుత్వం నిధులను జమ చేసింది. దీంతో రాహుల్గాంధీ, సీఎం రేవంత్రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్రావుల ఫోటోలకు రైతులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు క్షీరాభిషేకం చేసి హర్షం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్రెడ్డి హైద్రాబాద్ నుండి రాష్ట్రవ్యాప్తంగా రైతు వేదికలలో సమావేశమైన రైతులతో ముచ్చటించారు. 2018 డిసెంబర్ 12 నుండి 2023 డిసెంబర్ 9 మధ్య రుణాలు తీసుకున్న రైతులకు రూ.2 లక్షల రుణ మాఫీని వర్తింపచేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

కౌలుదార్లకు, రైతుమిత్రలకు వర్తించని రుణమాఫీ

కౌలుదార్లకు, రైతుమిత్రలకు రాష్ట్ర ప్రభుత్వం రుణమాఫీ పథకాన్ని వర్తింపచేయలేదు. రైతు సంఘాలు కౌలుదార్లకు, రైతుమిత్ర గ్రూపులకు, రీషెడ్యూల్ అయిన రుణాలకు రుణ మాఫీని వర్తింపచేయాలని డిమాండ్ చేసినా రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోలేదు.



వరంగల్ జిల్లాలో రూ.134.20 కోట్లు

వరంగల్ జిల్లాలో 22 వేల 061 మంది రైతులకు రూ.134.20 కోట్ల నిధులు జమ అయ్యాయి. జిల్లాలో వరంగల్ తూర్పు, నర్సంపేట, వర్ధన్నపేట నియోజకవర్గాలున్నాయి. హన్మకొండ జిల్లాలో 25 వేల 391 మంది రైతులకు రూ.141.96 కోట్ల నిధులు బ్యాంకు ఖాతాల్లో జమ అయ్యాయి. జిల్లాలో వరంగల్ పశ్చిమ, పరకాల నియోజకవర్గాలున్నాయి.

జనగామ జిల్లాలో రూ.233.32 కోట్లు

జనగామ జిల్లాలో 39 వేల 635 మంది రైతులకు రూ.233.32 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం వారి ఖాతాల్లో జమ చేసింది. జనగామ జిల్లాలో జనగామ నియోజకవర్గంలో జనగామ మండలంలో 2,289 మంది రైతులు, బచ్చన్నపేటలో 2,257, నర్మెట్టలో 1,605, తరిగొప్పులలో 1,222 మొత్తం జనగామ నియోజకవర్గంలో 7,373 మంది రైతులకు తొలిదఫాలో రూ.1లక్ష రుణమాఫీలో భాగంగా లబ్ధిపొందారు. స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గంలో 14,168 మంది రైతులకు రూ.83.62 కోట్ల మేరకు రైతుల ఖాతాల్లో జమ అయ్యాయి. స్టేషన్ఘన్పూర్ మండలంలో 2,493, చిల్పూరులో 1,154, రఘునాథపల్లిలో 3,227, లింగాల ఘనపురంలో 1,829, జఫర్గఢ్లో 2,224 మంది రైతులు లబ్ధిపొందారు. పాలకుర్తి నియోజకవర్గంలో 13,945 మంది రైతులకు రూ.80.65 కోట్లు వారి ఖాతాల్లో జమ అయ్యాయి. పాలకుర్తి మండలంలో 3,915, దేవరుప్పులలో 3,249, కొడకండ్లలో 909, పెద్దవంగర, తొర్రూరు మండలాల్లో 3,643 రైతులు లబ్ధిపొందారు.

మహబూబాబాద్ జిల్లాలో రూ.159.65 కోట్లు

మహబూబాబాద్ జిల్లాలో 27,249 మంది రైతులకు రూ.159.65 కోట్ల మేరకు లబ్ధి జరిగింది. మహబూబాబాద్ నియోజకవర్గంలో 10,167 మంది రైతులకు రూ.58.23 కోట్లు, డోర్నకల్ నియోజకవర్గంలో 10,298 మంది రైతులకు రూ.62.36 కోట్ల మేరకు రైతుల ఖాతాల్లో నిధులు జమ అయ్యాయి.

ములుగులో రూ.69.97 కోట్లు

ములుగు జిల్లాలో 12 వేల 906 మంది రైతులకు రూ.69.97 కోట్లను వారి ఖాతాల్లో జమ చేశారు. ములుగు జిల్లాలో ములుగు నియోజకవర్గంతోపాటు భద్రాచలం నియోజకవర్గానికి చెందిన మండలాలున్నాయి. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో 16 వేల 502 మంది రైతులకు నిధులు జమ చేశారు. భూపాలపల్లి, మంథని నియోజకవర్గాలున్నాయి. భూపాలపల్లి నియోజకవర్గానికి చెందిన 11,302, మంథని నియోజకవర్గానికి చెందిన 5,200 మంది రైతులు ఈ రుణమాఫీలో లబ్ధిపొందారు.

పది రోజుల్లో వరంగల్లో రాహుల్తో సంబురాలు

వరంగల్ డిక్లరేషన్లో భాగంగా రైతులకు రెండులక్షల రుణమాఫీని ఏకకాలంలో చేస్తామని ఇచ్చిన హామీని అమలు చేసిన క్రమంలో రానున్న పది రోజుల్లో రాహుల్గాంధీని వరంగల్కు ఆహ్వానించి భారీ విజయోత్సవ సభను నిర్వహిస్తామని సీఎం రేవంత్రెడ్డి స్పష్టం చేశారు. గురువారం సాయంత్రం రుణమాఫీలో భాగంగా వీడియో కాన్ఫరెన్స్లో ఖిలా వరంగల్ మండలంలోని బొల్లికుంట రైతు వేదికలో పాల్గొన్న రైతు ఎల్లయ్యతో సీఎం ముచ్చటించారు. ఈ సందర్భంగా ఎల్లయ్య మాట్లాడుతూ మీరిచ్చిన మాట ప్రకారం రుణమాఫీ చేసినందుకు కృతజ్ఞతలు. ఈ పండుగను ఘనంగా జరుపుకోవాలని కోరారు. ఈ నేపథ్యంలో సీఎం వరంగల్కు రాహుల్గాంధీని తీసుకొస్తానని హామీ ఇచ్చారు.

పేదల గుడిసెలను కూల్చిన అబ్బాస్ను అరెస్టు చేయాలి

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సీహెచ్ రంగయ్య

నవతెలంగాణ-కాశిబుగ్గ

మల్లు స్వరాజ్యం నగర్-2లో పేదల గుడిసెలను కూల్చిన అబ్బాస్ అనే వ్యక్తిని వెంటనే అరెస్టు చేయాలని సీపీఐ(ఎం) వరంగల్ జిల్లా కార్యదర్శి సీహెచ్ రంగయ్య డిమాండ్ చేశారు. గురువారం భట్టుపల్లి రోడ్డు సమీపంలోని మల్లు స్వరాజ్యం నగర్లో అబ్బాస్, అతని అనుచరులు కూల్చిన గుడిసెలను సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సిహెచ్ రంగయ్య, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ముక్కెర రామస్వామి, సింగరపు బాబులు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెండేండ్ల క్రితం 30గంటల ప్రభుత్వ భూమిలో ఇల్లు లేని నిరుపేదలు సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో మల్లు స్వరాజ్యంనగర్ (2)పేరుతో గుడిసెలు వేసుకొని నివసిస్తున్నారని అన్నారు. ఈ క్రమంలో అబ్బాస్ అనే భూ కబ్జాదారుడు పదిమంది రౌడీలను వెంటవేసుకొనికి వచ్చి జేసీబీతో బుధవారం అర్ధరాత్రి వచ్చి ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తూ పేదల గుడిసెలను నేలమట్టం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. అబ్బాస్ అనే వ్యక్తి దొంగ కాగితాలు సష్టించి సర్వేనెంబర్ 495 వేసి ప్రభుత్వ భూమిని దొంగ పట్టా చేయించుకుని ప్రజలను ఇబ్బందులు పెడుతు న్నారని ఆరోపించారు. ఈ భూమిని రెవెన్యూ అధికారులు సర్వే చేసి ప్రభుత్వ భూమిగా తేల్చారని,ఈ విషయం భూకబ్జాదారు అబ్బాస్కు కూడా తెలియజేశామని అన్నారు. కానీ అబ్బాస్ అధికారుల వద్దకు వెళ్లకుండా గుండాలను, రౌడీ షీటర్లను మద్యం మత్తులో వెంట తీసు కువచ్చి మారణాయుధాలతో గుడిసె వాసులను భయభ్రాంతులకు గురి చేసి గుడిసెలను కూల్చడం దారుణమన్నారు. తక్షణమే అబ్బాస్ను, అతని అనుచరులను అరెస్టు చేసి గుడిసెవాసులకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ప్రభాకర్, సాజియా, జుబేదా, ఇస్మాయిల్, యాకుబ్పాషాపాల్గొన్నారు.



విద్యార్థుల ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి

నవతెలంగాణ-పర్వతగిరి

విద్యార్థుల ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని ఎంపీడీఓ శంకర్ తెలిపారు. మండల కేంద్రంలోని ట్రైబల్ వెల్ఫర్ గురుకుల పాఠశాలను గురువారం ఆయన సందర్శించారు. పాఠశాలలో మౌలిక వసతులు, హాస్టల్లోని బోజనశాలలోని వంటలను పరిశీలించారు. మంచి శుచి, రుచికరమైన భోజనం అందించాలని సిబ్బందికి సూచించారు. అనంతరం ఆయన పాఠశాల ప్రిన్సిపాల్ అపర్ణకు, సిబ్బందికి పారిశుధ్యం పట్ల, విద్యార్థుల ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచనలు చేశారు.ఈ సందర్భంగా పాఠశాల సిబ్బంది స్థానిక పంచాయతి కార్యదర్శి రఘు ఉన్నారు.



అంబరాన్ని అంటిన రైతు రుణమాఫీ సంబరాలు

బాణసంచాలతో కాల్చి సంబరాలు

రైతును రాజును చేయడమే సీఎం లక్ష్యం

కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్

సీఎం, డిప్యూటీ సీఎం భట్టి, మంత్రులు సీతక్క, తుమ్మల చిత్రపటాలకు పలాభిషేకం

నవతెలంగాణ-ములుగు

రైతు రుణమాఫీ సంబరాలు ములుగు జిల్లా కేంద్రంలో అంబరాన్ని అంటాయి. రైతును రాజు చేయడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీష్రావు రాజీనామాకు సిద్ధంగా ఉండాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ అశోక్ తెలిపారు. జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు అధ్యక్షుడు పైడాకుల అశోక్ ఆధ్వర్యంలో గురువారం రైతు రుణమాఫీని హర్షిస్తూ మంత్రి సీతకక పిలుపు మేరకు బైక్ ర్యాలీ నిర్వహించి జిల్లా కేంద్రంలోని గాంధీపార్క్ వద్ద సీఎం రేవంత్రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు సీతక్క, తుమ్మల నాగేశ్వర్రావు చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా పైడాకుల అశోక్ మాట్లాడుతూ సీఎం రేవంత్రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాల సంక్షేమానికి కషి చేస్తుందన్నారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలుకు కట్టుబడి రెండు లక్షల రూపాయల రైతు రుణమాఫీని ప్రభుత్వం చేస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ రైతు పక్షపాతి అని, అనాదిగా రైతుల శ్రేయస్సు కోసం సంక్షేమం కోసం పాటుపడ్డ చరిత్ర కాంగ్రెస్ పార్టీది అన్నారు.



తెలంగాణలో ముఖ్య మైన జల ప్రాజెక్టులన్నీ కాంగ్రెస్ హాయంలోనే నిర్మించిన విషయాన్ని గుర్తు చేశారు. వ్యవ సాయానికి పునర్వైభవం తీసుకువచ్చి రైతుల కళ్లలో ఆనందం చూడాలన్నదే సీఎం రేవంత్రెడ్డి తపన అన్నారు. రైతు సంక్షేమం కోసం కషి చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీతో పాటు రైతులు పండించిన పంటలకు మద్దతు ధర కల్పించడంతో మెరుగైన మార్కెటింగ్ వ్యవస్థను కల్పించడానికి ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల ఏకీకత సర్వీసు రూల్స్ అమలుకు కృషి చేస్తాం

పీఆర్టీయూ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీపాల్రెడ్డి

నవతెలంగాణ-నల్లబెల్లి

త్వరలో ఉపాధ్యాయులకు ఏకీకత సర్వీసు రూల్స్ అమలుకు కృషి చేస్తామని పిఆర్టియు రాష్ట్ర అధ్యక్షుడు పింగిలి శ్రీపాల్రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో పిఆర్టియు 2024 సంవత్సర సభ్యత్వ పక్షోత్సవాలలో భాగంగా గురువారం రాష్ట్ర అధ్యక్షుడు పింగిలి శ్రీపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఉపాధ్యాయులకు 20వేల ప్రమోషన్లు, బదిలీలు ఇప్పించిన ఘనత పిఆర్టియుకు దక్కుతుందని, రానున్న రెండు మూడు నెలల్లో ఉపా ధ్యాయులను ఏకీకత సర్వీసు రూల్స్ సాధించి ఉపాధ్యాయులను ఎంఈఓ, డిప్యూటీ ఈవోలు, జూనియర్ లెక్చరర్ గా ప్రమోషన్లు లభిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం మండలంలోని లింకాలపల్లి, నందిగామ, రేలకుంట, రంగాపురం, ముచింపుల తండా, ముచింపుల, ధర్మరావుపేట, బోలోనిపల్లి, రామతీర్థం,అర్వయ్యపల్లి, దస్తగిరిపల్లి పాఠశాలలో సభ్యత్వ కార్యక్రమాన్ని నిర్వహించారు.


దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

దివ్యాంగులకు ల్యాప్టాప్లు, బ్యాటరీ ట్రై సైకిళ్లు పంపిణీ

నవతెలంగాణ-వరంగల్

దివ్యాంగుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వం కృషి చేస్తున్నదని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. వరంగల్ ఏనుమముల మార్కెట్ యార్డ్ ఆవరణలో జిల్లా సంక్షేమ శాఖ, అలిమ్కో సంయుక్త ఆధ్వర్యంలో ప్రభుత్వ ఏడీఐపి పథకం కింద గురువారం జిల్లాలోని వరంగల్, వర్ధన పేట నియోజకవర్గాలకు చెందిన 102మంది దివ్యంగులకు 42లక్షల విలువైన 102 బ్యాటరీ ట్రై సైకిళ్లు, 2లక్షల70వేల విలువైన 6లాప్టాప్, ఐఐటీలో సీటు సాధించిన దివ్యంగురాలికి ఫుల్లీ ఆటోమేటెడ్ త్రిచక్ర వాహనాలను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారదాతో కలిసి ఎమ్మెల్యే నాగరాజు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కేఆర్ నాగరాజు మాట్లాడుతూ దివ్యాంగులు అన్ని రంగాల్లో రాణించాలని, ఎక్కడా దివ్యాంగులనే భావన ఉండకూడదన్నారు. వికలాంగులపై ఎవరూ చిన్న చూపు చూడొద్దని,సమాజంలో అందరితో పాటు వీరి అభివద్ధిని కాంక్షించాలని తెలిపారు. దివ్యాంగురాలు రాపర్తి సుప్రీత ట్రిబుల్ ఐటీ సీటు సాధించినందుకు శుభాకాంక్షలు తెలిపారు. కలెక్టర్ డాక్టర్ సత్యశారద మాట్లాడుతూ ప్రతిభకు వైకల్యం అడ్డుకారాదని, దివ్యాంగులు వికలాంగత్వాన్ని జయించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు. మహనీయులను స్ఫూర్తిగా తీసుకుని, పట్టుదలతో ముందుకెళ్లాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ, అభివద్ధి పథకాలను దివ్యాంగులు సద్వినియోగం చూసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ తూర్పాటి సులోచన, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జిల్లా సంక్షేమ అధికారి హైమావతి, జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రసాదరావు, ఎమ్మార్వో ఇక్బాల్, ఏనుమాముల మార్కెట్ యార్డ్ సెక్రెటరీ , అలింకో పిఓ రవిశంకర్, సిడిపి ఓ లు విశ్వజ, డెబోరా తదితరులు పాల్గొన్నారు.



వికలాంగులను అవమానపర్చడం బాధాకరం

వరంగల్ ఏనుమామల మార్కెట్ ఆవరణలో వికలాంగులకు ట్రై సైకిళ్ల పంపిణీ కార్యక్రమంలో వికలాంగులను అవమానపర్చడం బాధాకరమని నవతెలంగాణ వికలాంగుల స్టేట్ ప్రెసిడెంట్ ఎండీ అజీమ్ ఆవేదన వ్యక్తం చేశారు. వికలాంగుల రాష్ట్ర నాయకులుగా కొనసాగుతున్న వారిని కూడా స్టేజీపైకి పిలువకుండా తమను అవమాన పరిచారని ఆవేదన వ్యక్తం చేశారు. వరంగల్ జిల్లా వికలాంగుల సంక్షేమ ఆఫీసర్ హైమావతి, వికలాంగుల నాయకులు, వరంగల్ జిల్లా ఎక్స్ కమిటీ అవమాన పరచడం బాధాకరమని అన్నారు.

రైతు వేదికలో ముఖ్యమంత్రితో ముఖాముఖి

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండల కేంద్రంలోని రైతు వేదికలో వ్యవసాయ అధికారి కే జితేందర్రెడ్డి ఆధ్వర్యంలో గురువారం రుణమాఫీ సందర్భంగా ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రితో ముఖాముఖి కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏవో జితేందర్రెడ్డి మాట్లాడుతూ మండల వ్యాప్తంగా లక్ష రూపాయల లోపు వ్యవసాయ రుణాలు కలిగిన వారి జాబితాను విడుదల చేసినట్టు తెలిపారు. రైతులు సంబంధిత బ్యాంకులో సంప్రదించి రుణమాఫీ పొందవచ్చని అన్నారు. సీఎం రేవంత్రెడ్డితో ముఖాముఖి కార్యక్రమాన్ని వీక్షిస్తున్నంత సేపు ఎంతో సంతోషంగా ఉందని, మాట్లాడుతున్న రైతులు కూడా మనస్ఫూర్తిగా హర్షం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి కతజ్ఞతలు తెలుపుతున్నారని రైతులు అన్నారు.



గుడిసెవాసులకు రక్షణ కల్పించాలని ధర్నా



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

కందులబండ గుడిసెవాసుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గురువారం హనుమకొండ జిల్లా కాజీపేట తహసీల్దార్ కార్యాలయం ఎదుట సీపీఐ(ఎం) కాజీపేట మండల కమిటీ ఆధ్వర్యంలో జంపాల రమేష్ అధ్యక్షతన గుడిసెవాసులతో కలిసి ధర్నా కార్యక్రమం నిర్వహించారు. పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎం.చుక్కయ్య పాల్గొని మాట్లాడారు. న్యూ శాయంపేట 31వ డివిజన్ సర్వే నెంబర్ 579లో 7-10 ఎకరాల ప్రభుత్వ భూమిలో మూడేండ్లుగా సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఇండ్లు లేని నిరుపేదలు గుడిసెలు వేసుకుని నివాసం ఉంటున్నారని అన్నారు. 2024 జులై 12న న్యూ శాయంపేటకు చెందిన కొందరు దుండగులు గుడిసెవాసులను భయభ్రాంతులకు గురిచేస్తూ దాడి చేశారని అన్నారు. పేదలు వేసుకున్న గుడిసెల్లో వంట సామాగ్రి, మంచాలు, బియ్యం తదితర నిత్యావసర వస్తువులను నీటిలో పారబోశారని అన్నారు. తమ పార్టీ కార్యకర్తల సెల్‌ఫోన్స్ పగలగొట్టి బీభత్సం సృష్టించారని అన్నారు. మహిళలని చూడకుండా అడ్డు వచ్చిన వారిపై దుర్భాషలాడుతూ కర్రలు, రాళ్లతో దాడి చేసి గుడిసెలను కూల్చి నేలమట్టం చేశారని అన్నారు. స్థానికంగా నిర్మించిన సీపీఐ(ఎం) జెండాగద్దెని కూలగొట్టారన్నారు. ఈవిషయమై అదే రోజు జులై 12న సుబేదారి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశామని గుర్తు చేశారు. కందులబండ గుడిసెవాసులపై దాడి చేసిన దుండగులపై చర్యలు తీసుకోవాలని, గుడిసెవాసులకు పట్టాలిచ్చి ఇందిరమ్మ ఇండ్ల కింద మంజూరు చేసే రూ.5లక్షలు మంజూరు చేయాలన్నారు. దాడిలో నిరాశ్రయులైన గుడిసెవాసులకు సహాయం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు ఓరుగంటి సాంబయ్య, కారు ఉపేందర్, కే విమల, మదన్, రేణుక, జస్వంత్, సుమారు 30 మంది గుడిసె వాసులు పాల్గొన్నారు.

రైతును రుణ విముక్తుడిని చేయాలన్నదే లక్ష్యం

- కుడా చైర్మన్ ఇనగాల వెంకటరామిరెడ్డి



నవతెలంగాణ-ఆత్మకూరు

రైతులను రుణ విముక్తి చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని వరంగల్ కుడా చైర్మన్ ఇనగాల వెంకటరామిరెడ్డి అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏకకాలంలో రైతు రుణమాఫీ చేసిన సందర్భంగా మండలంలోని పెంచికలపేట గ్రామంలోని రైతు వేదికలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులతో దృశ్యమాధ్యమాంలో ముఖాముఖి మాట్లాడారు. కార్యక్రమాన్ని తిలకించిన అనంతరం ఇనగాల మాట్లాడుతూ రైతులకు ఏకకాలంలో రూ.1లక్ష రుణమాఫీ చేసినందుకుగాను సీఎం రేవంత్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఇనగాల మాట్లాడుతూ తొమ్మిదేళ్ల రైతు నిరీక్షణకు తొలగిన గ్రహణం అధికారంలోకి వచ్చిన ఆరు నెలలకే కాంగ్రెస్ పార్టీ రుణమాఫీ చేసింది. తెలంగాణా వ్యవసాయ చరిత్రలో ఇది సువర్ణాక్షరాలతో లిఖించాల్సిన రోజు అని అన్నారు. రైతన్నల కోసం రుణమాఫీ ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వ ప్రతీ రైతును రుణ విముక్తి చేయాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం. ఆత్మగౌరవాన్ని నిలబెట్టడానికే అందుకే ఏకమొత్తంలో రూ.2లక్షల రుణమాఫీ పూర్తి చేస్తున్నాం. రైతు రుణమాఫీపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంది. రైతుల ఖాతాలో నేరుగా మాఫీ సొమ్ము జమ, ఆగష్టు 15లోపు రూ. 2 లక్షల రుణమాఫీ పూర్తి చేస్తాం అని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ మండల అధ్యక్షులు కమలాపురం రమేష్, మాజీ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు హర్షం వరుణ్ గాంధీ, మాజీ సర్పంచ్ కంచె రవికుమార్, హౌజుబుజుర్గు గ్రామ పార్టీ అధ్యక్షుడు షేక్ ఖాసిం, ఉడుత రాజేందర్, ఒఇఓ లు మానస, సౌమ్య కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు రైతులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

సైబర్ నేరగాళ్ల పట్ల రైతులు జాగ్రత్తగా ఉండాలి

- ఎస్ఐ గోదారి రాజ్‌కుమార్



నవతెలంగాణ-ఎల్కతుర్తి

రాష్ట్రవ్యాప్తంగా రైతులకు లక్ష రూపాయల లోపు రుణమాఫీ ఆయన సందర్భంగా రైతులు ఆనందంలో మునిగి తేలుతున్నారు. రైతులందరూ జాగ్రత్తగా ఉండాలని, కనకదుర్తే ఎస్సై గోదారి రాజకుమార్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఇదే అదునుగా భావించి సైబర్ కేటుగాళ్లు రైతుల అకౌంట్లను హ్యాక్ చేసే ప్రమాదం ఉందని ప్రతి రైతు కూడా జాగ్రత్తగా వ్యవహరించాలని తెలంగాణ పోలీసులు విజ్ఞప్తి చేస్తున్నారు. కాబట్టి మీకు ఏదైనా వాట్సప్ ద్వారా గుర్తుతెలియని మెసేజ్లు వచ్చిన, ఓటీపీలు వచ్చిన ఎవరితో పంచుకోకుండా ఉండగలరు. ఏదైనా సైబర్ బారిన పడితే టోల్ ఫ్రీ నెంబర్ 1930 లో ఫిర్యాదు చేయండి అని ఎస్సై తెలిపారు.

పోలీసు కుటుంబానికి భద్రత చెక్కు పంపిణీ



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

ఆకస్మికంగా మరణించిన కానిస్టేబుల్ కుటుంబానికి పోలీస్ భద్రత నుండి మంజూరైన చెక్కును వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్‌ఝా గురువారం అందజేసారు. వివరాల్లోకి వెళితే ఆర్మడ్ రిజర్వ్ పోలీస్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న రాజు గత మార్చి 13న అనారోగ్యంతో మరణించాడు. దీనితో తెలంగాణ పోలీస్ భద్రత పథకం ద్వారా మరణించిన కానిస్టేబుల్ కుటుంబానికి మంజూరు చేసిన రూ.7.89లక్షల చెక్కులను పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా మరణించిన కానిస్టేబుల్ సతీమణి మాధవికి అందజేసారు, ఈ సందర్భంగా మరణించిన కానిస్టేబుల్ కుటుంబ స్థితిగతులపై ఆరా తీయడంతో పాటు శాఖపరంగా రావాల్సిన బెనిఫిట్లను అందజేసేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని పోలీస్ కమిషనర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమములో పరిపాలన విభాగం ఏవో రామకష్ణ స్వామి, సెక్షన్ సూపరింటెండెంట్ జలజ, పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు శోభన్ తదితరులు పాల్గొన్నారు.

రుణమాఫీ డబ్బులను బ్యాంకర్లు తీసుకోవద్దు : కలెక్టర్



నవతెలంగాణ-సుబేదారి

రాష్ట్రంలోని రైతుల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం రైతు రుణమా ఫీని అమలు చేస్తుందని రైతుల బ్యాంకు ఖాతాల్లో రైతు రుణమాఫీ డబ్బులు జమ అయితే రైతులకు సంబంధించి ఇతర అప్పులకింద ఎట్టి పరిస్థితుల్లోనూ రుణమాఫీ డబ్బులను తీసుకోవద్దని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య బ్యాంకర్లను ఆదేశించారు. గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాలులో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు రుణమాఫీ పై జిల్లాలోని వివిధ బ్యాంకర్లతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ రాష్ట్రంలో రైతులు ఎదుర్కొంటున్న ఆర్థిక స్థితిని దృష్టిలో ఉంచుకొని వ్యవసాయ కార్యకలాపాలు స్థిరంగా ఉండేలా చూడడానికి రాష్ట్ర ప్రభుత్వం రైతులకోసం పంట రుణమాఫీ-2024 పథకాన్ని అమలు చేయాలని నిర్ణయించిందన్నారు. ఈ పథకం తెలంగాణలో భూమి కలిగిఉన్న ప్రతి రైతు కుటుం బానికి రూ.2లక్షల వరకు పంటరుణం ప్రభుత్వం ప్రకటించిన రుణమాఫీ కింద వర్తిస్తుందన్నారు. ఈ పథకం 2023 డిసెంబర్ 9 నాటికి బకాయి ఉన్న అసలు, వడ్డీ మొత్తం పథకానికి అర్హత కలిగి ఉంటుందన్నారు. అర్హత కలిగిన రైతులకు రుణమాఫీ మొత్తాన్ని డిబిటి పద్ధతిలో నేరుగా రైతురుణ ఖాతాలకు జమ చేయబడుతుందన్నారు. రైతురుణమాఫీ పథకం గురించి రైతుల సందేహాలకు, తమ ఇబ్బందులను ఐటీ పోర్టల్ ద్వారా లేదా మండల స్థాయిలో ఏర్పాటుచేసిన సహాయ కేంద్రాల వద్ద తెలుపవచ్చుని పేర్కొన్నారు. ప్రతీ అభ్యర్థనను సంబంధిత అధికారులు 30 రోజుల్లోపు పరిష్కరించి దరఖాస్తుదారుకి తెలపాల్సి ఉంటుంది అన్నారు.

అనంతరం వ్యవసాయ శాఖ అధికారులతో కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో సమావేశాన్ని నిర్వహించగా కలెక్టర్ మాట్లాడారు. ప్రతి మండలంలో ఫిర్యాదుల కోసం ఒక అధికారిని నియమించాలని, ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు. అదేవిధంగా పంటల విస్తీర్ణాన్ని ఎప్పటికప్పుడు నమోదు చేయాలని వ్యవసాయ అధికారులకు సూచించారు. ఎరువుల కొరత లేకుండా ఎప్పటికప్పుడు ఎరువులు ఎంత అవసరమో ప్రతిరోజు తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి రవీందర్ సింగ్, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ శ్రీనివాస్, జిల్లా సహకార అధికారి నాగేశ్వర్ రావు, ఇతర అధికారులతో పాటు వివిధ బ్యాంకులకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

సమానమైన జీవితాల కోసమే శిక్షణ తరగతులు

- కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద సంపత్



నవతెలంగాణ-సుబేదారి

ఎలాంటి బేధం లేకుండా సమానమైన జీవితాలని జీవించడం కోసంమే ఈ శిక్షణ తరగతులు అని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద సంపత్ అన్నారు. కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం రాష్ట్ర సామాజిక రాజకీయ శిక్షణ తరగతులు ఈనెల 15, 16,17 వరకు హనుమకొండ జిల్లాలో హంటర్ రోడ్ దీప విద్యుత్ భవన్‌లో మూడురోజుల పాటు జరిగాయి. జిల్లా ప్రధానకార్యదర్శి మంద సంపత్ మాట్లాడుతూ ఈ శిక్షణ తరగతులకు సహకరించిన ,ఆర్థిక సహకారాలు అందించి రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేసినవారికి, ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియా మిత్రులకు అందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ శిక్షణ తరగతులు రాష్ట్రంలో ఉన్న అన్ని జిల్లాల నాయకత్వానికి ఎస్సీ,ఎస్టీలపై జరుగుతున్న అత్యాచారాలు, దాడులు, కుల బహిష్కరణలు, దళితులు ఆర్థికంగా, నిలబడాలంటే ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలుపై నిరంతరం జరుగుతున్న వివక్షత రూపాలపై సుదీర్ఘంగా భవిష్యత్ కార్యక్రమాలని రూపొందించడం జరిగింది. ఈ తరగతుల్లో మరింత ఉత్సాహంతోవచ్చే రోజుల్లో భవిష్యత్తులో దళితుల అభివృద్ధి కోసం పోరాటలతో రాష్ట్రంలో దేశంలో జరుగుతున్న డాక్టర్ బిఆర్.అంబేద్కర్ రాజ్యాంగాన్ని మార్చాలనికుట్ర జరుగుతుందన్నారు. కులం, మతం, ప్రాంతం, గుడిపేరు, బడిపేరుతో జరుగుతున్న వివక్షత రూపుమా పాలని చర్చించామన్నారు.

కేంద్రంలో రాష్ట్రంలో ప్రభుత్వ వైఫల్యాలని ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుతీరుని భవిష్యత్తులో దళితుల వారి అభివద్ధి,హాస్టల్లో చదువుకుంటున్న దళిత విద్యార్థుల సమస్యల నాణ్యమైన భోజనం, విద్య, సౌకర్యాలు కల్పించాలని అన్నారు. హాస్టల్ సమస్యల పరిష్కారం కోసం యాత్రల పేరుతో హాస్టల్లోనే సర్వే చేయాలని కొత్తగా ఏర్పడిన ప్రభుత్వాలు ఎలాంటి కులం, మతం ,ప్రాంతీయతత్వం భేదం లేకుండా సమానమైన జీవితాలని జీవించడం కోసం కొనసాగించడం కోసం, సరైన మార్గంలో నడపడం కోసం ఈ రాజకీయ శిక్షణ తరగతులు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. ఈ క్లాసుల జయప్రదానికి కార్యకర్తలు నాయకులు ,పెద్దలందరి సహాయ సహకారాలు ఎంతో ఉపయోగపడ్డాయని భవిష్యత్తులో ఈ సంఘ నిర్మాణం పోరాటాల స్ఫూర్తితో ముందుకు సాగుతామని జిల్లా కమిటీ పక్షాన సామాజిక విప్లవ జేజేలు తెలియజేస్తున్నాము. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు దూడపాక రాజేందర్, జిల్లా నాయకులు హర్షం రాంకి,దాడబోయిన రాంబాబు, బొట్ల సారంగపాణి తదితరులు పాల్గొన్నారు.

దళిత, గిరిజనుల సంక్షేమం, అభివృద్ధిపై అసెంబ్లీలో చర్చించాలి

- డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

దళిత గిరిజనుల సంక్షేమం,అభిద్ధి రక్షణలపై అసెంబ్లీలో చర్చించాలని, అంబే ద్కర్ అభయహస్తం పథకాన్ని వెంటనె అమలు చెసి ఎన్నికల హామిని నిలబెట్టుకొవాలని దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ డిమాండ్ చేశారు. గురువారంనాడు హన్మకొండలో శంకర్ మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల సమయంలో చేవెళ్ల ఎస్సీ,ఎస్టీ డిక్లరేషన్ ను అమలు చేస్తామని ఎన్నికల మ్యానిపెస్టోలో హామి ఇచ్చారని గుర్తు చేశారు.గత బిఆర్ ఎస్ ప్రభుత్వం అమలు చేసిన దళిత బంధు పథకం స్థానం లో అంబేద్కర్ అభయ హస్తం పథకాన్ని 12 లక్షలకు పెంచి అమలు చెస్తామన్నా హామీ హామీగానే మిగిలిపొయిందన్నారు. అంబేద్కర్ అభయ హస్తం పథకానికి మార్గదర్శకాలను రూపొందించి వెంటనే అమలు చేయాలని శంకర్ డిమాండ్ చేశారు.ఎస్సీ రిజర్వేషన్ లను 18 శాతం పెంచుతామని, ఎస్సీ, ఎస్టీ కమిషన్ ను విభజించి ఎస్సీ, ఎస్టీ ల ప్రత్యేక కమిషన్ ను ఏర్పాటు చెస్తామనె హామి ని నిలబట్టుకొవాలని ఎస్సీ, ఎస్టీ ల పై పెరుగుతున్న అత్యాచారాలను అరికట్టేందుకు చర్యలు తీసుకొవాలని శంకర్ కోరారు.

ఈ కార్యక్రమం లో డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పులి కల్పన,రాష్ట్ర ఉపాధ్యక్షుడు చుంచు రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు ఇచ్చిమాటను నెరవేర్చిన రాష్ట్ర ప్రభుత్వం

- రైతులకు రుణమాఫీ ప్రక్రియ ప్రారంభం
- సీఎం చిత్రపటానికి టెస్కాబ్ చైర్మన్ మార్నేని పాలాభిషేకం



నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ ప్రక్రియ ప్రారంభం సందర్భంగా గురువారం వరంగల్ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ ఆవరణలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి టపాకులు కాల్చి, స్వీట్లు పంచారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర కో-ఆపరేటివ్ అపెక్స్ బ్యాంకు చైర్మన్ రవీందర్‌రావు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలో భాగంగా ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని సోనియమ్మ ఆశీస్సులతో రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం ఆగస్టు 15 నాటికి రైతులకు రుణమాఫీ చేస్తామని ఎన్నికల్లో ప్రజలకు రైతులకు చెప్పడం జరిగిందని అందులో భాగంగా నేటి నుంచి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రైతురుణమాఫీ ప్రక్రియ ప్రారంభమైందన్నారు. మొదటి విడతగా రైతులకు రూ.1లక్షలోపు రుణమాఫీ చేయడం జరుగుతుందని ఉమ్మడి వరంగల్ జిల్లాలోని 57,129 మంది రైతులకు రూ.249.61 కోట్ల రుణమాఫీ చేసినట్లు వివరించారు. ఆగస్టు 15 నాటికి సీఎం రేవంత్‌రెడ్డి రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రూ.2 లక్షల రుణమాఫీ చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డికి ఉమ్మడి వరంగల్ జిల్లా రైతాంగం తరపున హృదయ పూర్వక ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో సీఈఓ వజీర్ సుల్తాన్,డిసిసిబి డైరెక్టర్లు రాజేశ్వర్ రెడ్డి,హరి ప్రసాద్, గోపాల్‌రావు, నర్సింగరావు,రమేష్,పాక్స్ చైర్మన్లు, రైతులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇది కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం : ఎమ్మెల్యే రేవూరి

- ఇచ్చిన మాటకు కట్టుబడి రైతు రుణమాఫీ చేశాం
- రుణమాఫీతో రైతుల హర్షాతిరేకాలు



నవతెలంగాణ-ఆత్మకూర్

కాంగ్రెస్ ఇచ్చిన మాట నిలబెట్టుకున్నదని ప్రతీ ఇంటికి వెళ్లి ప్రజలకు వివరించాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. ఏకకాలంలో రూ.1లక్ష రైతు రుణమాఫీ చేసిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ధన్యవాదాలు తెలుపుతూ గురువారం మండలంలోని హౌజుబుజుర్గులో ఎమ్మెల్యే ఎడ్లబండి ఎక్కి నడిపారు. అనంతరం హౌజుబుజుర్గు నుండి ఎమ్మెల్యే స్వయంగా బైక్ నడుపుతూ కటాక్షపూర్, నీరుకుళ్ళ, పెంచికలపేట, కామారం, పెద్దాపురం, లింగమడుగు పల్లి, అక్కంపేట, నాగయ్యపల్లి, అగ్రంపాహాడ్ మీదుగా ఆత్మకూరు వరకు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆత్మకూరు మండల కేంద్రంలో టపాసులు పేల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను విజయవంతంగా అమలు చేస్తుందన్నారు. వరంగల్ డిక్లరేషన్ లో రాహుల్ గాంధీ ప్రక టించిన విధంగా రూ.2 లక్షల రుణమాఫీ నేటి నుండి చేయబోతున్నామని అందుకు రూ.31 వేల కోట్లు ఖర్చు చేస్తున్నారన్నారు. ఆగస్టు 15లోపు రైతు రుణాలను మాఫీ చేస్తామని ముఖ్యమంత్రి ప్రకటించారని, కానీ అంతకంటే నెలరోజుల ముందే ఇచ్చిన హామీని నిలబెట్టుకుని నేడు రూ.1లక్ష వరకు రుణమాఫీ చేసి రూ.7వేలకోట్లు ఖర్చు చేస్తున్నారన్నారు. ఏకకాలంలో రైతు రుణమాఫీ చేయడం ద్వారా ఈ దేశానికి తెలంగాణ రాష్ట్రం ఆదర్శంగా నిలుస్తుందన్నారు.

రైతు రుణమాఫీ చేస్తే సిద్దిపేట ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీష్‌రావు రాజీనామా చే స్తానని సవాల్ విసిరాడని దమ్ముంటే సవాల్ ను స్వీకరించి రాజీనామా చేయా లని లేకుంటే అసెంబ్లీ ముందు గాంధీ విగ్రహం ముందు ముక్కు నేలకు రాసి క్షమాపణ చెప్పాలని కుంటిసాకులతో తప్పించు కోవాలని చూస్తే ప్రజలు బుద్ధిచెపుతారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కమలాపురం రమేష్, మాజీ ఎంపిపి బీరం సుధాకర్‌రెడ్డి, మార్క సుమలత రజనికర్, మాజీ జెడ్పీటీసీ కక్కేర్ల రాధికరాజు, నాయకులు ముద్దం సాంబయ్య, పరికరాల వాసు, మాజీ సర్పంచ్ పర్వతగిరి రాజు, బరుపట్ల కిరీటి, జైపాల్‌రెడ్డి, అల్వాల రవి, ఖాజా, ఎంఏ గఫూర్, ఖాసిం, షరీఫ్, మౌల, కరీం, మాజీ సర్పంచ్లు, ఎంపీటీసీలు, పాల్గొన్నారు.

ప్రభుత్వానికి రైతులు రుణపడి ఉండాలి





- ఇచ్చిన మాటకు కట్టుబడి ఏకకాలంలో రుణమాఫీ చేసిన సీఎం
- నియోజకవర్గంలో 13,551 మంది రైతులకు రూ.754 కోట్లు మాఫీ
- వరంగల్ రైతు డిక్లరేషన్‌ను అమలు చేసిన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం
- భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

నవతెలంగాణ-శాయంపేట

ఉమ్మడి వరంగల్ జిల్లా కేంద్రంలో జరిగిన సభలో రాహుల్ గాంధీ రూ.2 లక్షల రుణమాఫీ ఏకకాలంలో చేస్తామని రైతు డిక్లరే షన్ చేశాడని, తెలంగాణలో అధికారం చేపట్టిన 8 నెలల కాలంలో సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీలు అమలు చేస్తూ ఏకకాలంలో రుణమాఫీ చేశాడని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్రసత్యనారాయణరావు అన్నారు. రూ.1లక్ష రుణమాఫీ అమలుపురస్క రించుకొని మండల కేంద్రంలో గురువారం కాంగ్రెస్ మండల నాయకులు చేపట్టిన ర్యాలీ కార్యక్రమంలో ఎమ్మెల్యే జీఎస్ఆర్ పాల్గొన్నారు. అనంతరం బస్టాండ్ కూడలిలో ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి ఫ్లెక్సీకి ఎమ్మెల్యే పాలాభిషేకం చేసి రైతువేదిక వరకు ర్యాలీగా వెళ్లారు. పరకాల ఏడిఏ రవీందర్ అధ్యక్షతన రుణమాఫీ సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన మాటకు కట్టుబడి రైతుల పక్షాన నిలబడి 6 గ్యారెంటీ పథకాలతో పాటు, 2 లక్షల రుణమాఫీని ఏకకాలంలో అమలు చేస్తున్నాడని కొనియాడారు. మహిళలకు ఉచిత ప్రయాణంలో 2,700 కోట్ల నిధులను ప్రభుత్వం ఆర్టీసీకి చెల్లించిందని, 500 గ్యాస్ సిలిండర్ పథకంలో 800 కోట్లు, 200 యూనిట్ల విద్యుత్ పథకానికి 1600 కోట్లు ప్ర భుత్వం చెల్లించినట్లు తెలిపారు.

శాయంపేట మండలంలో 1686 మందికి, భూపాలపల్లి ని యోజకవర్గంలో 13,551 మందికి, 12,876 కుటుంబాలకు రూ.754 కోట్ల రుణమాఫీ అందిస్తున్నట్లు తెలిపారు. లక్ష రుణమాఫీ రైతుల ఖాతాల్లో జమఅవుతుందని, పాస్బుక్ నేరుగా తీసుకోవచ్చని, మరలా వాటిపైరుణాలు పొందవచ్చన్నారు.

ప్రభుత్వం కూడా 500బోనస్ చెల్లిస్తుందని అన్నారు. అప్పుల రాష్ట్రంగా ఉన్న తెలంగాణలో సంక్షేమ పథకాలను నిలిపేది లేదని, అతిత్వరలో మండలానికి అంబులెన్స్ అందజేస్తామని అన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలు రుణమాఫీని గడప గడపకు తీసు కువెళ్లి ప్రభుత్వం చేస్తున్న మంచి పనులను ప్రజలకు తెలియపర చాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏటిగంగాజమున, తహశీల్దార్ సుభాషిని, ఎంపీడీవో ఫణిచంద్ర, మాజీ సర్పంచ్ కందగట్ల రవి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దూదిపాల బు చ్చిరెడ్డి, పరకాల ఏఎంసీ మాజీ చైర్మన్ పోలపల్లి శ్రీనివాస్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి చల్లా చక్రపాణి, నాయకులు చిందం రవి, కష్ణమూర్తి, క్రాంతి, తదితరులు పాల్గొన్నారు.

సమయపాలన పాటించాలి : డీఎంహెచ్ఓ



నవతెలంగాణ-మల్హర్‌రావు

వైద్య సిబ్బంది సమయ పాలన పాటించాలని భూపాలపల్లి డీఎం హెచ్ఓ మధుసూదన్ ఆదేశించారు. గురువారం మండల కేంద్రమైన తాడిచెర్లలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా రోజు వారి హాజరు రిజిస్టర్, ఓపీ రికార్డులు తనిఖీ చేశారు. సమయపాలన పాటించని సిబ్బందిపై శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం రుద్రారం గ్రామంలోని ఆరోగ్య ఉప కేంద్రాన్ని తనిఖీ చేశారు. చికిత్స కోసం ఉప కేంద్రానికి వచ్చిన రోగులకు ప్రథమ చికిత్స నిర్వహించి, తాడిచెర్ల ఆరోగ్య కేంద్రానికి రెఫర్ చేయాలని వైద్య సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి రాజు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

జిల్లా పంచాయతీ అధికారి నారాయణరావు



నవతెలంగాణ-గణపురం

వర్షాకాలం సీజన్ లో దోమలు, ఈగలు వృద్ధిచెందకుండా గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా పంచాయతీ అధికారి నారాయణరావు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఉమాదేవితో కలిసి కాలనీలో పర్యటించారు. కాలనీవాసుల ఇండ్ల చుట్టూ పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. కాలనీలో రెండు మూడు చోట్ల నీరు నిల్వ ఉండగా నీటిని తొలగించాలని గ్రామపంచాయతీ సిబ్బందిని ఆదేశించారు. ప్రతి వీధిలో బ్లీచింగ్ పౌడర్ ప్రతి రోజు చల్లాలన్నారు ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ అనూష, పంచాయతీ కార్యదర్శి విజేందర్, వైద్య సిబ్బంది, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

పారిశుధ్య చర్యలు చేపట్టాలి : డీఎల్పీఓ

నవతెలంగాణ-మల్హర్‌రావు

వానాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా గ్రామాల్లో ఎప్పటికప్పుడు పారిశుధ్య చర్యలు చేపట్టాలని భూపాలపల్లి డీఎల్పీఓ వీరభద్రయ్య పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. గురువారం మండలంలోని ఆన్‌సాన్‌పల్లి గ్రామంలో పలు వార్డుల్లోని మురుగు కాల్వల్లో పారిశుధ్యాన్ని పరిశీలించారు. డ్రైనేజీలు, రోడ్లపై చెత్త, చెదారం ఎప్పటికప్పుడు తొలగిస్తూ, ఖాళీ స్థలాల్లో మురుగు నీరు నిల్వలు లేకుండా చూడాలన్నారు. ఈగలు, దోమలు లేకుండా బ్లీచింగ్ పౌడర్ చల్లాలన్నారు. పారిశుధ్య పనులపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వెన్నెల, సిబ్బంది పాల్గొన్నారు.

26,27,28 తేదీల్లో ఫొటో ట్రేడ్ ఎక్స్‌పో



నవతెలంగాణ-మహదేవపూర్

ఈనెల 26, 27, 28 తేదీలలో హైదరాబాద్ లోని ఎల్బీనగర్ కేబీఆర్ కన్వెన్షన్ హాల్‌లో తెలంగాణ రాష్ట్ర ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘం ఫోటో టెక్ ఆధ్వర్యంలో ఫోటో ట్రేడ్ ఎక్స్‌పో ఉంటుందని శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ అసోసియేషన్ తెలిపింది. గురువారం మహాదేవపూర్ మండలంలో అసోసియేషన్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ రఫీ ఆధ్వర్యంలో సంబంధిత పోస్టర్లను ఆవిష్కరించారు. జిల్లా నుండి అధిక సంఖ్యలో ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ పాల్గొని ఎక్స్‌పోను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ రఫీ ఉపాధ్యక్షులు గోపరాజు రాజు జిల్లా సహాయ కార్యదర్శి రంగు రవీందర్, మండల ప్రధాన కార్యదర్శి కారుకూరి సతీష్, ప్రసాద్, కొండు మల్లేష్, మహాదేవపూర్ మండలంలోని అధ్యక్షులు మేకల రాజేష్, ప్రధాన కార్యదర్శి పెండ్యాల పెద్ద నరసింహస్వామి కోశాధికారి పెండ్యాల చిన్న నరసింహస్వామి, గౌరవ అధ్యక్షులు బుర్ర లింగయ్య గౌడ్, మండల ఫోటోగ్రాఫర్లు సుధాకర్, సాగర్, రాజు డీజే, ప్రవీణ్, జిల్లా కార్యవర్గ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

డ్రగ్స్ దుష్పరిణామాలపై అవగాహన



నవతెలంగాణ-మహాదేవపూర్

మండలం పరిధి కాళేశ్వరంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం కాళేశ్వరం ఎస్సై చక్రపాణి,హెడ్ మాస్టర్ అన్నపూర్ణ రాజేందర్ ఉపాధ్యాయులు, సిబ్బంది ఆధ్వర్యంలో విద్యార్థులకు డ్రగ్స్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. డ్రగ్స్ వాడకం వల్ల సమాజంలో వచ్చే దుష్పరిణామాలు, ఆరోగ్య సమస్యల గురించి ఎస్సై వివరించారు. డ్రగ్స్, గంజాయి, మత్తు పదార్థాలు, గుట్కాల వంటి మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలని సూచించారు. ఎవరైనా డ్రగ్స్ వినియోగిస్తున్నట్టు అనుమానం వచ్చినా, విక్రయిస్తున్నట్టు తెలిసినా పోలీసులకు సమాచారం అందించాలని అన్నారు. అప్పుడే డ్రగ్స్ రహిత సమాజం సాధ్యమవుతుందని అన్నారు. లైసెన్స్, హెల్మెట్ లేకుండా వాహనాలు నడపొద్దని సూచించారు.

ఎంఈఓ దేవానాయక్‌కు సన్మానం

నవతెలంగాణ-మహాదేవపూర్



మహాదేవపూర్ ఎంఈఓ దేవానాయక్ అమెరికా పర్యటన విజయ వంతంగా పూర్తి చేసుకొని స్వదేశానికి తిరిగి వచ్చిన విషయం విధితమే. గురువారం మండలకేంద్రంలోని ఉర్దూ మీడియం ఉన్నత పాఠశాలలో జరి గిన కార్యక్రమంలో ఆయనను పీఆర్‌టీయూ నేతలు సన్మానించారు. ఈ సం దర్భంగా జిల్లా అధ్యక్షులు రాచర్ల శ్రీనివాస్ మాట్లాడుతూ అమెరికాలోని పాఠ శాలలను అధ్యయనం చేసి ఇక్కడి పాఠశాలల విద్యార్థులకు మెరుగైన విద్యనం దించేందుకు ఆయన పాటుపడుతున్నట్టు తెలిపారు. అనంతరం దేవానాయక్ మాట్లాడారు. అక్కడి విద్యా వ్యవస్థకు, మన వ్యవస్థకు వ్యత్యాసం ఉందని ఆయన అనుభవాలు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పసుల శంకర్ నేత ,జిల్లా ఉపాధ్యక్షులు కుమార స్వామి,జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు అంజుమ్ సిద్ధికి ,ఎల్కటి శరత్ మహారాజ్ మండల బాధ్యులు, సునీత, సరితదేవి, సర్వత్ సుల్తానా, సజన, ప్రకాశ్ బాబు, శంకరయ్య, తిరుపతి, రాజిరెడ్డి, మహేష్, కోటేష్, ఎర్రయ్య, మొండయ్య పాల్గొన్నారు.

విద్యుద్ఘాతంతో రెండు గేదెలు మృత్యువాత



నవతెలంగాణ-గణపురం

జయశంకర్-భూపాలపల్లి జిల్లా గణపురం మండలం లోని జంగుపల్లి గ్రామానికి చెందిన జూలకంటి సంపత్‌రావు, పేరాల శ్రీధర్‌రావుకు చెందిన రెండు పాడి గేదెలు విద్యుద్ఘాతంతో మృత్యువాతపడిన ఘటన గురువారం చోటుచేసు కుంది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం పొలాల నుండి విద్యుత్తు లైన్‌లు గుంజుతుండగా ఆ వైర్లకు వేరే వైర్లు తాకి ఉన్నాయి. దీంతో మేతకు వెళ్లిన గేదెలు వర్షం కారణంగా ఇంటికి వస్తున్న క్రమంలో విద్యుత్ వైర్లకు తగిలి అక్క డికక్కడే మృత్యువాతపడ్డాయి. అక్కడే ఉన్న కాపరి అప్రమత్తమై మిగతా గేదెలను మళ్లించాడు. కాగా సంపత్‌రావు, పేరాల శ్రీధర్‌కు చెందిన రెండు గేదెలు మృతిచెందాయి. వాటి విలువ ఒక్కొక్కటి రూ.70,000 ఉంటుందని, ప్రభుత్వం నష్టపరిహారం అందించి ఆదుకోవాలని బాధితులు వేడుకున్నారు.

'రుణమాఫీలో ఇబ్బందులు తలెత్తొద్దు'











నవతెలంగాణ-భూపాలపల్లి

రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా రుణ మాఫీ ప్రక్రియ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. గురువారం సమీకృత కలెక్టర్ కార్యాలయపు సమావేశ మందిరంలో రైతు రుణమాఫీ ప్రక్రియపై అవగాహన, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వ్యవసాయ శాఖ అధికారులు, బ్యాంకర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..... జిల్లా వ్యాప్తంగా 16, 502 మంది రైతులకు రుణమాఫీ జరుగుతుందన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం అర్హత కలిగిన ప్రతి రైతు కుటుంబానికి రూ.2లక్షల రుణమాఫీ జరుగుతుందని తెలిపారు. మొదటి విడత రుణమాఫీలో భాగంగా ఒక లక్ష రూపాయలు లోపు బకాయిలు ఉన్న రైతుల ఖాతాలలో డబ్బు జమ అవుతుందని తెలిపారు. రెండవ విడత ఈ నెల 31 నుండి ప్రారంభం అవుతుందని అన్నారు. రైతులకు ఇచ్చిన రుణ వివరాలు, రుణమాఫీ జరిగిన తరవాత మిగిలిన రైతుల వివరాలు కూడా సేకరించాలని అన్నారు. రుణమాఫీ వచ్చిన వారివి, రాని వారి వివరాలు పక్కాగా ఉండాలన్నారు. బ్యాంకులలో ప్రత్యేక సమయం, ప్రత్యేక కౌంటర్ లు ఏర్పాటు చేయాలన్నారు. రైతులు రుణమాఫీకి దరఖాస్తు చేసేటప్పుడు తప్పకుండా పట్టా దారు పాసుపుస్తకాలు, బ్యాంక్ పాసు పుస్తకాల జిరాక్స్ కాపీలు జతచేయాలన్నారు. 2023 డిసెంబర్ 9వరకు బ్యాంకుల్లో పంట రుణాలు తీసుకుని ఇప్పటి వరకు తిరిగి చెల్లించని రైతులకు రుణ మాఫీ ఉంటుందన్నారు. రుణమాఫి సమస్యలు పరిష్కరించేందుకు రాష్ట్రస్థాయిలో గ్రీవెన్స్ పోర్టల్ ఏర్పాటు చేశామన్నారు.

గణపురం : రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా రుణ మాఫీ ప్రక్రియ పూర్తి చేయాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ అయిత ప్రకాష్‌రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని రైతు వేదికలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రుణ మాఫీపై మాట్లాడుతున్న మార్గదర్శకాలను ఎల్ఈడి స్క్రీన్‌పై రైతులతో కలిసి తిలకించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం అర్హత కలిగిన ప్రతి రైతు కుటుంబానికి రెండు లక్షల రూపాయల రుణమాఫీ జరుగుతుందని తెలిపారు. ఇచ్చిన హామీని సీఎం రేవంత్ రెడ్డి నిలబెట్టుకున్నా డన్నారు. అనంతరం కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ బ్యాంకర్లు రైతులను ఇబ్బందులకు గురి చేయకుండా రుణమాఫీ ప్రక్రియ కొనసాగించాలని అన్నారు.

రైతును రాజును చేయడమే లక్ష్యం : ఎమ్మెల్యే

రైతును రాజును చేయడమే ప్రభుత్వ లక్ష్యం అని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని రైతు వేదికలో రైతు రుణమాఫీ 2024 నిధుల విడుదల కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు రైతులతో కలిసి పాల్గొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పలు జిల్లాలలోని రైతులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడి రుణమాఫీపై రైతుల అభిప్రాయాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతులు సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లా డుతూ విడతల వారిగా అర్హులైన ప్రతి ఒక్కరికి రుణమాఫీ చేస్తారని అన్నారు. వర్షాలు కురుస్తు న్నందున సాగుకు రైతులు రుణాల కోసం రెన్యువల్ చేసుకోవాలన్నారు. రైతులకు ఏమన్నా సందేహాలు ఉంటే నివత్తి చేసుకోవడానికి జిల్లా వ్యవసాయ, మండల వ్యవసాయ అధికారులను సంప్రదించాలని సూచించారు.

రైతులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

చిట్యాల : రైతు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని, ఏకకాలంలో రూ.2 లక్షల రుణమాఫీ చేసి నిరూపించారని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. గురువారం మండలకేంద్రంలోని చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గూట్ల తిరుపతి ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు, రైతులు, ప్రజలతో కలిసి మండలంలోని నవాబుపేట గ్రామం నుండి చిట్యాల మండల కేంద్రం వరకు రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా బాణాసంచా పేల్చి సంబరాలు జరిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ... గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిందని అన్నారు. అయినప్పటికీ రైతుల రుణమాఫీ చేసేందుకు ఎన్ని ఇబ్బందులు ఉన్నప్పటికీ ఏకకాలంలో రుణమాఫీ చేయాలని ఎన్నికల ముందు ఇచ్చిన హామీని నెరవేర్చారని తెలిపారు. వచ్చేనెల ఆగస్టు 15 లోపు పూర్తిస్థాయి రుణమాఫీ జరుగుతుందని చెప్పారు .రైతులు పంట నష్టపోతే నష్టపరిహారం చేకూరే విధంగా రైతు బీమా పథకాన్ని అమలు చేయనున్నట్లు వివరించారు. రుణమాఫీలో ఇబ్బందులు తలెత్తితే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు.

ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాం..

రేగొండ : ఎన్నికల హామీలో భాగంగా రైతులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నామని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. గురువారం మండల కేంద్రంలో రైతులతో కలిసి భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం పోలీస్ స్టేషన్ సమీపంలోని ఇందిరమ్మ విగ్రహం వద్ద ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ ఆగస్టు 15 లోపు రుణమాఫీ చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారని, ప్రకటించిన తేదీ లోపే సంపూర్ణంగా రుణమాఫీ చేస్తున్నామని అన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీలో ఇప్పటికే రుణమాఫీ తో సహా నాలుగు గ్యారంటీలను అమలు చేశామని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి సహకారంతో భూపాలపల్లి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని అన్నారు.

రైతును రాజు చేయడమే లక్ష్యం

టేకుమట్ల : రైతును రాజు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. గురువారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్ఆధ్వర్యంలో రుణమాఫీ సంబరాలు జరిపారు. ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.

ఆయా కార్యక్రమాల్లో కలెక్టర్, ఎమ్మెల్యే వెంట అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, జిల్లా వ్యవసాయ అధికారి విజయ భాస్కర్, లీడ్ బ్యాంక్ అధికారి తిరుపతి, జిల్లా వ్యవసాయశాఖ అధికారి విజయభాస్కర్, డీఆర్‌డీఓ పీడీ నరేష్, చెల్పూర్, గణపురం సొసైటీ చైర్మన్‌లు గండ్ర సత్యనారాయణ రెడ్డి, కన్నెబోయిన కుమార్‌యాదవ్, ఎంపీడీఓ భాస్కర్, తహసీల్దార్ మురళీధర్‌రావు, మాజీ వైస్ ఎంపీపీ అశోక్, పార్టీ మండలశాఖ అధ్యక్షుడు రేపాక రాజేందర్, నాయకులు చోటేమియా, టీపీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి గాజర్ల అశోక్, జిల్లా అధికార ప్రతినిధి మార్క విజయ్ కుమార్, జిల్లా మహిళా అధ్యక్షురాలు గుమ్మడి శ్రీదేవి, జిల్లా ప్రధాన కార్యదర్శి ముఖిరాల మధు వంశీకృష్ణ,మాజీ జడ్పీటీసి ఓరం సమ్మయ్య, జిల్లా అధికార ప్రతినిధి దొడ్డికిష్టయ్య, టౌన్ అధ్యక్షుడు బుర్ర లక్ష్మణ్ గౌడ్, యూత్ మండల అధ్యక్షుడు అల్లకొండ కుమార్, పీఏసీఎస్ చైర్మెన్ నడిపల్లి విజ్ఞన్‌రావు, ఎస్ఎస్ఆర్ సంస్థల చైర్మన్ నాయినేని సంపత్ రావు, కాంగ్రెస్ జిల్లా నాయకులు గుటోజు కిష్టయ్య, ఇప్పయకాల నరసయ్య, మోడెమ్ ఉమేష్ గౌడ్, పున్నం రవి, నడిపెల్లి శ్రీనివాసరావు, ప్రతాపరెడ్డి, శ్రీధర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి వైనాల రవీందర్, తిప్పిరెడ్డి కష్టారెడ్డి, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బండ శ్రీకాంత్, బ్లాక్ కాంగ్రెస్ ఉపా ధ్యక్షుడు నాంపల్లి వీరేశం,బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బొల్లికొండ చిన్న రాజయ్య. మండల మాజీ జెడ్పీటీసిలు ఓరం సమ్మయ్యపులి తిరుపతిరెడ్డి, మండల ఉపాధ్యక్షుడు మాదం కొమురయ్య, మోతే రాజమౌళి, ప్రధానకార్యదర్శులు భూమిరెడ్డి, రవీందర్, సదానందం, మండల కోశాధికారి కిరణ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రమేష్ ఉన్నారు.

ఉద్యోగాల పేరుతో మోసం చేసిన ముగ్గురు అరెస్ట్

జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే

నవతెలంగాణ-భూపాలపల్లి

ఉద్యోగాల పేరుతో మోసాలకు పాల్పడుతున్న ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసినట్లు జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరె తెలిపారు. గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నిందితుల వివరాలను వెల్లడించారు. భూపాలపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయం, జిల్లా పోలిస్ కార్యాలయాల్లో సెక్యూరిటీ గార్డ్స్, స్వీపర్ పోస్టులకు కాంట్రాక్టు పద్ధతిలో పనిచేసేందుకు కాంట్రాక్టు తనకి వస్తుందని నమ్మబలికి కరీంనగర్ టౌన్‌కు చెందిన గుర్రం శ్రీనివాసరావు, భూపాలపల్లి సుభాష్ కాలనీకి చెందిన సన్నాయిల సుభాష్, భూపాలపల్లి కాశీంపల్లికి చెందిన మోకిడి అశోక్ కలిసి భూపాలపల్లి జిల్లాలోని నిరుద్యోగులు, ఆశావాహుల వద్ద డబ్బులు వసూలు చేశారు. ఒక్కొక్కరి నుండి రూ.లక్ష నుండి రూ.2లక్షల వరకు మొత్తం దాదాపు రూ.50లక్షల నుంచి రూ.60 లక్షలు వసూలు చేసి కొన్ని రోజులు



జాబ్ కల్పించినట్లు నటించారు. వారితో డ్యూటీలు చేయించి, జీతాలు ఇవ్వకుండా తప్పించుకు తిరిగారు. అనుమానం వచ్చి బాధితులు గుర్రం శ్రీనివాసరావును నిలదీయగా కొంత మందికి డబ్బులు తిరిగి ఇచ్చాడు. మిగతా బాధితులకు చెక్కులు రాసి ఇవ్వగా శ్రీనివాసరావు అకౌంట్ లో డబ్బులు లేవు. నిరుద్యోగులు నిలదీయగా అతడు, అతని కింద పని చేసే వ్యక్తులతో కలిసి భూపాలపల్లి కలెక్టరేట్ కార్యాలయం పక్కన వారిని కొట్టి వారి వద్ద చెక్కులు లాక్కుని, చంపుతానని బెదిరించారు. గణపురం మండలం గాంధీనగర్ గ్రామానికి చెందిన దొంగల చందు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. శ్రీనివాసరావు, అతని కింద పనిచేసే సుభాష్, అశోక్ నిందితులను పట్టుకొని చెక్కును, వారి వద్ద ఉన్న కారును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. గురువారం నిందితులను రిమాండ్ కు తరలించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ ఎవరైనా ఇలా నిరుద్యోగులను ఆసరాగా చేసుకుని ఉద్యోగాలు పెట్టిస్తామని డబ్బులు వసూలు చేసి మోసం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించినారు. ఎవరైనా ఇలాంటి మోసాల బారిన పడితే పోలీసులకు తెలపాలన్నారు. ఈ కేసు చేధనలో ఉత్తమ విధులు నిర్వర్తించిన డీఎస్పీ సంపత్‌రావు, భూపాలపల్లి సీఐ నరేష్‌కుమార్, భూపాలపల్లి, సిసిఎస్ ఎస్ఐ లు ప్రసాద్, సుధాకర్, రమేష్, సీసీఎస్ హెడ్ కానిస్టేబుల్ సదానందం, భూపాలపల్లి పిఎస్ కానిస్టేబుల్లు వెంకట్ రెడ్డి, శ్రీనివాస్, రాంబాబును ఎస్పి కిరణ్ ఖరే అభినందించారు.

రుణమాఫీ చారిత్రాత్మక నిర్ణయం : కాంగ్రెస్

నవతెలంగాణ-మహదేవపూర్

రైతు రుణమాఫీ చారిత్రాత్మక నిర్ణయం అని మండల కాంగ్రెస్ నాయకులు అన్నారు. గురువారం మహాముత్తారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్య క్షుడు పక్కల సడవలి ఆధ్వర్యంలో గురువారం రాష్ట్ర ప్రభుత్వం రుణమాఫీ ప్రకటించిన సందర్భంగా రైతులందరితో కలిసి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. పీసీసీ సభ్యులు బెల్లంకొండ కిష్టయ్య, మాజీ జెడ్పీటీసీ లింగమల దుర్గయ్య, బోర్లగూడెం మాజీ సర్పంచ్ సుగుణాకర్‌రావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



మహాదేవపూర్ రైతు వేదికలో...

మాహాదేవపూర్ మండలంలోని రైతు వేదికలో రుఫమాఫీ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం రైతు వేదికల్లో రుణమాఫీ లబ్దిదారులతో సంబరాలు జరిపారు. పీఏసీఎస్ చైర్మెన్ తిరుపతిరెడ్డి పాల్గొని మాట్లాడారు. తమ ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నదని అన్నారు. మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, రైతు నాయకులు, మండల వ్యవసాయ అధికారి ప్రభావతి, ఏఈఒలు ధర్మేందర్, రచన, సంధ్యారాణి, పృథ్వి, తదితరులు పాల్గొన్నారు.

మేడిగడ్డ బ్యారేజీ 85 గేట్లు ఎత్తివేత



నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండలంలోని కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా నిర్వహించిన మేడిగడ్డ ప్రాజెక్టు వద్ద వరద ప్రవాహం పెరుగుతోంది. ఎగువన తెలంగాణ, మహారాష్ట్రలో కురుస్తున్న వర్షాలతో ప్రాణహిత నుంచి వరద వచ్చి చేరుతోంది. గత మూడు రోజులుగా వస్తున్న భారీ వర్షాల కారణంగా మేడిగడ్డ బ్యారేజ్‌కి వరద ఉధృతి క్రమంగా పెరుగుతోంది. దీంతో బ్యారేజీకి గురువారం 53,400 క్యూసెక్కుల మేర వరద రాగా జాతీయ డ్యాం సేఫ్టీ అథారిటీ సూచన మేరకు అన్ని గేట్లను ఎత్తి ఉంచారు. దీంతో అదేస్థాయిలో వరదను దిగువకు వదులుతున్నారు. వరద రావడంతో తాత్కాలిక పనుల కోసం తెచ్చిన యంత్రాలు, సామగ్రిని తరలించారు. ప్రవాహం మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు వెల్లడించారు.

ముదిరాజులను బీసీ-ఏలో చేర్చాలి

నవతెలంగాణ-చిట్యాల

ముదిరాజులను బీసీ-డి నుండి బీసీ-ఏ లోకి మార్చాలని ముదిరాజుల సంఘం జిల్లా అధ్యక్షుడు జోరుక సదయ్య అన్నారు. గురువారం మండల కేంద్రంలో ముదిరాజ్ సంఘం నాయకుడు పుట్ట మొగిలి ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం తహసీల్దార్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జోరుక సదయ్య మాట్లాడుతూ... ముదిరాజ్‌లు బీసీడి లో ఉండడం వల్ల అనేక ప్రభుత్వ ప్రయోజనాలు అందడం లేదని అన్నారు. వెంటనే ప్రభుత్వం ముదిరాజ్‌లను బిసిఏలోకి మార్చాలని అన్నారు. లేదంటే రానున్న రోజుల్లో నిరాహార దీక్షలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చిలకలపాలెం బుచ్చన్న ముదిరాజ్ సొసైటీ చైర్మన్ సంకెళ్ల చంద్రయ్య, గుండా రవీందర్, సాదా మొగిలి పాల్గొన్నారు.

నీటితో మునిగిన ఎస్టీ కాలనీ

నవతెలంగాణ-మల్హర్‌రావు



గురువారం కురిసిన భారీ వర్షానికి మండలంలోని పెద్దతూండ్ల గ్రామంలోని(నాయకపు వాడ) ఎస్టీవాడలో భారీగా నీరు చేరి రోడ్లు జలమయం అయ్యాయి. డ్రైనేజీల్లో చెత్త, చెదారం ఉండటంతో నీరు రోడ్లపై ప్రవహిస్తూ ఇండ్లలోకి నీరు చేరడంతో గిరిజనులు భయాందోళనకు గురవుతున్నారు. ఇప్పటికైనా పంచాయతీ అధికారులు పట్టించుకుని రోడ్లపై వెళుతున్న నీటిని డ్రైనేజీల ద్వారా బయటకు వెళ్లేలా చూడాలని కోరుతున్నారు. లేదంటే ఇండ్లలోకి భారీగా నీరు చేరి నిత్యావసర వస్తువులు తడిసే ప్రమాదం పొంచి ఉందని వాపోతున్నారు.

ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్‌కు సన్మానం



నవతెలంగాణ-గణపురం

రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన అయిత ప్రకాష్ రెడ్డిని గురువారం కాంగ్రెస్ పార్టీ నాయకులు కట్కూరి శ్రీనివాస్ లింగంపల్లి వేణుగోపాలరావు ఎండి చోటేమియా సన్మానించారు. చైర్మెన్‌గా ఎన్నికై మొట్టమొదటిసారిగా గణపురం వచ్చినందుకు సన్మానించినట్లు వారు తెలిపారు.

'పెండింగ్ డీఏలు విడుదల చేయాలి'

నవతెలంగాణ-గణపురం

రాష్ట్రంలో పనిచేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులు ఉపాధ్యాయులకు రావాల్సిన ఐదు పెండింగ్ డీఏలను వెంటనే విడుదల చేయాలని పీఆర్ టీయూ టీఎస్ రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షుడు దూలం కుమారస్వామి గౌడ్ ప్రకటనలో కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి ఏడు నెలలు గడుస్తున్నా ఇప్ప టివరకు ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించకపోవడం విడ్డూర మన్నారు. ప్రభుత్వం ఏర్పడగానే ఉద్యోగులకు ఉపాధ్యాయులకు పీఆర్‌సీ ఇస్తామని చెప్పి నేటికీ దాని గురించి మాట్లాడటం లేదన్నారు. పదోన్నతులు పీజీహెచ్‌ఎం, ఎస్ఏ, ఎల్ఎఫ్ ఎల్‌హెచ్ఎం పోస్టులు, పదోన్నతులు కల్పిం చాలన్నారు. అన్ని ఆఫీసుల్లో సబార్డినేట్, స్కావెంజర్ పోస్టులు భర్తీ చేయాలని కోరారు.

నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందించాలి

- కలెక్టర్ రిజ్వాన్‌బాషా షేక్



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలలో మధ్యాహ్న భోజన తయారీ పై ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రతీ గురువారం ప్రభుత్వ పాఠశాలలను సందర్శిం చాలని మండల తహసీల్దార్, ఎంపీడీఓలు, ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులకు కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆదేశించారు. కలెక్టర్ ఆదేశాలతో జిల్లాలోని ఆయాఅధికారులు తమ పరిధిలోని పాఠశాలలను జిల్లా వ్యాప్తంగా సందర్శించారు. ఆ మేరకు నివేదికలను కలెక్టర్ కు అందజేశారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన తయారీలో నాణ్యత ప్రమాణాలు పాటించే విధంగా కలెక్టర్ తగిన జాగ్రత్తచర్యలు తీసుకున్నారు. ఈ నేపథ్యంలో మెనూ ప్రకారం వంటలను చేస్తున్నారా? లేదా? అనే అంశాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. వంట గది పరిశుభ్రతను పరిశీలించి తగు సూచనలు చేశారు. అలాగే తాగునీరు, మరుగుదొడ్లు, మూత్రశాలలు తదితర వాటిని తనిఖీచేసి, ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అదేవిధంగా వంటసరకులను తనిఖీ చేసి, నాణ్యత ప్రమాణాలు పాటించాలన్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల ఎంపిడిఓలు, తహశీల్దార్‌లు, గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలకు భరోసా జనసేన ప్రమాద బీమా

నవతెలంగాణ-పాలకుర్తి



కార్యకర్తలకు భరోసాగా జనసేన ప్రమాద బమా పథకం ఉంటుందని పాలకుర్తి నియోజకవర్గం మేడిత ప్రశాంత్‌రెడ్డి అన్నారు. పాలకుర్తి నియోజకవర్గం సతీష్ ఇటీవల జరిగిన ప్రమాదంలో గాయపడగా బాధితుని కుటుంబానికి జనసేన రాష్ట్ర కార్యదర్శి కొణిదెలనాగబాబు గురువారం రూ.25వేల ప్రమాద బీమా చెక్కును అందజేశారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర ఇంచార్జ్ శంకర్ గౌడ్, రాష్ట్ర నాయకులు సాగర్, గాద పథ్వి జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ వెల్తూరి నాగేష్, ,రేగురు సాయికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

పురుగుల మందుతాగి రైతు మృతి

నవతెలంగాణ-నర్మెట్ట



పురుగుల మందుతాగి యువ రైతు మృతి ఘటన మండలంలోని కన్నబోయిన గూడెం గ్రామంలో చోటు చేసుకుంది. ఎస్సై నైనల నగేష్ తెలిపిన వివరాల ప్రకారం కన్నబోయిన గూడెంకు చెందిన తోడేటి సాంబరాజు (29) తనకు ఉన్న 3.5 ఎకరాల బోడు భూమిని చదును చేయుట కు అందులో బోర్లు వేయుటకు సుమారు రూ.10 లక్షల వరకు అప్పులు చేశాడు. ఈ అప్పులు తీర్చలేక మంగళవారం మధ్యాహ్నం కన్నెబోయినగూడెం గ్రామ శివారులోని పైపులైన్ వద్ద మోనోక్రోటో పాస్ పురుగుల మందు సేవించగా స్థానికులు గమనించి చికిత్స కొరకు హైదరాబాద్‌లోని లోటస్ కేర్ హాస్పిటల్ కి తీసుకవెళ్లి అడ్మిట్ చేయగా అక్కడ చికిత్సపొందుతూ గురువారం మధ్యాహ్నం మృతి చెందాడు. మృతుడికి ముగ్గురు పిల్లలు ఉన్నారు. భార్య లావణ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ఆరుగురు పేకాటరాయుళ్ల అరెస్టు

నవతెలంగాణ-స్టేషన్ ఘనపూర్

మండలంలోని మీదికొండ గ్రామంలో ఓ ఇంట్లో పేకాటాడుతున్న ఆరుగురిని గురువారం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈమేరకు వారి నుంచి రూ.5100నగదు స్వాధీనం చేసుకున్నారు. వారిపై కేసులు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ ముస్కు రాజు తెలిపారు.

ఐక్యతతోనే రాజకీయ భవిష్యత్తు

నవతెలంగాణ-లింగాల ఘనపురం



ఐక్యతతోనే పద్మశాలిలకు రాజకీయ భవిష్యత్తు ఉంటదని రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో పద్మశాలి సత్తా చాటాలని తెలంగాణ పద్మశాలి సంఘం అధ్య క్షుడు వేముల బాలరాజు నేత పిలుపునిచ్చారు. గురువారం జనగామ జిల్లా లింగాల గణపురం మండల కేంద్రంలో ఇటీవల మృతి చెందిన కారంపూడి చంద్రయ్య తల్లి దశదినకర్మకు హాజరయ్యారు అనంతరం ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ త్వరలోనే రాష్ట్ర కమిటీ ఏర్పాటుకు శ్రీకారం చుట్టామని అన్ని జిల్లా కమిటీలు పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా పద్మశాలి సంఘం ప్రచార కార్యదర్శి చింతకింది కష్ణమూర్తి నేత, జిల్లా నాయకులు శ్యామల పరమేశ్వర్ నేత, గూడేలి సత్యనారాయణ నేత, కారంపూడి చంద్రయ్య నేత పాల్గొన్నారు.

సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

పాలకుర్తి సీఐ మహేందర్ రెడ్డి

నవతెలంగాణ-పాలకుర్తి



సైబర్ నేరాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని పాలకుర్తి సీఐ గట్ల మహేందర్ రెడ్డి సూచించారు. వరంగల్ సిపి అంబర్ కిషోర్‌ఝా ఆదేశాల మేరకు గురువారం మండల కేంద్రంలో గల కార్మెల్ కాన్వెంట్ స్కూల్లో ఆ పాఠశాల ప్రిన్సిపాల్ లిజ్ బెత్ అధ్యక్షతన సైబర్ నేరాలపై విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిఐ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని యువత మత్తు పానీయాలకు డ్రగ్స్‌కు అలవాటుపడి సైబర్ నేరగాళ్లుగా మారుతున్నారని తెలిపారు. సైబర్ నేరాలతో పాటు సిసి కెమెరాల గురించి సీఐ మహేందర్ రడ్డి స్కూల్ బస్ డ్రైవర్లకు అవగాహన కల్పించారు. సైబర్‌నేరాలు జరగకుండా ప్రజలందరూ అప్రమత్తంగా ఉండే విధంగా విద్యార్థిని విద్యార్థులు చైతన్యం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ఎం లింగారెడ్డి, హెడ్ కానిస్టేబుల్ ఏ శ్రీనివాస్, యాకయ్య తో పాటు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీద రుణమాఫీ అమలు

నవతెలంగాణ-లింగాలఘనపురం



మండలంలోని సిరిపురంలో గురువారం ముఖ్యమంత్రి చే ప్రారంభించబడిన రైతురుణమాఫీ కార్యక్రమానికి సిరిపురం రైతు వేదికలో రైతులు హాజరు కావడం జరిగినది. మండలం మొత్తానికి వరకు ఒక లక్ష లోపు రుణ మాఫీ నీ 1829 మంది రైతు లకు అమలు చేసారు. విడతల వారీగా 2 లక్షల రుణమాఫీ ని అర్హులైన ప్రతి ఒక్కరికీ అమలు చెయ్యడం జరుగుతుందని గౌరవ ముఖ్య మంత్రి చెప్పారు. ఈకార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ లత, తహసీల్దార్ వినయలత, మాజీ జెడ్పీటీసీ వంశీదర్ రెడ్డి , సొసైటీ చైర్మన్ ఉపేందర్, రైతు నాయకులు శివ , అన్ని గ్రామాల రైతులు, మా వ్యవసాయ శాఖ తరుపున మండల వ్యవసాయ అధికారి, ఏఈవోలు సౌజ న్య, అపూర్వ, శ్రీనివాస్, స్పందన. పాల్గొన్నారు.

పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

- ఐద్వా జనగామ జిల్లా అధ్యక్షురాలు ఇర్రి అహల్య

నవతెలంగాణ-స్టేషన్ ఘనపూర్



పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవల్ని అందించాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) జిల్లా అధ్యక్షురాలు ఇర్రి అహల్య డిమాండ్ చేశారు. ఆకమిటీ ఆధ్వర్యంలో గురువారం మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను సందర్శించి పరిశీలించారు. ఆసుపత్రి వైద్యులతో సేవలగురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీజనల్ వ్యాధులపట్ల అప్రమ త్తంగా ఉండాలని, ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. వానాకాలం ఆసుపత్రి ఆవరణ చుట్టూ పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, ప్రజల ఆరోగ్యాన్ని కాపాడే విధంగా వైద్యులు పనిచేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో కమిటీ సభ్యులు ధైద రాములమ్మ పాల్గొన్నారు.

అర్హులైన రైతులందరికీ రుణమాఫీ వర్తింపచేయాలి : కలెక్టర్



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

రాష్ట్ర ప్రభుత్వంప్రతిష్టాత్మకంగా చేపట్టిన రూ.2 లక్షలలోపు రైతు రుణమాఫీ పథకాన్ని అర్హులైన రైతులు పొందేందుకు వ్యవసాయశాఖ, బ్యాంక్ అధికారులు సమన్వయంతో సజావుగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్‌బాషాషేక్ ఆదేశించారు. సమీకత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో కలెక్టర్ వ్యవసాయశాఖ, బ్యాంక్ అధికారులతో రైతు రుణమాఫీ పథకంఅమలుతీరుపై గురువారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో మొదటి విడత కింద 39,635 మంది రైతు కుటుంబాలకు ఈ రుణ మాఫీ వర్తిస్తుందని, అందుకుగాను మూడు నియోజక వర్గాల వారిగా రూ.233 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. ప్రభుత్వ నిబంధనల మేరకు మొదటి విడతగా రూ.1లక్ష వరకు, రెండవ విడతగా రూ. 1.50 లక్షల వరకు, మూడవ విడతగా రూ.2 లక్షల వరకు దశల వారీగా రుణమాఫీ చేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం చేపట్టిన ఈ మహాయజ్ఞాన్ని విజయవంతంగా నిర్వహించడంలో వ్యవసాయ శాఖ అధికారులు, బ్యాంక్ అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. ఎటువంటి సమస్యలు లేకుండా సామరస్యంగా రైతులకు అవగాహన కల్పించాలన్నారు. రేషన్‌కార్డులేని వారికి కూడా ఈరైతు రుణ మాఫీ వర్తిస్తుందని తెలిపారు. కేవలం వ్యవసాయ రుణాలకు మాత్రమే ఈరుణ మాఫీ వర్తిస్తుందన్నా రు. రుణ మాఫీపైన బ్యాంక్ అధికారులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. అనంతరం మహిళా శక్తి పథకాన్ని ప్రాధాన్యతాంశంగా భావించాలన్నారు.

మత్స్య శాఖ ద్వారా సుమారుగా 2 వేల మంది లబ్ధిదారులను గుర్తించడం జరిగిందని, వారికి డిఆర్డిఏ ఏపీఎంలతో కలిసి బ్యాంకర్స్ మండల స్థాయిలో సమావేశాలు ఏర్పాటు చేయాలని, పాడి, కోళ్ల పరిశ్రమ, ఆహార పదార్థాల ఉత్పత్తులు, మండలానికి ఒక మీ-సేవ కేంద్రం ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని, అలాగే సోలార్ యూనిట్స్ చేపట్టేలా లబ్ధిదారులను ప్రోత్సహించాలన్నారు.

ఈ అవగాహన సమావేశంలో జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ శ్రీధర్, వ్యవసాయ శాఖ అధికారి వినోద్ కుమార్, ఉద్యాన, పట్టు పరిశ్రమ అధికారిణి లత, సహకార శాఖ అధికారి రాజేందర్‌రెడ్డి, బ్యాంక్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రామస్వామి ఆశయాలు కొనసాగిస్తాం

- సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి

నవతెలంగాణ-నర్మెట్ట



తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు హనుమంతపురం గ్రామ సీపీఐ (ఎం) సీనియర్ నాయకులు మాచర్ల రామస్వామి గురువారం అనారోగ్యంతో మరణించడం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ఇరిగి కష్ణమూర్తి అధ్యక్షతన సంతాప సభ నిర్వహించారు. ఈ సందర్భంగా పార్థివ దేహం పై పార్టీ జెండాను కప్పి సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శి కనకారెడ్డి జోహార్లు అర్పించిన అనంతరం మాట్లాడుతూ వెట్టి చాకిరి వ్యతిరేకంగా జరిగిన వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో నర్మెట మండలం హనుమంతపురంలో మాచర్ల యాదగిరి నాయకత్వంలో జరిగిన పోరాటంలో ఆ గ్రామంలో అనేకమంది పాల్గొని అమరులైనారన్నారు. చివరి వరకు నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి ఉండి పనిచేసిన నాయకుడు మరణించడం పార్టీ ఉద్యమాలకు, ప్రజలకు నష్టమని ఆయన ఆశయాలు ముందుకు తీసుకువెళతామని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సాంబరాజు యాదగిరి జిల్లా కమిటీ సభ్యులు బూడిద గోపి, జోగు ప్రకాష్, సుంచు విజేందర్, బి.ధర్మభిక్షం, నర్మెట్ట మండల కార్యదర్శి ప్రజ్ఞాపురం నరసింహులు, గుండెలి రాజు, కూరాకుల శ్రీను, తరిగొప్పుల మండల కార్యదర్శి పాండ్యాల అంజయ్య, కాలువ రాములు, గొల్లపల్లి బాలరాజు, పోతరి సత్తయ్య అంకోజు నరహరి, గుడికందుల నరహరి, చింతల బుచ్చయ్య, రామస్వామి కుమారులు రవీందర్, వెంకట్, రాజు, చిన్న రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

వినూత్న రీతిలో సీఎం, మంత్రి చిత్రపటాలకు పాలాభిషేకం

నవతెలంగాణ-దేవరుప్పుల



రైతులకు ఇచ్చిన మాట ప్రకారం ముందే రైతు రుణమా ఫీ చేస్తున్న సిఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం చేస్తున్న సందర్భంగా రైతుల రుణమాఫి మొదటి లిస్టు నేటి నుంచి నేరుగా రైతుల రుణాలు ఖాతాల్లో డబ్బులు జమ అవుతుండడంతో మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు,పిఏసిఎస్ డైరెక్టర్ పెద్ది కృష్ణమూర్తి ఆధ్వర్యంలో గురువారం రైతుల పక్షాన రైతులతో కలిసి హర్షం వ్యక్తం చేస్తూ వినూత్నంగా సంబరాలు జరుపుకున్నారు. తమ వ్యవసాయ క్షేత్రంలోని నారుమడుల్లో సీఎం రేవంత్ రెడ్డి,వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చిత్రపటాలకు పాలాభిషేకం చేసి రైతులందరూ కలిసి పొలంలో నాగలి గొర్రు కర్రకు కాంగ్రెస్ జెండాలను కట్టి, ఎద్దులకు తిలకం దిద్ది పోలం దున్నారు. పచ్చని పంట పొలాల్లో రైతులంతా కలిసి కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేసి సిఎం రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. మండల అధ్యక్షుడు నల్ల శ్రీరాములు ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ప్రధాన కూడలిలో సిఎం రేవంత్ రెడ్డికి పాలాభిషేకం నిర్వహించి బాణసంచా కాల్చి శుభాకాంక్షలు తెలుపుకున్నారు.అనంతరం పోలంలో నాట్లు వేస్తు స్వీట్లు పంచుకోని రైతులతో సంబరాలు జరుపుకున్నారు.

హరీష్‌రావు ఇదిగో రుణమాఫీ... స్పీకర్ ఫార్మేట్‌లో రాజీనామా చేయి

కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పినట్లుగా రైతుల రుణమాఫీ చేయదని, రైతులకు ఇచ్చిన హామీ మేరకు సకాలంలో రుణమాఫీ చేస్తే రాజీనామా చేస్తానని ప్రకటించిన బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే హరీష్‌రావు ఇక రాజీనామాకు సిద్ధంగా ఉండాలని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆగస్టు 15 వరకు రూ.2 లక్షల వరకు రైతుల రుణాలను మాఫీ చేస్తారని, అప్పుడు స్పీకర్ ఫార్మెట్‌లో రాజీనామా చేసి ఇంకెప్పుడూ పోటీలో ఉండొద్దని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మొదటి విడతగా రూ.1 లక్ష రుణమాఫీని చేయడంతో గురువారం జిల్లా పార్టీ కార్యాలయం నుండి ఆర్టీసీ చౌరస్తా వరకు నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు. చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం వద్ద పార్టీ శ్రేణులు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా డిసిసి అధ్యక్షులు ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ పార్టీ అహర్నిశలు కృషిచేస్తుందని, కాంగ్రెస్ పార్టీ రైతుల పక్షపాతి అని పేర్కొన్నారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ఉద్యమకారులకు తీరని అన్యాయం జరిగిందన్నారు. చరిత్రలో కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావులు ప్రజాద్రోహులుగా నిలిచిపోయారన్నారు. జిల్లా వ్యాప్తంగా మొదటి విడతలో 39,635 మంది రైతులకు లక్ష రూపాయల రుణాన్ని మాఫీ చేస్తున్నమన్నారు.

కాంగ్రెస్ పార్టీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు, ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకుంటున్నందున హరీష్‌రావు తెలంగాణ బిడ్డ అయితే తన సవాల్‌కు కట్టుబడి స్పీకర్ ఫార్మేట్‌లో తన శాసనసభ సభ్యత్వానికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వంగాల కళ్యాణి మల్లారెడ్డి, డిప్యూటీ ఫ్లోర్‌లీడర్ గడెపాక రామచంద్రం. సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి సుంకర శ్రీనివాస్ రెడ్డి, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు బడికె ఇందిర, మండల అధ్యక్షురాలు కామిని జయ, పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు, కౌన్సిలర్ జక్కుల అనిత, సీనియర్ నాయకులు డాక్టర్ రాజమౌళి, కుమారస్వామి, నర్సింగరావు, బడికె కష్ణ స్వామి, కామిని శ్రీనివాస్, మేడే శ్రీనివాస్, లీగల్సస్ జిల్లా కార్యదర్శి ఆలేటి సిద్దిరాములు, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు శివరాజ్ యాదవ్, నాయకులు, ప్రజాప్రతినిధులు కార్యకర్తలు పాల్గొన్నారు.

రైతు ఆత్మగౌరవంతో బతకాలనేదే కాంగ్రెస్ లక్ష్యం









ఎంపీ డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి

నవతెలంగాణ-లింగాలఘణపురం

రైతు ఆత్మగౌరవంతో తలెత్తుకొని బతకాలన్నదే కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యమని వరంగల్ ఎంపీ కడియం కావ్య అన్నారు. మండలంలోని ప్రతి గ్రామంలో ప్రతీ ఎకరాకు ఏడాదిలోపు సాగునీరు అందిస్తానని ఎమ్మెల్యే కడియం శ్రీహరి హామీ ఇచ్చారు. గురువారం మండలంలోని నెల్లుట్ల కేబీఆర్ ఫంక్షన్‌హాల్లో ఏర్పాటు చేసిన కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమానికి వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్యఅతిథిగా హాజరై 47 మంది లబ్ధిదారులకు 47లక్షల 5వేల 452 రూపాయల విలువగల కల్యాణ లక్ష్మి చెక్కులను 20 మంది ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారులకు 4లక్షల 58 వేల 500లు విలువగల చెక్కులను వారు పంపిణీ చేశారు. అనంతరం రాహుల్ గాంధీ , సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి రైతుల పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ రైతులు ఆత్మగౌరవంతో తలెత్తుకొని బతకాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఒకేసారి రూ.2లక్షలు రుణమాఫీ అమలు చేసిందన్నారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ మండలంలోని ప్రతి గ్రామానికి ప్రతి ఎకరానికి ఏడాదిలోపు గోదావరి జలాలను అందించే బాధ్యత నాదన్నారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం ఒకేసారి రెండు లక్షల రూపాయల రుణమాఫీ అమలు చేయడం రాష్ట్ర చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించదగిన రోజు అన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి సింగపురం ఇందిర, మాజీ జడ్పీటీసీ లు వంశీధర్ రెడ్డి, కిష్టయ్య ,శంకరయ్య, మాజీ సర్పంచ్‌లు గణపతి, స్వరూప,రాణి, భూపాల్ రెడ్డి, శ్రీపాల్‌రెడ్డి, భాస్కర్, విజయ , మనోహర్, కృష్ణ, విజయభాస్కర్, పిఎసిఎస్ చైర్మన్ ఉపేందర్, జిల్లా నాయకులు పోరెడ్డి మల్లారెడ్డి, మండల అధ్యక్షులు శివకుమార్, కుమారస్వామి, దిలీప్‌రెడ్డి, నాగేందర్, రాజు, రమేష్, అశోక్, భాస్కర్, తహశీల్దార్ వినయలతా, ఎంపీడీవో జలంధర్ రెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రుణమాఫీతో కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు

బచ్చన్నపేట : ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ రైతులకు రెండు లక్షల రుణమాఫీ హామీ మేరకు ఈరోజు మొదటి విడతగా లక్ష రూపాయల రుణమాఫీ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డిలి గారికి కతజ్ఞతలు తెలుపుతూ కొమ్మూరు ప్రతాప్ రెడ్డి గారి ఆదేశాల మేరకు నూకల బాల్ రెడ్డి గారి అధ్యక్షతన బైక్ ర్యాలీ లో పాల్గొని పాలాభిషేకం చేయడం జరిగింది. వీరి వెంట బచన్నపేట మండల కాంగ్రెస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, గ్రామ శాఖ అధ్యక్షులు,ప్రస్తుత మరియు మాజీ జెడ్పీటీసీ , డైరక్టర్,ఎంపీపీ, ఎంపీటీసీ, సర్పంచ్, వార్డు మెంబర్ లు , ప్రజాప్రతినిధులు ,మహిళా కాంగ్రెస్, కిసాన్ సెల్,యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ, సోషల్ మీడియా,మైనార్టీ, ఓబీసీ సెల్, ఎస్సీ సెల్, ఎస్టీ సెల్, అన్ని అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కొడకండ్ల : సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలకు రూ.2లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పిన మాట ప్రకారం ఏకకాలంలో రూ.2లక్షల రుణమాఫీ చేయడం హర్షణీయమని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సురేష్‌నాయక్ అన్నారు. గురువారం తెలంగాణ తల్లి విగ్రహం నుండి బస్టాండ్ చౌరస్తా వద్దకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో ర్యాలీ నిర్వహించి సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం బాణాసంచాలు కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాలకు చెందిన గ్రామ పార్టీ అధ్యక్షులతో పాటు వివిధ హోదాల్లో ఉన్న నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

తరిగొప్పుల : కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఆరు గ్యారంటీలో ఒకటైన రుణమాఫీ చేస్తామన్న హామీ ప్రకారం రూ.1లక్ష రుణమాఫీ అమలు చేసినందుకు గాను మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో రైతులతో కలిసి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వగలబోయిన యాదగిరి గౌడ్ ఆధ్వర్యంలో గురువారం సీఎం రేవంత్ రెడ్డి చిత్రా పటానికి పాలాభిషేకం చేసి, బాణాసంచా కాల్చి, స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్లు, మాజీ ఎంపిటిసిలు, యూత్ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రుణమాఫీలో తెలంగాణ దేశానికే ఆదర్శం : ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి

- ఆగస్టు 15 నాటికి రూ.2 లక్షల రుణమాఫీ
- మాటలు చెప్పేది బీఆర్ఎస్ పార్టీ
- పనులు చేసి చూపేది కాంగ్రెస్ ప్రభుత్వం

నవ తెలంగాణ-పాలకుర్తి



రైతు రుణమాఫీలో తెలంగాణ దేశానికి ఆదర్శంగా నిలిచిందని ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. రైతు రుణమాఫీ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన రైతు సంబరాల్లో గురువారం పాలకుర్తిలో ఎడ్ల బండి పై కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి తో కలిసి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి కాంగ్రెస్ కార్యకర్తలతో ర్యాలీగా మండల కేంద్రంలో గల రాజీవ్ గాంధీచౌరస్తాకు చేరుకున్నారు. రాజీవ్‌చౌరస్తాలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం పాలకుర్తి రైతు వేదికలో వ్యవసాయ శాఖ పాలకుర్తి డివిజన్ సహాయ సంచాలకులు అజ్మీర పరశురాం నాయక్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ పింకేస్ కుమార్‌తో కలిసి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రం ఆర్థిక పరిస్థితుల్లో ఉన్నప్పటికీ సీఎం రేవంత్ రెడ్డి 31 వేల కోట్ల రుణమాఫీకి సాహసపేతమైన నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. ధనికరాష్ట్రంగా ఉన్న తెలంగాణను బిఆర్ఎస్ ప్రభుత్వం అప్పుల రాష్ట్రంగా మార్చిందని విమర్శించారు. గత పది సంవత్సరాల బిఆర్ఎస్ ప్రభుత్వం పాలనలో రైతులు సుభిక్షంగా లేరని, అప్పుల ఊబిలో కూరుకుపోయి అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు. బిఆర్ఎస్ పాలనలో మూడు విడతలుగా చేసిన రుణమాఫీ వడ్డీలకే సరిపోయిందని అన్నారు.

పది సంవత్సరాలుగా బిఆర్ఎస్ ప్రభుత్వం రైతులను మోసం చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం ఏడునెలల్లోనే రైతులకు రుణవిముక్తి కలిగించి ఆదుకున్నదని తెలిపారు. 2022లో వరంగల్లో కాంగ్రెస్ పార్టీ తలపెట్టిన బహిరంగ సభలో రైతు డిక్లరేషన్ సభలో రాహుల్ గాంధీ పాల్గొని రెండు లక్షల రుణమాఫీ చేస్తామని ప్రజలకు హామీ ఇచ్చారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట తప్పదని, తెలంగాణ ఇచ్చి మాట నిలబెట్టుకుందన్నారు. ఆగస్టు 15 నాటికి రెండు లక్షల రుణమాఫీ చేసి రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం ఆదుకుంటుందని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం చేసిన 7లక్షల కోట్ల అప్పులకు నెలకు 7వేల కోట్ల వడ్డీ భారం రాష్ట్ర ప్రభుత్వంపై పడుతుందని వివరిం చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసి ప్రజలకు అండగా నిలిచిందని అన్నారు. ఆరు గ్యారంటీలో మహాలక్ష్మి పథకంలో గ్యాస్‌లో జిల్లాలో 77 వేల మంది, గృహ జ్యోతిలో జిల్లాలో 80 వేల మంది లబ్దిపొందడంతో పాటు లక్షలాదిమంది మహిళలు ఉచిత బస్సు ప్రయాణాన్ని సద్వినియోగం చేసుకుంటున్నారని తెలిపారు. మొదటి విడత లక్ష రుణమా ఫీలో పాలకుర్తి నియోజకవర్గం లో 13,945 మంది రైతులకు రాష్ట్ర ప్రభుత్వం 80 కోట్ల 66 లక్షల రూపాయలను జమ చేసిందని తెలిపారు. రుణమాఫీ సందర్భంగా గ్రామాల్లో పండగ వాతావరణం నెలకొల్పే విధంగా రైతులు సంబరాలు చేసుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఓ పిడి, మండల ప్రత్యేకఅధికారి మొగులప్ప, సీఈవో అనిల్‌కుమార్, తహసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో రాములు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమార స్వామిగౌడ్, ఏఎంసీ మాజీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు, గుగ్గిళ్ళ ఆదినారాయణ, కుమార్, భాస్కర్, కృష్ణమూర్తి, రవీందర్‌రావు, ఏఈఓలు, రైతులు పాల్గొన్నారు.



కనీస వేతనం రూ.26,000 ఇవ్వాలి

సీఐటీయూ జిల్లా నాయకులు దుండి వీరన్న

నవతెలంగాణ -మరిపెడ

ఆశా కార్యకర్తలు కోవిడ్ సమయంలో ప్రాణాలకు సైతం లెక్క చేయకుండా వైద్య సేవలు అందించినా, వారిని ప్రభుత్వాలు గుర్తించలేదని ఆశ కార్యకర్తలకు కనీస వేతనం రూ.26,000 ఇవ్వాలని సీఐటీయూ మహబూబాద్ జిల్లా నాయకులు దుండి వీరన్న డిమాండ్ చేశారు. గురువారం మరిపెడ పట్టణ కేంద్రంలోని స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ముందు సీఐటీయూ ఆధ్వర్యంలో నియోజవర్గంలో ఉన్న ఆశా కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మరిపెడ నాయకులు దుండి వీరన్న తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) జిల్లా అధ్యక్షురాలు అయినాల ఉపేంద్ర పాల్గొన్నారు. మండల అధ్యక్షురాలు ఆసియా అధ్యక్షతన జరిగిన ముట్టడి కార్యక్రమంలో దుండి వీరన్న మాట్లాడుతూ ఎన్‌హెచ్ఎం స్కీంకు కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ కోత విధించిందని బడ్జెట్ పెంచాలని డిమాండ్ చేశారు. హెల్త్ డిపార్మెంటును ప్రైవేటుపరం చేయకుండా ప్రభుత్వ రంగ సంస్థలే నిర్వహించాలన్నారు. ఆశాలకు ఈఎస్ఐ పీఎఫ్, ఇన్సూరెన్స్ లాంటివి వర్తింపచేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గత ఎన్నికల్లో ఆశా కార్యకర్తలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మంగమ్మ, నిర్మల, వసంత, శ్రీజ, వివిధ సబ్ సెంటర్ నుండి ఆశా కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

వైద్యులు, వైద్య సిబ్బందిని నియమించాలి



కలెక్టర్‌కు ఐద్వా వినతి

నవతెలంగాణ-గార్ల

మండల కేంద్రంలో ఇటీవల నిర్మించిన 30 పడకల ప్రభుత్వ హాస్పిటల్ లో పూర్తిస్థాయిలో వైద్యులు, సిబ్బందిని, మహిళా వైద్యురాలను ఏర్పాటు చేయాలని ఐద్వా జిల్లా అధ్యక్షురాలు కందునూరి కవితా డిమాండ్ చేశారు. స్థానిక సిహెచ్ హాస్పిటల్‌లో సమస్యలను పరిష్కరించాలని మండల కేంద్రంలో గత మూడు రోజులుగా నిరాహార దీక్షలు చేపట్టిన ఐద్వా మండల కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు గురువారం ఆందోళన నిర్వహించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఆదిత్య కుమార్ సింగ్ కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా కవితా మాట్లాడుతూ ఏజెన్సీ మండలంలో గతంలో డెంగ్యూ జ్వరాలు అధికంగా నమోదు అయి అనేక మంది ప్రాణాలు కోల్పోయారని చెప్పారు.అత్యవసర సమయంలో హాస్పిటల్ లో వైద్యులు లేక సకాలంలో వైద్యం అందక అనేక మంది మరణించారని ఆవేదన వెలిబుచ్చారు. హాస్పిటల్ లో అన్ని సదుపాయాలు ఉన్న వైద్యులు, సిబ్బంది కొరత ఉందని, హస్పటల్ లో పోస్టు మార్టన్ గదిని ఏర్పాటు చేయాలని కోరారు.ప్రస్తుతం వైద్యశాఖలో బదిలీ లు జరుగుతున్న నేపథ్యంలో గార్ల హాస్పిటల్‌కు వైద్యులు, సిబ్బందిని కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. మండల అధ్యక్ష, కార్యదర్శులు మల్లెల నాగమణి,అలవాల సత్యవతి, నాయకులు చింత మౌనిక, తాళ్లపల్లి రమా, కందునూరి సుజాత, వంగూరి పద్మ, బానోత్ ఝాన్సీ, లక్ష్మి, మరియమ్మ, తదితరులు ఉన్నారు.

గ్రూపు -2 పరీక్ష వాయిదా వేయాలి

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో లైబ్రరీ ఎదుట ధర్నా

నవతెలంగాణ-మహబూబాబాద్

గ్రూపు -2 పరీక్షను వాయిదా వేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్ పట్ల మధు డిమాండ్ చేశారు. గురువారం జిల్లా కేంద్రంలోని లైబ్రరీ ఎదుట నిరుద్యోగులతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం మధు మాట్లాడుతూ... గత ప్రభుత్వం బీఆర్ఎస్ అన్యాయం చేసిందని కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే నిరుద్యోగులకు అన్యాయం చేస్తుందని అన్నారు. గ్రూప్ -2 వాయిదా వేయకపోవడం వల్ల నిరుద్యోగులకు తీవ్ర నష్టం జరుగుతుందని అన్నారు. తక్షణమే గ్రూపు -2 వాయిదా వేయాలని, లేదంటే పెద్ద ఎత్తున నిరుద్యోగులతో కలిసి ఉద్యమాలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనింగ్ కమిటీ సభ్యులు గుగులోత్ సూర్య, గందసిరి జ్యోతి బసు, నాయకులు గుండ్ల రాకేష్, కళ్యాణ్, సంజయ్, మహేష్, వినయ్ పాల్గొన్నారు.

దళిత కాలనీలో విద్యుత్ స్తంబాల ఏర్పాట్లు

నవతెలంగాణ- మరిపెడ

మరిపెడ మున్సిపల్ కేంద్రంలో కొంతకాలంగా ఎస్సీ దళిత కాలనీలో కరెంటు సమస్య తీవ్రంగా ఉంది. దీంతో 11వ వార్డ్ కౌన్సిలర్ పరశురాములు మున్సిపల్ కౌన్సిల్ సమావేశాల్లో పలుమార్లు అధికారులకు సమస్య పరిష్కరించాలని కోరారు. దీంతో మరిపెడ మున్సిపల్ 10, 11 వార్డులలో 25 కేవీ రెండు ట్రాన్స్ఫార్మర్లను అమర్చి విద్యుత్ సమస్యను పరిష్కరించారు. ఈమేరకు గురువారం11వ వార్డులో మున్సిపల్ కమిషనర్ కుమారస్వామితో కలిసి కౌన్సిలర్ ఎడెల్లి పరశురాములు పాల్గొని ట్రాన్స్‌ఫార్మర్లను ప్రారంభించారు. అనంతరం పరశురాములు మాట్లాడుతూ ఈ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాట్లు చొరవ తీసుకున్న ఏఈ అన్నారపు పావని, మున్సిపల్ చైర్మన్ సింధూర, వైస్ చైర్మన్ బుచ్చిరెడ్డి, కమిషనర్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నాయిని వెంకటస్వామి, విద్యుత్ ఏఇ అన్నారపు పావని, మహబూబాబాద్ ఫోర్ మెన్, బందు యాకయ్య లైన్ ఇన్స్పెక్ట ర్ రమణయ్య, లైన్మెన్లు బానోత్ బికోజి, నాగమల్లు కాంట్రాక్టర్ ఉమేశ్, తదితరులు పాల్గొన్నారు.

'సమయపాలన పాటించాలి'

నవతెలంగాణ-పెద్దవంగర

ఉపాధ్యాయులు విధిగా సమయపాలన పాటించాలని చిట్యాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు ఎర్రోజు విజయ్ కుమార్ అన్నారు. గురువారం చిట్యాల జెడ్పీ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులతో కాంప్లెక్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉపాధ్యాయులు నిరంతర మూల్యంకనాన్ని చేపట్టి, విద్యార్థుల అభ్యసనాన్ని మెరుగుపర్చాలని అన్నారు. ప్రతి విద్యార్థి హాజరును 'ఫేషియల్ రికగ్నైజేషన్ సిస్టం(ఎఫ్ఆర్ఎస్)తో నమోదు చేయాలన్నారు. ఉపాధ్యాయుల వద్ద ఉన్న ఆండ్రాయిడ్ మొబైల్, ట్యాబ్‌ల ద్వారా విద్యార్థుల ముఖాలను స్కాన్ చేస్తేనే హాజరు నమోదు అవుతుందని చెప్పారు. ప్రతి మూడవ శనివారం తల్లి దండ్రులతో సమావేశం నిర్వహించి, యాప్‌లో నమోదు చేయాలన్నారు. సెలవుల కోసం ఉపాధ్యాయులు ముందస్తు అనుమతి తీసుకోవాలన్నారు. తప్పనిసరిగా ఉపాధ్యాయులు టీచింగ్ డైరీ రాయాలని, అకాడమిక్ క్యాలెండర్ ప్రకారం పాఠశాలను నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో హెచ్ఎం లు కస్తూరి నరేష్, చిక్కాల సతీష్, సోమారపు ఐలయ్య రవీందర్ రెడ్డి, తిరుపతి రెడ్డి, వాణి, మహబూబి, లక్ష్మయ్య, దేవదాస్, రవికుమార్, బాలరాజు, సీఆర్పీ వేముల సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

ముదిరాజ్‌లను బీసీ-ఏలో చేర్చాలి

నవతెలంగాణ -ఇనుగుర్తి

రాష్ట్ర ప్రభుత్వం ముదిరాజ్ కులస్తుల అభివృద్ధికి కృషి చేయడంతో పాటు బీసీ-ఏలో చేర్చాలని ముదిరాజ్ మహాసభ రాష్ట్ర కార్యదర్శి నీలం దుర్గేష్ కోరారు. గురువారం ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు బండ ప్రకాష్ పిలుపు మేరకు ఇనుగుర్తి మండల అధ్యక్షుడు మల్లం యాకయ్య ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని తాహసిల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ నరసింహారావుకు మెమోరాండం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. బీసీ -డీలో ఉన్న ముదిరాజులను బీసీ-ఏ లోకి చేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ నియోజకవర్గంఇన్చార్జ్ గుండా వెంకన్న, జిల్లా నాయకులు పిడుగు వెంకన్న, ఇనుగుర్తి గ్రామ సొసైటీ అధ్యక్షుడు మాలి ముత్తయ్య, చెట్లముప్పారం అధ్యక్షుడు మల్లం ఐలయ్య, కోమటిపల్లి మాజీ సర్పంచ్ నీలం యాకయ్య మండల నాయకులు గుండ్రపల్లి శంకరయ్య, ఉత్తెపు శ్రీనివాస్, లింగాల శ్రీనివాస్, రాములు, తదితరులు పాల్గొన్నారు.

భూతగాదా విషయంలో...

నలుగురికి సంవత్సరం జైలు శిక్ష, జరిమానా : ఎస్సై

నవతెలంగాణ-తొర్రూరు

భూ తగాదా విషయంలో నలుగురికి సంవత్సరంపాటు జైలు శిక్ష రూ.500 జరిమానా విధిస్తూ స్థానిక జూనియర్ సివిల్ జడ్జి మట్టా సరిత తీర్పు వెలువరించారని స్థానిక ఎస్సై కూచిపూడి జగదీష్ గురువారం తెలిపారు. డివిజన్ పరిధి వెలికట్టే గ్రామం చెల్లంకుంట తండాకు చెందిన నలుగురికి శిక్ష విధించారు. 2017లో చెల్లంకుంట తండాకు చెందిన మాలోత్ గంగమ్మ తన భర్త సోమనిని వ్యవసాయ భూమి వద్ద గెట్టు విష యంలో చల్లంకుంట తండా, వెలికట్టేకు చెందిన నలుగురు ఏ1 మాలోత్ దేవుల, ఏ2 మాలోత్ పులి, ఏ3 మాలోత్ అనిల్, ఏ4 మాలోత్ పార్వతి కలిసి గాయపరిచారు. అతని భార్య 2017లో తొర్రూర్ పోలిస్ స్టేషన్లఓ ఫిర్యాదు చేసింది. అప్పటి ఎస్సై డి .రమణమూర్తి కేసు నమోదు చేసి కోర్టులో చార్జ్ షీట్ ఫైల్ చేశారు. కోర్టులో సాక్షాదారాలను ప్రవేశపెట్టగా పబ్లిక్ ప్రాసిక్యూటర్ డి గణేష్ ఆనంద్ వాదించారు. కేసు పూర్వాపరాలు పరిశీలించిన తొర్రూరు జూనియర్ సివిల్ జడ్జి మట్ట సరిత నిందితులు నలుగురికి ఒక సంవత్సరం జైలు శిక్షతోపాటు ఒక్కొక్కరికి 500 రూపాయల జరిమానా వీధిస్తూ తీర్పునిచ్చారు. కోర్ట్ కానిస్టేబుల్ జెల్ల సతీష్‌ను తొర్రూర్ డీఎస్పీ సురేష్, సీఐ సంజీవ్, ఎస్సై జగదీష్ అభినందించారు.

రైతు రుణమాఫీ అమలుకు పకడ్బందీ చర్యలు







జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్‌సింగ్

నవతెలంగాణ-మహబూబాబాద్

రైతు రుణమాఫీ అమలుకు పగడ్బందీ చర్యలు తీసుకున్నామని, రైతులకు ఇబ్బంది లేకుండా జిల్లా కేంద్రం అన్ని బ్యాంకులలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్‌సింగ్ తెలిపారు. గురువారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్(రెవెన్యూ) డేవిడ్, సంబంధిత అధికారులు వ్యవసాయ, సహకార, బ్యాంకర్స్‌తో కలిసి రైతు రుణమాఫీ (పథకం) కార్యక్రమంపై తీసుకోవాల్సిన చర్యల గురించి సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 27వేల249మంది రైతు కుటుంబాలకు రుణమాఫీ వర్తిస్తుందని, ప్రభుత్వ నిబంధనల మేరకు ఈ పథకం స్వల్పకాలిక పంట రుణాలకు, 12 డిసెంబర్ 2018, లేదా ఆ తరువాత మంజూరైనా గానీ, రెన్యువల్ అయిన రుణాలకు, 9-డిసెంబర్, 2023, తేదీ నాటికి బకాయి ఉన్న పంట రుణాలకు ఈ పథకం వర్తిస్తుందని అన్నారు. మొదటి విడత రూ.లక్ష వరకు, రెండవ విడత రూ.లక్ష50వేల వరకు, మూడవ విడత రూ.2లక్షల వరకు దశలవారీగా రుణమాఫీ కార్యక్రమం జరుగుతుందన్నారు. ఈ పథకంలో ప్రయోజనం పొందే లబ్దిదారుల జాబితాను అన్ని మండల ప్రజా పరిషత్ కార్యాలయాలు, రైతు వేదికలు, తహసీల్దార్ కార్యాలయాలలో ప్రదర్శించడం జరుగుతుందన్నారు. జిల్లాలోని సుమారు 62 బ్యాంకులు, సహకారశాఖ 6 బ్యాంకులు, 18 సహకార శాఖ సొసైటీల ద్వారా రైతులకు నేరుగా వారి వారి ఖాతాలలో రుణమాఫీ సొమ్ము జమవుతుందని అన్నారు. ప్రతి బ్యాంకుకు ప్రత్యేక నోడల్ అధికారిని నియమించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు, ఏమైనా సమస్యలు ఉంటే జిల్లా కేంద్రం వ్యవసాయ శాఖ కార్యాలయంలో(గ్రీవెన్స్ సెల్), ప్రత్యేక హెల్ప్ లైన్ నెంబర్లు జి సుమలత, ఏఎస్ఓ, 7036081844, సుధాకర్, 9959493403, అరవింద్, 9381097902 ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. వ్యవసాయశాఖ ఏడి కె అభిమన్యుడు, డీసీఓ సత్యనారాయణ, ఎల్డిఎం మూర్తి, జిల్లా నోడల్ అధికారి జి సారయ్య, సంబంధిత అధికారులు పాల్గొన్నారు,

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

కేసముద్రం రూరల్ : కే సముద్రం మండల కేంద్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం వివిధ గ్రామాల నుండి వచ్చిన కార్యకర్తలతో అంబేద్కర్ సెంటర్ నుండి కే సముద్రం రైతువేదిక వరకు మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళినాయక్ బైక్‌పై ర్యాలీ వెళ్లారు. స్థానిక రైతు వేదిక లో నూతనంగా ఏర్పాటు చేసిన డిజిటల్ వీడియో కాన్ఫరెన్స్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రూ.2 లక్షల రైతు రుణమాఫీ చేసినందుకు ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు. రుణమాఫీ దేశ చరిత్రలో నిలిచిపోతుందని అన్నారు. రైతుల పై అక్కసు కక్కే రైతు వ్యతిరేక పార్టీ బీఆర్ఎస్ అన్నారు. బీఆర్ఎస్ నాయకుడు హరీష్ రావు అన్న మాటకు కట్టుబడి ఉండి రాజీనామా చేసి ఆయన గౌరవాన్ని నిలబెట్టుకోవాలన్నారు. లేదంటే మళ్ళీ రైతుల గురించి, కాంగ్రెస్ పార్టీ గురించి గానీ మాట్లాడవద్దని కేసముద్రం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు అంబటి మహేందర్‌రెడ్డి, పిసిసి సభ్యులు గుగులోతు దస్రు నాయక్, కే సముద్రం టౌన్ అధ్యక్షులు రావుల మురళి, బెరువాడ మాజీ సర్పంచ్ ముదిగిరి సాంబయ్య, తదిదరులు పాల్గొన్నారు .

మరిపెడ : గత బీఆర్ఎస్ ప్రభుత్వం అవినీతి మయంగా చేసిందని, రైతులకు సేవ చేస్తున్నానని పేరుతో కాళేశ్వరం నిధులన్నీ కాజేశారాని ,8 లక్షల కోట్ల రూపాయలు అప్పు చేసిందని ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్‌నాయక్ అన్నారు. రూ.2లక్షల రుణమాఫీ కార్యక్రమంలో భాగంగా మరిపెడ మండలంలో సంబరాలు నిర్వహించారు. రాంచందర్ నాయక్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. 2022 మే 6న వరంగల్ డిక్లరేషన్ ద్వారా కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ రైతులకు 2లక్షలు రుణమాఫీ చేస్తామని మాట ఇచ్చారని.గాంధీ కుటుంబం మాట ఇస్తే అది శిలాశాసనం, ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్రంలోని రైతులందరికీ రెండు లక్షల రుణమాఫీ చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చరిత్ర సృష్టించబోతున్నారని అన్నారు. .దేశ చరిత్రలో ఒకేసారి 31 వేల కోట్ల రైతురుణమాఫీ చేసిన రికార్డు మన ప్రభుత్వం సొంతం కాబోతుందన్నారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలు, పలు రాష్ట్రాల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజయ అవకాశాలు మెరుగవుతాయి అన్నారు. ఇతర సంక్షేమ పథకాలు అన్నింటినీ ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు వంటి కొమ్ము యుగంధర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు పెండ్లి రఘువీరారెడ్డి, పట్టణ అధ్యక్షులు తాజుద్దీన్, తాసిల్దార్ డీ సైదులు, మండల ప్రత్యేక అధికారి డాక్టర్ ఎం కృష్ణమూర్తి, వ్యవసాయ శాఖ అధికారి వీరాసింగ్, ఎంపీడీవో ఎం రామారావు, నాయకులు వెంకటరెడ్డి, తదితరులు ఉన్నారు.

రైతును రాజు చేయడమే లక్ష్యం

తొర్రూర్ రూరల్ : రైతును రాజు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి అన్నారు, గురువారం మండలంలోని మాటేడు గ్రామంలో రైతు వేదికలో ఏర్పాటు చేసిన రైతు రుణమాఫీ సంబరాల్లో పాల్గొని పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి ఝాన్సీ రాజేందర్ రెడ్డితో కలిసి మాట్లాడారు. ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని కొనియాడారు. ప్రతిపక్ష పార్టీలు సైతం హర్షిస్తున్న వేళ మాజీ మంత్రి హరీష్‌రావు రాజీనామాకు సిద్ధంగా ఉండాలని హితవు పలికారు. అర్హులైన రైతులందరికీ ఆగస్టు 15 వరకు రూ.2లక్షల రుణమాఫీ చేస్తుందని తెలిపారు. ప్రజలతో ప్రభుత్వం అవలంభిస్తున్న తీరును చూసి ప్రతిపక్షాలు జీర్ణించుకోలేక పోతున్నాయని అన్నారు. పాలకుర్తి నియోజకవర్గంలో 14,644మంది లబ్దిదారులకు రూ.80, 65,68, 872 రుణమాఫీ జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మెన్, మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్య, పీఏసీఎస్ చైర్మన్ కాకిరాల హరి ప్రసాద రావు, మంగళపల్లి శ్రీనివాస్, ముత్తినేని సోమేశ్వర రావు, హనుమాన్ల తిరుపతిరెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు సుంచు సంతోష్, సోమ రాజశేఖర్, తండా రవి యాదవ్, నల్లమాస మహేష్‌గౌడ్ పాల్గొన్నారు.

మరిపెడ : ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఏకైక ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అని జిల్లా కాంగ్రెస్ నాయకులు ఒంటి కొమ్ము యుగంధర్ రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని గిరిపురం రైతు వేదికలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. మండల అధ్యక్షులు పెండ్లి రఘువీరారెడ్డి అధ్యక్షత వహించగా యుగంధర్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. గత అసెంబ్లీ ఎన్నికల కంటే ముందు వరంగల్ డిక్లరేషన్ సభలో సోనియాగాంధీ ఇచ్చిన హామీని అమలు చేయడానికి రూ.2లక్షల రైతు రుణమాఫీ అమలు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ముందుకు రావడం సంతోష కరమని అన్నారు. రైతులు చాలా ఆనందంలో ఉన్నారని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సందేశాన్ని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అధికారులు రైతులకు వినిపించారు. మండల ప్రజా పరిషత్ ప్రత్యేక అధికారి డాక్టర్ ఎం కృష్ణమూర్తి, తహసీల్దార్ డి సైదులు, వ్యవసాయశాఖ అధికారి వీరా సింగ్, ఎంపీడీవో ఎం రామారావు, గిరిపురం పంచాయతీ కార్యదర్శి లావణ్య ఫెర్టిలైజర్ అండ్ పెస్టిసైడ్స్ అసోసియేషన్ అధ్యక్షులు కాలం శ్రీనివాస్ రెడ్డి, కార్యదర్శి చల్ల హరీష్, కోశాధికారి జై సురేందర్, కార్యవర్గ సభ్యులు ఉప్పల కృష్ణమూర్తి, తదితరులు ఉన్నారు.

చిన్నగూడూరు : స్థానిక మండల కేంద్రంలో గురువారం సీఎం రేవంత్ రెడ్డి, ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రునాయక్‌ల చిత్ర పటాలకు కాంగ్రెస్ పార్టీ చిన్నగూడూరు గ్రామ అధ్యక్షులు బత్తెం రమేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. అనంతరం ముఖ్య అతిథులుగా డోర్నకల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గునిగంటి కమలాకర్ హాజరై మాట్లాడారు. మాజీ వైస్ ఎంపీపీ పిల్లి వీరన్న, మండల ప్రధాన కార్యదర్శి సుదగాని నాగేష్, సీనియర్ నాయకులు నీలం శంకరయ్య, మహిళా అధ్యక్షురాలు శోభ, గాడి పెల్లి అనిల్, జంపాల శ్రీనివాస్, కొత్త శేఖర్, గంగాధరి ఉపేందర్, దాసరి శ్రీను, రాములు, తదితరులు పాల్గొన్నారు.

కేసముద్రం రూరల్ : కేసంద్రం మండలంలోని ఉప్పరపల్లి, అర్పణపల్లి, అమీనాపురం, కాట్రపల్లి, కేసముద్రం స్టేషన్,కేసముద్రాం విలేజ్, కలవల, గాంధీపురం, కోరుకొండ పల్లి, కోమటిపల్లి, తౌర్య తండా వివిధ గ్రామాలలో రైతు రుణమాఫీ చేస్తున్న సందర్భంగా రైతులు ర్యాలీ చూపట్టారు. స్థానిక ప్రధాన కూడలి వద్ద ముఖ్యమంత్రి రెవంత్ రేడ్డీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఉప్పరపల్లి గ్రామం నుండి మండల నాయకులు బండారు దయాకర్, గ్రామశాఖ అధ్యక్షులు నూకల వెంకటేశ్వర్లు, కలవల గ్రామం నుండి గ్రామ శాఖ అధ్యక్షులు గండి శ్రీనివాస్, అమ్మినాపురం గ్రామం నుండి జిల్లా ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి అంబటి లక్ష్మి గ్రామ శాఖ అధ్యక్షులు పాల్గొన్నారు

ఇనుగుర్తి : మండలంలోని చిన్న నాగారం, చెట్ల ముప్పారం, కోమటిపల్లి, అయ్యగారి పల్లి, ఇనుగుర్తి గ్రామాలలో గురువారం కాంగ్రెస్ నాయకులు రైతులతో రుణమాఫీ సంబరాలు జరుపుకున్నారు. అనంతరం మండల కేంద్రంలో మండల అధ్యక్షుడు కురెళ్ళి సతీష్ గ్రామ శాఖ అధ్యక్షుడు గంజి రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో అంబేద్కర్ సెంటర్ నుండి పలు వీధులలో బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క , ప్రభుత్వ విప్ వేంనరేందర్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. గత బీఆర్ ఎస్ ప్రభుత్వం రుణమాఫీ అమలు చేయలేదన్నారు. గత పాలకులు కాంగ్రెస్ అమలు చేస్తున్న రుణమాఫీపై అవాక్కులు చెవాకులు పేల్చడం దుర్మార్గమన్నారు. జిల్లా నాయకులు బైరు అశోక్‌గౌడ్, గుజ్జునూరిబాబూ రావు, చిన్నాల కట్టయ్య, తమ్మడపల్లి కుమార్, కొత్త మహేందర్, గంజి శ్రీనివాస్ రెడ్డి, మండల అధికార ప్రతినిధి మలిశెట్టి శ్యామ్, తదితరులు పాల్గొన్నారు.

బయ్యారం: మండల పరిధిలోని కొత్తపేట రైతు వేదికలో గురువారం రుణమాఫీ సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య మంత్రిచే నేరుగా రుణమాఫీ లాంఛనంగా ప్రారంభించి లబ్ధిదారులతో ముఖాముఖి కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. మండల నాయకులు, రైతులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వీక్షించారు. కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, మండల స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

గార్ల: ఎన్నికలలో రైతులకు ఇచ్చిన హామీని నిలబెట్టి మరోసారి కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాతి అని చాటి చెప్పిన సీఎం రేవంత్ రెడ్డి రైతు బాంధువుడు అని మాజీ జెడ్పీటీసి జాటోత్ ఝాన్సీలక్ష్మీ బాయి, మాజీ ఎంపీపీ మాళోత్ వెంకట్ లాల్, జిల్లా నాయకులు గుండా వెంకటరెడ్డి అన్నారు. అర్హులైన రైతులందరికీ ఏక కాలంలో రుణాలు మాఫీ చేయడం పట్ల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం స్థానిక నెహ్రూ సెంటర్‌లో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. తాళ్లపల్లి కృష్ణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు షంషాద్ బేగం, ఎ.వెంకటేశ్వర్లు, బి.హతిరాం,యాకుబ్ పాష, పృథ్వి శ్రీను, బి.రవి, కోటేష్,రమణ,వినోద, శేషగిరి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

దంతాలపల్లి : తెలంగాణ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు కట్టుబడి అధికారం చేపట్టిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతులకు రెండు లక్షల రైతు రుణమాఫీ ప్రకటించింది. ఈ మేరకు పలు విడుదల లో రుణమాఫీ అందజేయనుండగా గురువారం లక్ష రూపాయల రుణం కలిగిన రైతులను ప్రకటించి, మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ సమీపంలో రైతులతో కలిసి కాంగ్రెస్ నాయకులు రుణమాఫీ సంబరాలను నిర్వహించారు. పీఏసీఎస్ చైర్మెన్ సంపేట రాము గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గుగ్గులోతు బట్టు నాయక్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు తండా చిన్న రాములు, బాలాజీ, ఏరుకొండ యాకన్న, ధర్మారపు వెంకన్న, గంధసిరి లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

గూడూరు : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏక కాలంలో రైతు రుణమాఫీ కార్యక్రమాన్ని గురువారం లాంచనంగా ప్రారంభించారు. మండలంలోని భూపతి పేట రైతు వేదికలో వీడియో కాన్ఫరెన్స్ యూనిట్ ద్వారా సీఎం మార్గదర్శకాలను వీక్షించారు. గూడూరు మండలంలోని వివిధ గ్రామాల రైతులు అధిక సంఖ్యలో పాల్గొని సీఎంకు, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్కకు కృతజ్ఞతలు తెలిపారు. గూడూరు పీఏసీఎస్ చైర్మన్ చల్ల లింగారెడ్డి, నెక్కొండ వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ వైస్ చైర్మన్ నరేష్ రెడ్డి, తహసీల్దార్ శ్వేత, మండల వ్యవసాయ అధికారి అల్లే రాకేష్, ప్రజా ప్రతినిధులు, వ్యవసాయ విస్తరణ అధికారులు కాసర్ల అలేఖ్యరెడ్డి, మోడెం పున్నంచందర్, గట్టు అన్వేష్, జాటోత్ విజేందర్ గట్టు వైజయంతి తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

గార్ల : తెలంగాణ ప్రభుత్వం మొదటి విడతలో 1838 మంది రైతులకు చెందిన లక్ష రూపాయల రుణాల మాఫీ నిధులు బ్యాంకు ఖాతాలో జమ అయినట్లు మండల వ్యవసాయ అధికారి కె. రామారావు తెలిపారు. గురువారం ప్రభుత్వ ఆదేశాల మేరకు మండల వ్యవసాయశాఖ అధ్వర్యంలో రుణాల మాఫీ సంబరాలను ఘనంగా నిర్వహించారు. స్థానిక నెహ్రూ సెంటర్ నుండి ప్రదర్శన గా బయలుదేరి స్థానిక రైతు వేదిక వద్దకు చేరుకుని సీఎం రేవంత్ రెడ్డి రైతు రుణ మాఫీ నిధులు విడుదల కార్యక్రమాన్ని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రారంభించారు. రైతులు,ప్రజాప్రతినిధులు పాల్గొని వీక్షించారు. పీఏసీఎస్ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, మాజీ జెడ్పీటీసీ జాటోత్ ఝాన్సీలక్ష్మీబాయి, మాజీ ఎంపీపీ బట్టు నాగరాజు, తహసీల్దార్ రవీందర్, ఎస్సై జీనత్‌కుమార్, విద్యుత్ ఎఈ మహేందర్ బాబు, ఏఈఓలు మనోజ్, రాజశేఖర్,ప్రశాంత్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు ధనియాకుల రామారావు, నాయకులు, తదితరులు ఉన్నారు.

గంగారం : గంగారం మండలం రైతు వేదికలో రైతులకి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రుణమాఫీ 2024 కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లాంచనంగా ప్రారంభించడం జరిగింది. మండల రైతులు గంగారం రైతు వేదికలో వీడియో కాన్ఫరెన్స్ యూనిట్ ద్వారా వీక్షించారు. మాజీ జెడ్పీటీసీ ఈసం రమ, సహాయ వ్యవసాయ సంచాలకులు లక్ష్మి నారాయణ, తహసీల్దార్ రాము, ప్రజా ప్రతినిధులు, వ్యవసాయ విస్తరణ అధికారులు పాల్గొన్నారు

1293 మంది రైతులకు రుణమాఫీ

పెద్దవంగర : మండలంలోని చిట్యాల, వడ్డెకొత్తపల్లి, అవుతాపురం క్లస్టర్ పరిధిలోని 1293 మంది రైతులకు రుణమాఫీ చేసినట్లు మహబూబాబాద్ జిల్లా సహకార అధికారి వెంకటేశ్వర్లు, నోడల్ అధికారి స్వామి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని రైతు వేదికలో రుణమాఫీ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో తహశీల్దార్ వీరగంటి మహేందర్, ఎంపీడీవో వేణుమాధవ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్ పాల్గొని ప్రసంగించారు. ఏఈవోలు యశస్విని, ప్రవళిక, కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు రంగు మురళి గౌడ్, ప్రధాన కార్యదర్శి పోడిశెట్టి సైదులు, ఓరిగంటి సతీష్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బీసు హరికృష్ణ గౌడ్, జిల్లా సంయుక్త కార్యదర్శి ముత్యాల పూర్ణచందర్, సీనియర్ నాయకులు ముత్తినేని శ్రీనివాస్, ఎంపీఓ సత్యనారాయణ, ఆర్ఐ భూక్యా లష్కర్ తదితరులు పాల్గొన్నారు.

నెల్లికుదురు : రైతులకు రెండు లక్షల రూపాయల లోపు రుణమాఫీ సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించడం పట్ల గ్రామాల్లో రైతులు హర్ష వ్యక్తం చేశారు. బుధవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో అధికారులు ప్రజా ప్రతినిధులు రైతులు కలిసి సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగాన్ని వీక్షించారు. వ్యవసాయ శాఖ అధికారులు, తదితర అధికారులు పార్టీ శ్రేణులు, రైతులు పాల్గొన్నారు.

తులారం ప్రాజెక్టు సాగునీరు విడుదల

ఎమ్మెల్యే కోరం కనకయ్య



నవతెలంగాణ-బయ్యారం

మండల పరిధిలోని గౌరారం గ్రామ పంచాయతీలోని వినోభానగర్ గ్రామంలోని తులారం ప్రాజెక్టు సాగునీరును గురువారం సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ప్రాజెక్టు అలుగు కాలువకు పూడిక తీయించి సాగునీటిని విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గౌరారం, వినోభానగర్, కోడిపుంజులతండా, బాలాజీ పేట ప్రాంత నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

గౌరారం గ్రామ పంచాయితీ పరిధిలోని వినోభానగర్ దగ్గర గల తులారం ప్రాజెక్టు కాల్వల ద్వారా నీటి విడుదల కార్యక్రమంను ఎమ్మెల్యే కోరం కనకయ్య ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోరం కనకయ్య, సొసైటి చైర్మన్ మూల మధుకర్ రెడ్డిను కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి భూక్యా ప్రవీణ్ నాయక్, మాజీ వైస్ ఎంపీపీ వేల్పుల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు తాడబోయినా ప్రభాకర్ యాదవ్, కందుకూరి ప్రదీప్, భూక్యా రమేష్, వట్టం సాంబశివ రావు, ఉపేందర్, బాదావత్ మామోజి తదితరులు పాల్గొన్నారు.

'అమ్మ మాట-అంగన్‌వాడీ బాట'

నవతెలంగాణ-గార్ల

మండల కేంద్రంలో దంపకం బజార్‌లో అమ్మ మాట-అంగన్‌వాబా బాట అనే కార్యక్రమాన్ని అంగనవాడీ టీచర్‌ల అధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. తెలంగాణ ప్రభుత్వం అంగనవాడీ కేంద్రాలలో పూర్వ ప్రాథమిక విద్యను అమలు చేయడానికి బాడి బాట ను నిర్వహిస్తుందని అంగనవాడీ టీచర్‌లు చెప్పారు. ఈ సందర్భంగా రెండున్నర సంవత్సరాల చిన్నారుల ఇండ్లను సందర్శించారు. ఈ కార్యక్రమంలో భాగంగా అంగనవాడీ కేంద్రాలలో చిన్నారులకు అందిస్తున్న పూర్వ ప్రాథమిక విద్య అంశాలు, యాక్టివిటీస్ గురించి చిన్నారుల తల్లిదండ్రులకు వివరించారు. 5 సంవత్సరాలు నిండిన చిన్నారులకు ప్రి స్కూల్ సర్టిఫికెట్ జారీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగనవాడీటీచర్‌లు పద్మ, సుజాత, సరిత, కృష్ణకుమారి, శ్రీలక్ష్మి, పద్మ రోజా, తదితరులు ఉన్నారు.

అక్రమ రిజిస్ట్రేషన్ రద్దు చేయాలి

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

కేసముద్రం మండలంలోని కేసముద్రం విలేజ్ గ్రామానికి చెందిన స్వాతంత్ర్య సమరయోధుడు మరిపెల్లి రాజయ్య స్తూపం సమీపంలోని ఆర్అండ్‌బి రోడ్డు వెంట ఉన్న స్థలాన్ని మేకల సురేష్ అనే వ్యక్తి అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్నాడని, దానిని రద్దు చేయాలని కేసముద్రం విలేజ్ గ్రామానికి చెందిన మరిపెల్లి మొగిలి గురువారం కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. తన తండ్రి స్వతంత్ర సమరయోధుడు అని, తన తండ్రి గుర్తుగా స్తూపాన్ని ఏర్పాటు చేసుకున్నామన్నారు. దానికి సంబంధించిన స్తూపంను కూలగొడతామంటూ బెదిరిస్తున్నారని అన్నారు. స్తూపం పక్కన ఉన్న స్థలం రిజిస్ట్రేషన్ చేయించుకున్న వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

అధికారుల కౌన్సిలింగ్...

తల్లి పోషణకు కుమారుల అంగీకారం



నవతెలంగాణ-గార్ల

మండల కేంద్రంలోని జెండా బజార్‌కు చెందిన గాడిపల్లి నర్సమ్మ అనే వృద్ధురాలు తమ కుమారులు ఆస్తిని తీసుకుని రోడ్డుపై వదిలేశారని పత్రికలలో వచ్చిన కథనాలతో జిల్లా కలెక్టర్ అద్వైత్వకుమార్‌సింగ్ స్పందించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నర్సమ్మ ముగ్గురు కుమారులకు గురువారం తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రవీందర్, ఎస్సై జీనత్ కుమార్ కౌన్సిలింగ్ నిర్వహించారు. అనంతరం వృద్ధురాలు నర్సమ్మను పెద్ద కుమారుడు గాడేపల్లి శ్రీనివాస్,చిన్న కుమారుడు గాడేపల్లి కృష్ణ తల్లి పోషణ బాధ్యతలు చూసుకుంటామని అధికారులకు హామీ ఇచ్చారు. భవిష్యత్తులో ఇలాంటి సమస్య ఉత్పన్నం కాకుండా తల్లి బాధ్యతలు చూసుకోవాలని కుమారులకు అధికారులు తెలియజేశారు. వృద్ధురాలు ఆవేదన పట్ల స్పందించిన జిల్లా కలెక్టర్ అద్వైత్వ కుమార్‌సింగ్‌కు,గార్ల-బయ్యారం సిఐ రవికుమార్‌కు, మండల అధికారులకు, సమస్య పరిష్కారానికి కృషి చేసిన సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్‌కు, యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు షేక్ యాకుబ్ పాషాకు, మండల యూత్ నాయకులు బాబులాల్‌కు, మీడియాకు పలువురు అభినందనలు తెలిపారు.

జిల్లా మహాసభలకు తరలిన సీపీఐ శ్రేణుల

నవతెలంగాణ-తొర్రూర్

తొర్రూరు మండల కేంద్రం నుండి సీపీఐ మండల కమిటీ, కౌన్సిల్ మెంబర్స్ గురువారం కురవి మండల కేంద్రంలో జరుగుతున్న జిల్లా నిర్మాణ కౌన్సిల్ సమావేశానికి తరలివెళ్లారు. ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులు తమ్మెర విశ్వేశ్వరరావు మాట్లాడారు. కురవి మండల కేంద్రంలో జరుగుతున్న జిల్లా నిర్మాణ కౌన్సిల్ సమావేశానికి తొర్రూరు పట్టణ కేంద్రం నుండి దాదాపు 20 మంది హాజరుకానున్నారని తెలిపారు. రానున్న రోజుల్లో రాజకీయ, ప్రజా కార్మిక సమస్యల పైన పోరాటాలకై సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. స్థానిక సంస్థలలో సీపీఐ శ్రేణులకు దిశా నిర్దేశం చేస్తారని అన్నారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బిక్షపతి, సిపిఐ మండల కార్యదర్శి బందు మహేందర్, సహాయ కార్యదర్శి కిరణ్ కుమార్, మాజీ సర్పంచ్ మామిళ్ళపల్లి రమేష్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు గణపురం లక్ష్మణ్, డిహెచ్పిఎస్ జిల్లా అధ్యక్షులు గూడెం ఎల్లయ్య, ఏఐటీయూసీ వెలిశాల ప్రభాకర్, నాయకులు ఏఐవైఎఫ్ నాయకులు యాకాంతం, సీనియర్ నాయకులు పబ్బూజ్ బ్రహ్మాచారి, మంగళపల్లి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



బీసీ కుల గణన చేపట్టాలి

-బీసీ సంక్షేమ సంఘం

జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

బీసీలు దూరం కావడం కారణంగానే గత ఎంపీ ఎన్నికల్లో బీజేపీకి మెజార్టీ తగ్గిందని ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కళ్ళు తెరిచి బీసీ కుల గణన చేపట్టాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. హన్మకొండ హంటర్ రోడ్ లోని సత్యం కన్వెన్షన్ హాల్‌లో గురువారం ఉమ్మడి వరంగల్ జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్‌గౌడ్ అధ్యక్షతన సమగ్ర కుల గణన యాత్ర సభ జరిగింది. జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ బీసీలు అంటే బ్రిలియంట్ క్యాస్ట్ అని.. బ్యాక్ వార్డ్ క్లాస్ కాదని తెలిపారు. మనకున్న తెలివి ప్రపంచంలో ఎవరికి లేదని, దమ్ము ధైర్యం ఉన్న కులం బీసీ అని తెల్చి చెప్పారు. బీసీలు లెక్కలు తీయమంటే ప్రభుత్వాలు బాధ ఎందుకని ప్రశ్నించారు. గత శాసనసభ ఎన్నికల ముందు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వస్తే ఆరు నెలల్లోపు కులగణన చేపడతామని చెప్పినట్లు గుర్తు చేశారు. ఇచ్చిన మాట విధంగా బీసీ కులగణన చేపట్టి సీఎం రేవంత్ రెడ్డి స్థానిక సంస్థలు ఎన్నికలు నిర్వహించాలని జాజుల శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు. లేనియెడల రెండున్నర కోట్ల బీసీ సమాజం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపైన పోరాటం చేస్తామని హెచ్చరించారు. బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బైరి రవి కృష్ణ మాట్లాడుతూ కులగణన చేపట్టే వరకు జాజుల శ్రీనివాస్ గౌడ్ వెంట నడుస్తామని స్పష్టము చేశారు. తక్షణమే కాంగ్రెస్ సర్కార్ కులగనన ప్రాసెస్ మొదలు పెట్టాలని కోరారు. లేనియెడల బీఆర్ఎస్, బీజేపీ పార్టీలకు పట్టిన గతే కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పడానికి బీసీలు సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్, బీసీ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు కనకాల శ్యామ్ కుర్మా, బీసీ విద్యార్థి సంఘం కేంద్ర కమటి అధ్యక్షులు విక్రమ్ గౌడ్, బీసీ మహిళ సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు మణి మంజరి, బీసీ కులాల జేఏసీ రాష్ట్ర నాయకులు కుందారపు గణేష్ చారి, బాలగాని బాలరాజ్ గౌడ్, సగర శేఖర్, ఎలకట్టి విజయ్ కుమార్, బోనగాని యాదగిరి గౌడ్, జనగాని శ్రీనివాస్, వరంగల్ ఉమ్మడి జిల్లా బీసీ సంఘము నాయకులు దాడి మల్లయ్య యాదవ్, బచ్చు ఆనందం, డా. చిర్ర రాజు గౌడ్, తాళ్లపెల్లి సురేష్, కాసగోని అశోక్ గౌడ్, అరెగంటి నాగరాజు, యాకయ్య, శోభరాణి, పద్మజ, పంజల మధు, మారగోని రవి, కోలా ప్రతాప్ గౌడ్, తంగళపెల్లి రమేష్ పాల్గొన్నారు



గత రుణాలను కూడా మాఫీ చేయాలి

సీపీఐ ఆధ్వర్యంలోకలెక్టరేట్ ముందు ధర్నా

నవతెలంగాణ-ములుగు

గత ప్రభుత్వంలో మిగిలిన ఋణాలను కూడా మాఫీ చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి తోట మల్లికార్జునరావు డిమాండ్ చేశారు. గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిర్వహించిన ధర్నాలో సీపీఐ జిల్లా కార్యదర్శి తోట మల్లిఖార్జునరావు, జిల్లా సహాయ కార్యదర్శి జంపాల రవీందర్‌లు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించిన అన్ని కార్యక్రమాలు అమలు చేయాలని, ఋణాల మాఫీ విషయంలో కటాఫ్ తేదీ సరైనది కాదన్నారు. గత ప్రభుత్వంలో మిగిలిన ఋణాలను కూడా మాఫీ చేస్తామని ఎన్నికల ముందు చెప్పారన్నారు. రీ షెడ్యూల్ ఋణాలకు మాఫీ వర్తింప చేయాలని,2024 డిసెంబర్‌ను కటాఫ్‌గా ప్రకటించాలన్నారు. ఎలాగైనా ఋణమాఫీ రైతులను తగ్గించాలని చూడకూడదన్నారు. పహనీ నకల్ ద్వారా పొందిన ఋణాలను కూడా మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. ములుగు మండలంలోని బొగ్గులవాగు పై డ్యామ్ నిర్మించాలని, వృద్ధులు, వికలాంగులకు, వితంతువులకు, పెంచిన ఫించన్లు అందించాలని కోరారు. సొంత స్థలాలునున్న వారికి గృహ నిర్మాణం కోసం రూ.5లక్షలు వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగ సమస్యలు పరిష్కరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి జంపాల రవీందర్, జిల్లా సమితి సభ్యులు జక్కుల అయిలయ్య, ఇంజం కొమురయ్య, అమ్జద్ పాషా, బండి నర్సయ్య, గుంజె శ్రీనివాస్, గణేష్, మాతంగి శ్యాంసుందర్, బోడ రమేష్, మామిడి నటరాజ్, కొయ్యడ లక్ష్మి, సదయ్య పరంసింగ్, రాజన్న, సమ్మయ్య పాల్గొన్నారు.



రైతు సంక్షేమంలో దేశానికి ఆదర్శంగా తెలంగాణ రాష్ట్రం

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

రైతు రుణమాఫీ మొదటి విడత నిధుల విడుదల కార్యక్రమంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్న జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్

నవతెలంగాణ-ములుగు

రైతు సంక్షేమంలో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. గురువారం రాష్ట్ర ముఖ్యమంత్రి రాష్ట్ర సచివాలయం నుంచి శాసన మండలి చైర్మన్, శాసనసభ స్పీకర్, డిప్యూటీ సీఎం, వ్యవసాయ శాఖ మంత్రి, ఇతర మంత్రి వర్యులు, రాష్ట్ర ఉన్నతాధికారులతో కలిసి రైతు రుణమాఫీ మొదటి విడత నిధుల విడుదల కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్. ములుగు జిల్లా కేంద్రం లో గల రైతు వేదిక నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు. రైతు రుణమాఫీ సందర్భంగా రాష్ట్రంలోని పలు రైతుల నుంచి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఫీడ్‌బ్యాక్ స్వీకరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి మాట్లాడుతూ, తాము అధికారంలోకి వచ్చిన 8నెలల లోపు 2లక్షల రూపాయలను ఏకకాలంలో రుణమాఫీ చేస్తున్నామని అన్నారు. మొదటి విడతగా లక్ష రూపాయల వరకు రుణాలు ఉన్న రైతులకు రుణమాఫీ చేస్తున్నామని, రెండవ విడతలో లక్షన్నర వరకు, మూడవ విడతలో రెండు లక్షల వరకు రుణమాఫీ ప్రక్రియ పూర్తి చేస్తామని సీఎం తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయ భూమి ఉండి రుణం తీసుకున్న ప్రతి రైతుకు రుణమాఫీ పథకం వర్తింపజేస్తామని, రేషన్ కార్డు రుణమాఫీ పథకానికి ప్రామాణికం కాదని, 12 డిసెంబర్ 2018 నుంచి 9 డిసెంబర్ 2023 వరకు రైతులు నూతనంగా తీసుకున్న రుణాలు, రెన్యువల్స్ ను అసలు వడ్డీ కలిపి ప్రతి రైతు కుటుంబానికి 2లక్షల వరకు రుణమాఫీ వర్తింప చేస్తామని సీఎం పేర్కొన్నారు. అనంతరం రుణమాఫీ నిధుల విడుదల కార్యక్రమం సందర్భంగా రైతు వేదికలో రైతులతో జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్. మాట్లాడుతూ జిల్లాలోని 9 మండలాల రైతుల సౌకర్యార్థం రుణమాఫీ పై ఫిర్యాదుల పరిష్కారానికి మండలల్లో గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేయడం జరిగిందని మండల ల్లో ఏర్పాటు చేసిన గ్రీవెన్స్ సెల్ ను సంప్రదించి సమస్యలు నివత్తి చేసుకోవాలని కలెక్టర్ కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి విజయ చందర్, ఎపి జి వి బి బ్రాంచి మేనేజర్ రమేశ్ కుమార్, వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

సోషల్ వెల్ఫేర్ డీసీఓను కలిసిన స్వేరో నాయకులు

నవతెలంగాణ-పర్వతగిరి



మండల కేంద్రంలోని సోషల్ వెల్ఫేర్ పాఠశాలకు నూతన బాధ్యతలు చేపట్టిన డీసీఓ, ప్రిన్సిపల్ అపర్ణను గురువారం స్వేరోస్ నాయకులు శాలువాతో సత్కరించి పుస్తకం బహుకరించి స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్‌తో విద్యార్థుల ప్రగతి, పాఠశాల, కళాశాల అభివద్ధికి సంబంధించిన అంశాలను చర్చించారు. రాష్ట్రస్థాయిలో పర్వతగిరి సోషల్ వెల్ఫేర్‌కు అన్ని విధాలుగా మంచిపేరు తీసుకువచ్చేలా కషి చేయా లని ఆకాంక్షిస్తున్నామని ప్రిన్సిపల్‌కు తెలిపారు. కార్యక్రమంలో యువ జాతీయ పురస్కార అవార్డు గ్రహీత జక్కి శ్రీకాంత్ స్వేరోస్ జోనల్ కమిటీ మెంబర్ జగిలి యాకయ్య, వరంగల్ జిల్లా సెక్రటరీ గారే జయరాజ్ నాయకులు ఆనంద్, చందు పాల్గొన్నారు.

రైతును రాజు చేయడమే కాంగ్రెస్ లక్ష్యం

రైతులకు రుణమాఫీ గొప్ప నిర్ణయం

నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

నవతెలంగాణ-చెన్నారావుపేట



కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రజలకు ఇచ్చిన హామీల విషయంలో ఎంత బడ్జెట్ అయినా మాట తప్పం మడమ తిప్పమని నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని రైతువేదికలో ఏర్పాటుచేసిన వీడియో కాన్ఫరెన్స్‌ను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో రైతులకు రూ 2 లక్షల రుణమాఫీని ప్రకటించి వీధి విధానాలను ప్రకటించడంపై హర్షం వ్యక్తం చేశారు. నర్సంపేట నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో 124 62 మంది రైతులకు 67 కోట్ల రూపాయలు రుణమాఫీ చేసిందని అన్నారు.రేషన్ కార్డు ప్రమాణాళిక చేసుకొని చేయడం గతంలో ఏ ప్రభుత్వంలో కూడా చేయలేదన్నారు. గతంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రైతులకు రుణమాఫీ చేశారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోనే మళ్లీ రైతులకు రుణమాఫీ చేసిందన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన మాటకు కట్టుబడిందని పేర్కొన్నారు. త్వరలోనే జాబ్ కార్డు క్యాలెండర్ విడుదల చేస్తామని సీఎం ప్రకటించినట్లు తెలిపారు. ఈ విషయం ప్రతిపక్ష నాయకులు కేటీఆర్, హరీష్‌రావులకు మింగుడు పడడం లేదని అన్నారు. నిరుద్యోగులను కడుపులో పెట్టుకొని చూసుకుంటామని గత ప్రభుత్వం ఒకరికైనా ఉద్యోగం ఇచ్చిందని ప్రశ్నించారు. రాష్ట్రం కోసం అమరులైన కుటుంబాల్లో ఒకరికైనా ఉద్యోగం ఇచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ప్రజల కోసం పనిచేయాలని సోనియా గాంధీ సూచించిన విధంగా ఇంద్రమ్మ రాజ్యాన్ని ముందుకు తీసుకుపోతున్నామని 6గ్యారంటీలు అమలవుతుందని అన్నారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ పాలయి శ్రీనివాస్, డివిజన్ వ్యవసాయ అధికారి నగేష్, మండల స్పెషల్ ఆఫీసర్ బాలకష్ణ, ఎంపీడీవో దయాకర్, ఎస్బిహెచ్ మేనేజర్ మోహన్‌కాంత్, ఏఈ జోగనందు, పీసీసీ సభ్యులు రెండో రాంనాథ్, జిల్లా అధికార ప్రతినిధి రవీంద్రరావు, జిల్లా కార్యదర్శి వెంకట్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు భూక్య గోపాల్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

పర్వతగిరి : రైతులకు లక్ష రూపాయల వరకు మొదటి విడత రుణమాఫీ చేసిన సందర్భంగా పర్వతగిరి మండల వ్యాప్తంగా ఆయా గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు సంబురాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా మండలంలోని చింత నెక్కొండలో గ్రామ పార్టీ అధ్యక్షుడు ఓరుగంటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. మండలంలోని అన్నారం షరీఫ్, రావూరులో ర్యాలీలు నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు గురువారావు, రాంచందర్‌రావు, దబ్బేట నర్సయ్య, డీలర్ శంకర్, గాడుదుల రమేష్, గొడుగు రమేష్, బంటు, బండి సతీష్ తదితరులు పాల్గొన్నారు. వర్ధన్నపేట మండలంలోని కట్ర్యాల గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతు రుణమాఫీ చేసిన నేపథ్యంలో మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అనిమిరెడ్డి కష్ణారెడ్డి ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క, ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ కమ్మగోని ప్రభాకర్ గౌడ్,ఎస్సీ సెల్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు నరుకుడు వెంకటయ్య పాల్గొన్నారు.

నెక్కొండ : ప్రభుత్వం రైతు రుణమాఫీ చేయడంతో రైతుల కళ్లల్లో సంతోషం, హర్షతికేతాలు వ్యక్తం అవుతున్నాయని నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్‌రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బక్కి అశోక్ అన్నారు. నెక్కొండ రైతు వేదికలో ప్రభుత్వం ప్రకటించిన మాదిరిగా రైతులతో ఏర్పాటు చేసిన రుణమాఫీ నిధుల విడుదల ప్రారంభ కార్యక్రమంలో ఏవో నాగరాజు, ఏఈఓలు రైతులతో కలిసి నెక్కొండ మండల ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.అనంతరం బక్కి అశోక్ అధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేసి సంబురాలు జరుపుకున్నారు. కార్యక్రమయంలో మార్కెట్ చైర్మన్ రావుల హరీష్‌రెడ్డి, మండల పట్టణ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, ఎస్టి సెల్ జిల్లా ఉపాధ్యక్షులు లావుడ్య తిరుమల్, సూరిపల్లి సొసైటీ చెర్మెన్ గంట దామోదర్ రెడ్డి, రామాలయ కమిటీ చైర్మన్ కోమ్మరెడ్డి సుధాకర్‌రెడ్డి, అంజనేయ దేవాలయం చేర్మెన్ బెజ్జంకి వేంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

నల్లబెల్లి : మండల కేంద్రంలోని రైతు వేదికలో పిఎసిఎస్ డైరెక్టర్ చట్టపల్లి మురళీధర్ రావు, ఏవో పరమేశ్వర్ ఆధ్వర్యంలో నిర్వహించి రైతులకు రుణమాఫీ ప్రక్రియ గురించి వివరించారు. అనంతరం రైతు వేదికలో ప్రత్యక్ష ప్రసారాన్ని చూస్తూ రుణమాఫీ పొందిన రైతులు, పార్టీ కార్యకర్తలు, కాంగ్రెస్ జెండాలు పట్టుకుని సంబరాలను నిర్వహించి బాణాసంచా కాలుస్తూ మిఠాయిలను పంచారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ఇబ్బందులు తలెత్తకుండా రుణ మాఫీ ప్రక్రియ పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్

ఇబ్బందులు ఉంటే గ్రీవెన్స్ పోర్టల్ ద్వార పరిష్కారానికి చర్యలు

నవతెలంగాణ-ములుగు



రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా రైతు ఋణ మాఫీ ప్రక్రియ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్. సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రైతు రుణమాఫీ ప్రక్రియపై అవగాహన, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వ్యవసాయ శాఖ అధికారులు, పీఎస్‌సీఎస్ సొసైటీ ఛైర్మెన్లు, సీఈవోలు, బ్యాంకర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 12,906 మంది రైతులకు రైతు రుణమాఫీ జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం అర్హత కలిగిన ప్రతి రైతు కుటుంబానికి రెండు లక్షల రూపాయల రుణమాఫీ జరుగుతుందని ఆయన తెలిపారు. మొదటి విడత రుణమాఫీలో భాగంగా ఒక లక్ష రూపాయలు లోపు బకాయిలు ఉన్న రైతుల ఖాతాలలో డబ్బు జమ అవుతుందని తెలిపారు. రెండో విడత ఈ నెల 31నుండి ప్రారంభమవుతుందన్నారు. బ్యాంకర్లు రైతులను ఇబ్బందులకు గురి చేయకుండా రుణమాఫీ ప్రక్రియ కొనసాగించాలని సూచించారు. రైతుల పట్టాదారు పాసుపుస్తకాలు, ఆధార్ నంబర్, బ్యాంక్ వివరాలు తెలుసుకోవాలని పేర్కొన్నారు. రైతులకు ఇచ్చిన రుణ వివరాలు, రుణమాఫీ జరిగిన తరవాత మిగిలిన రైతుల వివరాలు కూడా సేకరించాలని, ఋణ మాఫీ వచ్చిన వారి వివరాలు, రాని వారి వివరాలు పక్కగా ఉండాలన్నారు. బ్యాంకులలో ప్రత్యేక సమయం, ప్రత్యేక కౌంటర్‌లను ఏర్పాటు చేసి రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. రైతు ఋణ మాఫీ ప్రారంభోత్సవ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు, బ్యాంకర్లు పాల్గొనాలని సూచించారు. బకాయిలు ఉన్న ప్రతి రైతు కుటుంబానికి రెండులక్షల రూపాయల రుణమాఫీ జరుగుతుందని, రైతులు రుణమాఫీకి దరఖాస్తు చేసేప్పుడు తప్పకుండా పట్టాదారు పాసుపుస్తకాలు, బ్యాంక్‌పాసు పుస్తకాల జిరాక్స్ కాపీలను జతపరచాలని ఆయన పేర్కొన్నారు.

2023 డిసెంబర్ 09వ తేదీ వరకు బ్యాంకుల్లో పంట ఋణాలు తీసుకుని ఇప్పటి వరకు తిరిగి చెల్లించని రైతులకు ఋణ మాఫీ ఉంటుందని తెలిపారు.గ్రామ, మండల, జిల్లా స్థాయిలో ఋణ మాఫీకి సంబంధించి అర్హుల యొక్క జాబితా వ్యవసాయ శాఖ ద్వారా బ్యాంకులకు తెలియపరచడం జరుగుతుందన్నారు. రుణమాఫీలో సమస్యలు ఉంటే పరిష్కరించేందుకు రాష్ట్ర స్థాయిలో గ్రీవెన్స్ పోర్టల్ ఏర్పాటు చేయడం జరిగిందని, రైతులకు ఇబ్బందులు తలెత్తితే గ్రీవెన్స్ పోర్టల్ లో సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులు నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలోని 9మండలాల రైతుల సౌకర్యార్థం రుణమాఫీపై ఫిర్యాదుల పరిష్కారానికి మండలల్లో గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేయడం జరిగిందని, మండల ల్లో ఏర్పాటు చేసిన గ్రీవెన్స్ సెల్ ను సంప్రదించి సమస్యలు నివత్తి చేసుకోవాలని కలెక్టర్ కోరారు.కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి విజయ చందర్, లీడ్ బ్యాంక్ అధికారి డిసిఓ సర్దార్ సింగ్, పిఎఎస్ వ్యవసాయ శాఖ అధికారులు, పిఎస్ సీఎస్ సొసైటీ ఛైర్మెన్లు, బ్యాంక్ బ్రాంచి మేనేజర్లు తదితరులు పాల్గొన్నారు.

వరద ముంపు ప్రాంతంలో పోలీసులు జాగ్రత్తలు తీసుకోవాలి

నెలవారీ నేరసమీక్షా సమావేశాన్ని నిర్వహించిన జిల్లా ఎస్పీ

వర్షకాలం వరద ముప్పును సమర్థవంతంగా ఎదుర్కోవడానికి ఏర్పాట్లపై పునః సమీక్ష

విపత్తు బందాలను ముంపు ప్రాంతాలలో కేటాయింపు

పెండింగ్ కేసులను వెంటనే పరిష్కరించాలి

నేర పరిశోధనలలో సీసీటీవీ ల పాత్ర కీలకం

జిల్లా ఎస్పి డాక్టర్ శబరిష్

నవతెలంగాణ-ములుగు



విపత్తు బందాలను ముంపు ప్రాంతాలలో కేటాయింపు, పెండింగ్ కేసులను వెంటనే పరిష్కరించాలని, నేర పరిశోధనలలో సీసీటీవీల పాత్ర కీలకమని, అన్ని ప్రధాన కూడల్ల వద్ద అమర్చండనీ,జిల్లా ఎస్పి డాక్టర్ శబరిష్ తెలిపారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పి డాక్టర్ షబరిష్ జిల్లా పోలీస్ అధికారులతో గురువారం నెలవారి నేర సమావేశాన్ని నిర్వహించారు. పోలీస్ స్టేషన్ల వారీగా ఆయా పోలీస్ స్టేషన్లో చాలాకాలంగా పెండింగ్లో ఉన్న కేసుల వివరాలను ఎస్పీ పరిశీలించి దానికి గల కారణాలను కులంకుషంగా చర్చించి మార్గదర్శకాలను జారీ చేశారు. ప్రస్తుత వర్షాకాలంలో ములుగు జిల్లాకు వరద ముప్పు పొంచి ఉన్నందున గత అనుభవాల దష్ట్యా ప్రజల క్షేమం కోసం పోలీస్ శాఖ తరపున తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు.ఈ సమావేశంలో ముఖ్యంగా సీసీ కెమెరాల అమర్చడం పై చర్చించారు. ప్రజలు గ్రామ పెద్దల సహకారంతో ఆయా మండలాల అన్ని ప్రధాన కూడళ్ల వద్ద సీసీ కెమెరాలు అమర్చాలని నేర పరిశోధన నేర నియంత్రణలో సీసీ కెమెరాల పాత్ర చాలా కీలకమన్నారు. అనంతరం ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో గల గ్రామాల పంట పొలాలలో అడవులలో అక్రమంగా విద్యుత్ తీగలు అమరుస్తున్న వ్యక్తులపై కఠినంగా వ్యవహరించాలని అనుమానితులను వెంటనే బైండ్ ఓవర్ చేయవలసిందిగా ఆదేశించారు. ఎస్పీ జిల్లా పోలీసు అధికారులతో మాట్లాడుతూ వర్షాల దష్ట్యా చెట్లు కరెంటు వైర్‌లు రోడ్లపై కూలే ప్రమాదం ఉన్నందున అప్రమత్తంగా ఉండాలని ప్రజల ప్రాణాలకు ముప్పు లేకుండా చూడాలని పోలీస్ స్టేషన్ పరిధిలో గల వాగుల పరిస్థితిని ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ఆకస్మిక వరదలు సంభవిస్తే ప్రజలను సురక్షిత లేదా పునరావాస కేంద్రాలకు తరలించేలాగునా అన్ని ఏర్పాట్లను చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఓఎస్డి ములుగు గితే మహేష్ బాబాసాహెబ్ ఐ పి ఎస్ గారు, ఏ ఎస్పి శివమ్ ఉపాధ్యాయ ఐపిఎస్ అదనపు ఎస్పి సదానందం డీఎస్పీ ములుగు రవీందర్ డిఎస్పి డిసిఆర్బి రాములు స్పెషల్ బ్రాంచ్ సబ్ ఇన్స్పెక్టర్ చల్ల రాజు సీఐ ములుగు శంకర్ సిఐ ఎటూర్ నాగారం శ్రీనివాస్ , సిఐ వెంకటాపురం కుమార్ ఎస్సై ములుగు వెంకటేశ్వర్లు ఎస్సై వెంకటాపూర్ సతీష్ ఎస్సై పస్రా కమలాకర్ ఎస్ఐ తాడ్వాయి శ్రీకాంత్ రెడ్డి ఎస్ఐ ఎటూర్ నాగారం తాజుద్దీన్ ఎస్ఐ ఎస్ఐ కన్నాయిగూడెం వెంకటేష్ ఎస్ ఐ పేరూరు కష్ణ ప్రసాద్‌లు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

నవతెలంగాణ-పర్వతగిరి



సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని వర్ధన్నపేట పురపాలక కేంద్రంలోని ఫిరంగిగడ్డ వద్ద రాయపర్తి పీహెచ్‌సీ ఆధ్వర్యంలో గురువారం ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో వైద్య సిబ్బంది మౌనిక ఎంఎల్‌హెచ్ పి సువర్ణ, ఎంపీహెచ్‌వీ పాల్గొని రోగులకు చికిత్స చేశారు. అనంతరం వారు రోగులకు పలు ఆరోగ్య సూచనలు చేశారు. వర్షాకాలంలో పలు జాగ్రత్తలు తీసుకోవాలని సీజనల్ వ్యాధుల పట్ల అశ్రద్ధ వహించకుండా ఆసుపత్రికి వెళ్లి చికిత్స చేసుకోవాలని అవగాహన కల్పించారు.పట్టణంలోని ప్రజలు ఇలాంటి సదవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ఏఎన్‌ఎం మంజుల, ఆశ వర్కర్లు కళ్యాణి, రమ, మంగమ్మతో పాటు తదితర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



పడకేసిన పారిశుధ్యం

పట్టించుకుని అధికార యంత్రాంగం

ఆందోళనలో ప్రజలు

నవతెలంగాణ-చెన్నారావుపేట

ప్రత్యేక అధికారుల పాలనలో గ్రామాల్లో పరిశుధ్యం పేరుకుపోయి అధికారులకు దర్శనమిస్తున్నా నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని వివిధ గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండల పరిధిలోని లింగాపురం ఎస్సీ కాలనీలో నాలుగు నెలలు నుంచి ఏ ఒక్క అధికారి కూడా కాలనీ వైపు కన్నెత్తి చూడకపోవడంతో డ్రైనేజీలు పూర్తిగా కూడుకుపోయాయి. అసలే వర్షాకాలం ఎక్కడి నీరు అక్కడనే నిలిచిపోవడంతో దోమలు చేరి కాలనీవాసులు విష జ్వరాలకు గురికావాల్సిన పరిస్థితి నెలకొందని కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికి గ్రామంలో వీధి దీపాలు వెలగక, రెండు రోజులకు ఒకసారి వచ్చే మిషన్ భగీరథ వాటర్‌తో కాలం వెళ్లదీస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సీ కాలనీ సమీపంలో చెరువు పొలాలకు, వెళ్లే దారిలో మురుగు కాలువలు పూడిపోయి ఎక్కడికక్కడే మురుగునీరు నిలిచి చెత్తాచెదారంతో దుర్గంధం వెదజలుతుందన్నారు. వాతావరణంలో దోమలు, ఈగల బెడద పెరిగిపోవడంతో మలేరియా, డెంగ్యూ తదితర వ్యాధులతోపటు విష జ్వరాలు ప్రబలుతున్నాయని అన్నారు. సంబంధిత అధికారులు స్పందించి వెంటనే సమస్యలు పరిష్కరించాలని పంచాయతీ సెక్రెటరీ పలమార్లు విన్నవించిన పట్టించుకోకపోవడం హాస్యస్పదమని ఎస్సీ కాలనీవాసులు వాపోతున్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి పారిశుధ్యంపై చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.



మురికి కాలువలకు శాశ్వత పరిష్కారం చూపాలి

అడిషనల్ కలెక్టర్ శ్రీజ

నవతెలంగాణ-ఏటూరు నాగారం ఐటీడీఏ

మురికి కాల్వలకు గ్రామపంచాయతీ అధికారులు శాశ్వత పరిష్కారం చేపట్టాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ స్థానిక సంస్థల శ్రీజ తెలిపారు. గురువారం మండల కేంద్రంలోని 3వ వార్డులోని డబుల్ బెడ్ రూమ్‌లు, మురుగు కాల్వలను ఆమె పరిశీలించారు. ఏటూరునాగారం మేజర్ గ్రామ పంచాయతీ అయినప్పటికి కాల్వల్లోని నీరు బయటకు వెళ్లే పరిస్థితి లేక ఎక్కడి నీరు అక్కడే నిలిచిపోయి దుర్వాసన, దోమలు వ్యాప్తి చెందుతున్నాయి. ఈ మేరకు ఏటూరునాగారంలోని మురుగు కాల్వల నీరు బయటకు వెళ్లేందుకు 3వ వార్డులోని డబుల్‌బెడ్ రూం ఇళ్ల నుంచి గోదావరి కరకట్టకు కాల్వలు తవ్వాల్సి ఉందని అధికారులు అడిషనల్ కలెక్టర్ దష్టికి తీసుకెళ్లారు. అక్కడ ఉన్న రైతులను పిలిపించినేడు(శుక్రవారం) గ్రామ పంచాయతీలో గ్రామ సభ నిర్వహించి ప్రజలు, రైతులతో సమన్వయ పరిచి పరిష్కారం చూపాలన్నారు. కాల్వలు నిర్మించడం వరకు మాత్రమే అవుతుందని, వాటిని పూర్తిస్థాయిలో వినియోగం జరగడం లేదన్నారు. అనంతరం వన్‌జీపీ నర్సరీని పరిశీలించారు. ఎలాంటి మొక్కలు పెంచుతున్నారని, ఎన్ని ఇప్పటి వరకు పెంచారని ఆరా తీశారు. గ్రామ పంచాయతీ కార్యాలయంలో రికార్డులను ఆమె పరిశీలించారు. రికార్డులు, సిబ్బంది హాజరు రిజిష్టర్‌లను క్షుణ్ణంగాతనిఖీ చేశారు. సిబ్బంది వేతనాలు, గ్రామాల్లోని పరిష్కారంపై ఆరా తీశారు. కార్యక్రమంలో తహశీల్దార్ జగదీష్, ఎంపీడీఓ రాజ్యలక్ష్మి, ఎంపీఓ కుమార్, పంచాయతీ కార్యదర్శి రమాదేవి, జీపీ సిబ్బంది వెంకన్న, దయాకర్, లక్ష్మీనారాయణ, పాల్గొన్నారు.



వైద్య శిబిరం ఏర్పాటు

-మండల వైద్యాధికారిని డాక్టర్ జ్యోతి

నవతెలంగాణ-ఖానాపురం

మండలంలోని బుధరావుపేట, రంగాపురం, మంగళవారిపేట గ్రామాలలో గురువారం వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి పలువురివి రక్త పరీక్షలు నిర్వహించి అందుకు అనుగుణంగా మందులు పంపిణీ చేసినట్లు మండల వైద్యాధికారి డాక్టర్ జ్యోతి తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ వర్షాకాలం కావడంతో సీజనల్ వ్యాధులు ప్రభులే అవకాశం ఉన్నందున గ్రామాలలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అవసరమైన ప్రతి ఒక్కరి పరీక్షించి అందుకు అనుగుణంగా మందులు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ప్రజల అప్రమత్తంగా ఉండాలని వర్షాకాలంలో తొందరగా వ్యాపించే డెంగ్యూ చికెన్ గున్యా, ఫైలేరియా, మెదడు వాపు వ్యాధులు పట్ల అప్రమత్తంగా ఉండాలని కోరారు. నీటి నిల్వ వలన దోమలు వ్యాపించే అవకాశం ఉందని వాటిని అంతమొందించే విధంగా నిర్మూలల చర్యలు ప్రజలు చేపట్టాలని కోరారు. కార్యక్రమాలలో హెల్త్ సూపర్వైజర్ రామలింగయ్య,హెల్త్ అసిస్టెంట్ భాస్కర్, జ్యోతి, ఆశాలు జ్యోతి,భవానితో పాటు పలువురు పాల్గొన్నారు.

మాల మహానాడు జిల్లా అధ్యక్షుడిగా రామ్‌కుమార్

నవతెలంగాణ-కాశిబుగ్గ



జాతీయ మాల మహానాడు వరంగల్ జిల్లా అధ్యక్షుడిగా బొల్లం రామ్‌కుమార్ నియామితులయ్యారు. గురువారం జాతీయ మాల మహానాడు సమావేశం హంటర్‌రోడ్డులోని నందనర్ మాల కళ్యాణ వేదికలో గ్రేటర్ వరంగల్ అధ్యక్షుడు అంకేశ్వరపు రామచంద్రరావు అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్, జాతీయ ఉపాధ్యక్షుడు మన్నే బాబురావు జాతీయ కార్యదర్శి అశోద భా స్కర్‌లు బొల్లం రామ్‌కుమార్‌కు నియామక ఉత్తర్వులు అందించారు. కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు వెన్న రాజు, మేడి అంజయ్య, అశోద పురుషోత్తం, ఎలుక దేవయ్య పాల్గొన్నారు.

బీసీ కుల గణన చేపట్టాలి : జాజుల

నవతెలంగాణ-నయీంనగర్



బీసీలు దూరం కావడం కారణంగానే గత ఎంపీ ఎన్నికల్లో బిజెపికి మెజార్టీ తగ్గిందని ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కళ్ళు తెరిచి బీసీ కులగణన చేపట్టాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. హన్మకొండ హంటర్ రోడ్ లోని సత్యం కన్వెన్షన్ హాల్ లో ఈ రోజు ఉమ్మడి వరంగల్ జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ అధ్యక్షతన సమగ్ర కుల గణన యాత్ర సభ జరిగింది. జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ బీసీలు అంటే బ్రిలియంట్ క్యాస్ట్ అని.. బ్యాక్ వార్డ్ క్లాస్ కాదని తెలిపారు. మనకున్న తెలివి ప్రపంచంలో ఎవరికి లేదని, దమ్ము ధైర్యం ఉన్న కులం బీసీ అని తేల్చి చెప్పారు. బీసీలు లెక్కలు తీయమంటే ప్రభుత్వాలు బాధ ఎందుకని ప్రశ్నించారు. గత శాసనసభ ఎన్నికల ముందు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వస్తే ఆరు నెలల్లోపు కులగణన చేపడతామని చెప్పినట్లు గుర్తు చేశారు. ఇచ్చిన మాట విధంగా బీసీ కులగణన చేపట్టి సీఎం రేవంత్‌రెడ్డి స్థానిక సంస్థలు ఎన్నికలు నిర్వహించాలని జాజుల శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు. లేనియెడల రెండున్నర కోట్ల బీసీ సమాజం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పైన పోరాటం చేస్తామని హెచ్చరించారు.

బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బైరి రవి కృష్ణ మాట్లాడుతూ కులగణన చేపట్టే వరకు జాజుల శ్రీనివాస్ గౌడ్ వెంట నడుస్తామని స్పష్టం చేశారు. తక్షణమే కాంగ్రెస్ సర్కార్ కులగనన ప్రాసెస్ మొదలు పెట్టాలని కోరారు. లేనియెడల బిఆర్ఎస్, బిజెపి పార్టీలకు పట్టిన గతే కాంగ్రెస్ పడుతుందని, కాంగ్రెస్ కు బుద్ధి చెప్పడానికి బీసీలు సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్, బీసీ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు కనకాల శ్యామ్ కుర్మా బీసీ విద్యార్థి సంఘం కేంద్ర కమిటీ అధ్యక్షులు విక్రమ్ గౌడ్, బీసీ మహిళ సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు మణి మంజరి, బీసీ కులాల జేఏసీ రాష్ట్ర నాయకులు కుందారపు గణేష్ చారి, బాలగని బాలరాజ్ గౌడ్, సగర శేఖర్, ఎలకట్టి విజయ్ కుమార్, బోనగాని యాదగిరి గౌడ్, జనగాని శ్రీనివాస్, వరంగల్ ఉమ్మడి జిల్లా బీసీ సంఘము నాయకులు దాడి మల్లయ్య యాదవ్, బచ్చు ఆనందం, డా. చిర్ర రాజు గౌడ్, తాళ్లపెల్లి సురేష్, కాసగోని అశోక్ గౌడ్, అరేగంటి నాగరాజు, యాకయ్య శోభరాణి, పద్మజ, పంజల మధు, మారగోని రవి, కోలా ప్రతాప్ గౌడ్, తంగళ్ళపెల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు

కార్మిక శాఖ అధికారికి వీడ్కోలు సన్మానం

నవతెలంగాణ-పరకాల



కార్మిక శాఖ అధికారిగా రాథోడ్ రాజకుమారి విధులు ని ర్వర్తిస్తూ బదిలీలో భాగంగా వరంగల్ సర్కిల్ -1 కు వెళ్లడంతో గురువారం దళిత కార్మిక నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా వీడ్కోలు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బదిలీపై వెళ్లిన కార్మిక శాఖ అధికారి రాజకుమారి మాట్లాడుతూ 8 సంవత్సరాల సుదీర్ఘకాలంలో పరకాల కార్మిక శాఖ అధికారిగా విధులు నిర్వర్తించడం చాలా గర్వంగా ఉందని అన్నారు. కార్మికులు ఎన్నో రకాల సమస్యలతో వస్తే వారి సమస్యలే ధ్యేయంగా పనిచేయడం చాలా సంతోషంగా ఉందని, పరకాల కార్మిక నాయకులను, ప్రజలను ఎన్నటికీ మరువలేనని అన్నారు .అనంతరం దళిత కార్మిక నాయకులు మారేపల్లి సుధాకర్ మాట్లాడుతూ కార్మిక శాఖ అధికారిగా కార్మికులకు వారి కుటుంబ సభ్యులకు ప్రభుత్వం కల్పించే ప్రతి పథకాన్ని అమలు చేసే విధంగా సేవ చేయడం అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు.

అనంతరం దళిత కార్మిక నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా ఏర్పాటు చేసిన వీడ్కోలు సన్మాన కార్యక్రమంలో కార్మిక అధికారి రాజకుమార్ దంపతులను ఘనంగా శాలువాతో సన్మానించారు .ఈ కార్యక్రమంలో దళిత కార్మిక నాయకులు సాంబయ్య, మొగిలి, భాస్కర్ , దయాకర్, పవన్ ,సిఐటియు నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఇతర జిల్లాల బదిలీలను ఉపసంహరించుకోవాలి

నవతెలంగాణ-సుబేదారి

వరంగల్ మున్సిపల్ మహానగర పాలక సంస్థల్లో సపాయి కార్మికులు , జవాన్లు, లైన్‌మెన్, చైన్‌మెన్‌లు ,అటెండర్లు, ఉద్యోగ కార్మికులను ప్రభుత్వం తలపెట్టిన ఇతర జిల్లాలకు బదిలీలను ఉపసంహరించుకోవాలని తెలంగాణ మున్సిపల్ ఉద్యోగ కార్మిక సంఘం, టిఎంఆర్‌పీఎస్ అనుబంధం, ఏఐటియుసి అనుబంధం తెలంగాణ మున్సిపాలిటీ ఉద్యోగ అవుట్సోర్సింగ్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్, ఆధ్వర్యంలో హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్యకు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసి మున్సిపాలిటీ ఉద్యోగుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు బొట్ల బిక్షపతి మాదిగ, గౌరవ అధ్యక్షులు ఏల్పుల ధర్మరాజు, ఏఐటియుసి,అధ్యక్షులు వేల్పుల సారంగపాణి,మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ, కార్మికులను మరో జిల్లాకు బదిలీలు చేయాలని తీసుకున్న నిర్ణయం కార్మికులకు అనేక ఇబ్బందులకు గురి అయ్యే పరిస్థితి ఉందని వెంటనే ప్రభుత్వం ఈ నిర్ణయానికి వెనక్కి తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఉద్యోగ కార్మికుల సంఘం అధ్యక్షులు, మున్నంగి రఘు, బాబు, మద్దెల శ్రీనివాస్, ఎ.మూర్తి రాజు, మున్సిపాలి ఉద్యోగులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

నాటుసారా తరలిస్తున్న ముగ్గురి అరెస్ట్

నవతెలంగాణ-శాయంపేట

ప్రభుత్వ నిషేధిత నాటుసారా తరలిస్తున్న ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసి రెండు ద్విచక్ర వాహనాలను, 30 లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకున్నట్లు పరకాల ఎక్సైజ్ సీఐ తాతాజీ తెలిపారు. సీఐ కథనం ప్రకారం మండలంలోని సూర్యానాయక్ తండా నుండి వసంతపూర్ వైపు జర్పుల లింగా నాయక్ తన ద్విచక్ర వాహనంపై 20 లీటర్ల నాటు సారాను తరలిస్తుండగా పట్టుకొని నాటుసారాను, ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకొని అతడిని అరెస్టు చేసి కేసు నమోదు చేసినట్లు తెలిపారు. సంగెం మండలం పల్లారిగూడ నుండి గీసుకొండ మండలం ఊకల్ కు హీరో హోండా స్ప్లెండర్ పై గుగులోతు సమ్మయ్య, ధర్మాలు 10 లీటర్ల నాటుసారాను తరలిస్తుండగా నాటుసార, ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకొని వారిని అరెస్ట్ చేసి, వారిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ దాడులలో ఎక్సైజ్ ఎస్సై జ్యోతి, హెడ్ కానిస్టేబుల్ లక్ష్మణాచారి, కానిస్టేబుల్ దిలీప్, అఖిల్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

1997 మంది రైతులకు రుణమాఫీ

నవతెలంగాణ-ఆత్మకూరు

ఆత్మకూరు మండలం లోని 16 గ్రామాలలో 1997 మందికి మొదటి విడతలో రుణవిముక్తి జరిగినట్లు ఆత్మకూర్ వ్యవసాయ అధికారి యాదగిరి పేర్కొన్నారు. ఆత్మకూరు మండల వ్యాప్తంగా ఉన్న 16 గ్రామాల వారిగా వివరాలు ఆత్మకూర్ 345, బ్రాహ్మణపల్లి 79, కామారం 153 ,కొత్తగట్టు 82 ,మల్కపేట 81, అగ్రం పహాడ్ 75 , చౌళ్లపల్లి 163, పెద్దాపూర్ 179 , నీరు కుళ్ళ, 239, హౌజుబుజుర్గు 142, కటాక్షపూర్ 73, పెంచికలపేట్ 205. మొదటి విడతలో లక్ష రూపాయల వరకు 1997 మంది కి రుణ విముక్తి జరిగిందని ఆయన వెళ్ళడించారు.

మైనార్టీ అభ్యర్థుల మాక్ టెస్ట్‌కు దరఖాస్తులు ఆహ్వానం

నవతెలంగాణ-సుబేదారి

మైనారిటీ అభ్యర్థుల మాక్ టెస్ట్ కు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి మేన శ్రీను తెలిపారు. తెలంగాణ రాష్ట్ర మైనారిటీస్ స్టడీ సర్కిల్, మైనారిటీస్ సంక్షేమ శాఖ, హైదరాబాద్ వారు టిజిపిఎస్సి నిర్వహించు గ్రూప్-2 పరీక్ష కోసం దరఖాస్తు చేసుకున్న మైనార్టీ అభ్యర్థుల నుండి స్టడీ సర్కిల్ కోచింగ్ అకాడమీ, హైదరాబాద్ ద్వారా 1 ఆగస్టు ,2న జరుగు ఆన్లైన్ మాక్ టెస్టులో పాల్గొనుటకు అభ్యర్థుల నుండి జులై 30లోపు దరఖాస్తులు స్వీకరించబడునని తెలిపారు. మరిన్ని వివరములకు 7330990322 సంప్రదించాలన్నారు.

రైతువేదికలో రుణమాఫీ వీడియో కాన్ఫరెన్స్

నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని పెద్దకోడపాకరైతు వేదికలో రూ.1లక్ష రుణమాఫీ కార్యక్రమంపై గురువారం 4గంటలకు సీఎం రేవంత్‌రెడ్డి వీసీని రైతులు వీక్షించారు. రైతువేదికలో ఏవో గంగాజమున ఏర్పాటు చేసిన వీసీలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి, మాజీ సర్పంచు అబ్బు ప్రకాశ్ రెడ్డితోపాటు క్లస్టర్ గ్రామాల రైతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు మహమ్మద్ రజా, రాకేష్, శివకుమార్, అర్చన పాల్గొన్నారు.

బాలికల వసతిగృహాన్ని కొత్త బిల్డింగ్‌లోకి మార్చాలి

నవతెలంగాణ-సుబేదారి



జులైవాడ పోస్ట్‌మెట్రిక్ బాలికలవసతి గృహాన్ని అంబేద్కర్ భవన్ ముందు ఉన్న కొత్త బిల్డింగ్‌లోకి మార్చాలని గిరిజన సంఘాలు కలెక్టర్‌ని కలిసివినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఎల్‌హెచ్‌పిఎస్ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అజ్మీరా వెంకట్, జీఆర్‌పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బాణోత్ భాస్కర్ నాయక్ మాట్లాడుతూ గిరిజన సంక్షేమ శాఖ పిఎంహెచ్ బాలికల వసతి గృహం హనుమకొండ, పిఎంహెచ్ బాలికల వసతి గృహం వరంగల్ రెండుఒకే క్యాంపస్‌లో నడుస్తుండడం, రెండు హాస్టల్ భవనాల మధ్యలో కనీసం గోడ లేక పోవడంతో ఎవరు ఏ హాస్టల్ విద్యార్థిని తెలుసుకోవడం చాలా కష్టం అవుతుంది. వీటిలో దాదాపుగా 500 మంది విద్యార్థినులు ఉంటూ విద్యనభ్యసిస్తూన్నారు. విద్యార్థినులందరూ కళాశాలకు ఒకే సారి వెళ్లడానికి సిద్ధపడడంతో ఇబ్బంది పడుతున్నారు. అంబేడ్కర్ భవన్ ఎదురుగా నూతనంగా నిర్మించిన భవనంలోకి మార్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో అరుణ్, శ్రీనివాస్, భాస్కర్ నాయక్, రోహిత్, ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

రైతు రుణమాఫీ కాంగ్రెస్ ప్రభుత్వ చారిత్రాత్మక నిర్ణయం















ఆయిల్ సీడ్స్ గ్రోవెర్స్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

రైతులకు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన రెండు లక్షల రుణమాఫీ హామీలో భాగంగా గురువారం రోజున హనుమకొండ జిల్లా కాజీపేట మండలం మడికొండలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో లక్ష రూపాయల లోపు రుణమున్న రైతుల అకౌంట్లోకి డబ్బులు వేసిన సందర్భంగా రైతులతో కలిసి సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేసి రైతు రుణమాఫీ సంబరాల్లో తెలంగాణ రాష్ట్ర ఆయిల్ సీడ్స్ అండ్ ఫెడరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి, జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య, ఏడిఏ దామోదర్ రెడ్డి తదితరులు పాల్గొని రైతులతో కలిసి ముఖ్యమంత్రి, మంత్రుల ప్రసంగాలను వీక్షించారు. ఈ సందర్భంగా జంగా రాఘవరెడ్డి మాట్లాడుతూ వ్యవసాయం దండగా కాదు పండగ అని మరోసారి కాంగ్రెస్ ప్రభుత్వం రుజువు చేసిందని 2022 మే 6 వరంగల్ డిక్లేషన్ ద్వారా రాహుల్ గాంధీ రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తానని మాట ఇచ్చారు అన్నారు. గాంధీ కుటుంబం కాంగ్రెస్ ప్రభుత్వం మాట తప్పదు మడిమతిప్పదు అని ఈ సందర్భంగా తెలిపారు. రైతును రాజు చేయడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. రైతు సంక్షేమం విషయంలో ఆనాటి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి తరువాత నేటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కే ఘనత దక్కుతుందన్నారు. రైతులకు 2 లక్షల రూపాయల రుణమాఫీ చేయడం పట్ల రైతుల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా హనుమకొండ కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ జిల్లాలో 22వేల మందికి పైగా రైతులకు 145 కోట్ల రూపాయలను రుణమాఫీ జరిగిందన్నారు. రెండు, మూడో విడతల్లో మిగతా రైతులకు రుణమాఫీ జరగనుంది అన్నారు. రుణమాఫీ కి సంబంధించి బ్యాంకర్లతో కూడా సమావేశాన్ని నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఆ సమావేశంలో వ్యవసాయానికి తీసుకున్న రుణాలకు మాత్రమే రుణమాఫీ డబ్బులను బ్యాంకర్లు తీసుకోవాలని ఆదేశించినట్లు తెలిపారు. వేరే ఇతర రుణాలు తీసుకుంటే వాటి కింద రైతు రుణమాఫీ డబ్బులను తీసుకోవద్దని బ్యాంకర్లను ఆదేశించారు మండల వ్యవసాయ కార్యాలయాల్లో ఫిర్యాదుల కోసం కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు వ్యవసాయ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

పరకాల : ప్రజా రైతు శ్రేయసే ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు ఇచ్చిన మాటకు కట్టుబడి 2 లక్షల రుణమాఫీ ఒకేసారి అమలు చేసిన ఘనత దేశ చరిత్రలో సీఎం రేవంత్ రెడ్డి కే దక్కుతుందని మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి , పట్టణ అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్ లు అన్నారు. గురువారం పట్టణంలోని స్థానిక బస్టాండ్ కూడలిలో రైతులకు రెండు లక్షల రుణమాఫీ ప్రభుత్వం ప్రకటించడంతో సీఎం రేవంత్ రెడ్డి ,ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ దేశ చరిత్రలో ఏ ముఖ్యమంత్రి చేయని సాహసాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు ఇచ్చిన మాటకు కట్టుబడి రైతు రుణమాఫీ చేయడం హర్షించదగ్గ విషయమని అన్నారు. అనంతరం పట్టణంలో రైతులతో కలిసి నాయకులు సంబరాలు జరుపుతూ అంబేద్కర్ సెంటర్ మీదుగా పలు వీధుల్లో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు మడికొండ సంపత్ కుమార్, పంచగిరి జయమ్మ నాయకులు రామ్మూర్తి, వెంకటస్వామి, మచ్చ సుమన్, పసుల రమేష్, బొమ్మకంటి చంద్రమౌళి, బొచ్చు అనంతరావు, గోనాద్, రాజేశ్వరరావు, రంజాన్, చెంగల్ తదితరులు పాల్గొన్నారు .

మండలంలోని నాగారం, పైడిపల్లి గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కటుకూరి దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నాగారం బస్టాండ్ కూడలిలో సీఎం రేవంత్ రెడ్డి ,ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. అనంతరం 200 బైకులతో నాయకులు, రైతులు నాగారం నుండి మలక్పేట, పరకాల మీదుగా కామరెడ్డిపల్లె, పోచారం, అలియాబాద్, వెల్లంపల్లి గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ గ్రామాన, ఇంటింట తిరుగుతూ రైతులతో సంబరాలు జరిపారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

నడికూడ : పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు నడికూడ మండల కేంద్రంలోని అన్ని గ్రామాలల్లో రైతు రుణమాఫీ ఉత్సవాలు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం బైక్ ర్యాలీ నిర్వహించి, స్వీట్లు పంపిణీ చేసి రైతులకు శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చిత్రపటానికి రైతులు, కాంగ్రెస్ నాయకులు పాలాభిషేకం చేసి కతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్ర మంలో నాయకులు డాక్టర్ మలహాల్ రావు, మాజీ జడ్పీటీసీ సుమలతకర్ణాకర్, మాజీ ఎంపీటీసీ పర్నెం శ్రీలతమల్లారెడ్డి, ఈర్ల చిన్ని, గోల్కొండ సదానందం, పెద్దబోయిన రవీందర్ యాదవ్, చాడ తిరుపతిరెడ్డి, అప్పం కుమారస్వామి, నాయకులు కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.

మొదటి విడతలో 1043 మందికి రుణమాఫీ

దామెర : రైతుల కళ్ళలో ఆనందం వెల్లివిరుస్తున్న రోజు ఆనందోత్సవాలతో రైతులు మండలంలో సంబరాలు జరుపుకుంటున్నారు. దామెర మండలంలో మొదటి విడతలో1043 మంది రైతుల లక్ష లోపు రుణాలు మాఫీ అయినట్లు ఏవో శ్రీనివాస్ తెలిపారు. మాఫీ అయిన రైతులు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అన్ని గ్రామాల్లో మండల అధ్యక్షుడు మన్యం ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో బైక్ ర్యాలీనిర్వహించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా రైతు రుణాలను మాఫీ చేస్తానని ఇచ్చిన మాట ప్రకారం మొదటి విడతలో లక్షలోపు రుణాలను మాఫీ చేశారు. దామెర రైతు వేదికలో వ్యవసాయ అధికారులు ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి ప్రసంగాన్ని రైతులు అధిక సంఖ్యలో పాల్గొని చూడడం జరిగినది. కొన్ని గ్రామాలలో రైతులు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ రైతు సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని అన్నారు రైతు కష్టాలను కాంగ్రెస్ పార్టీ గుర్తిస్తుందని అన్నారు. వివిధ కార్యక్రమాలలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు రైతులుపాల్గొన్నారు

ఇచ్చిన మాటను నెరవేర్చిన కాంగ్రెస్ ప్రభుత్వం

హనుమకొండ చౌరస్తా : కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ ప్రక్రియ ప్రారంభం సందర్భంగా కతజ్ఞతలు తెలియజేస్తూ గురువారం 55వ డివిజన్ భీమారంలో రైతు వేదిక ప్రాంగణంలో చిత్రపటానికి పాలాభిషేకం చేసి టపాకులు కాల్చి స్వీట్లు పంచుతూ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు పింగిలి వెంకట్రావు నర్సింహారెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లాలోని 57 వేల 129 మంది రైతులకు 249 కోట్ల 61 లక్షల రూపాయలు రుణమాఫీ చేయడం జరుగుతుందని ఆగస్టు 15 నాటికి రేవంత్ రెడ్డి రుణమాఫీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో హసన్‌పర్తి మండల అధ్యక్షులు పోరెడ్డి మహేందర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ వీసం సురేందర్ రెడ్డి, ఎర్రగట్టుగుట్ట దేవస్థాన డైరెక్టర్ కనపర్తి రాజు, డివిజన్ అధ్యక్షులు కనపర్తి కిరణ్, గొర్రె కిరణ్, చరణ్, జన్ను రవీందర్, లక్ష్మారెడ్డి, మదన్ గౌడ్, వీరమల్ల రంజిత్ రెడ్డి, మారుపాటి వంశి రెడ్డి, రామ్ రెడ్డి చైర్మన్లు రైతులు,నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రైతుల సంబరాలు

ఎల్కతుర్తి : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన విధంగా ఏకకాలంలో రూ.2 లక్షల రుణమాఫీ కార్యక్రమం లో భాగంగా, గురువారం సాయంత్రం లక్ష రూపాయలు మాఫీ అవుతున్న సందర్భంగా, మండల పార్టీ అధ్యక్షుడు ఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో, బస్టాండ్ కూడలి వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం రైతు వేదికలో జరుగుతున్న ముఖ్యమంత్రి టెలికాన్ఫరెన్స్ హాజరై సంబరాలు జరుపుకున్నారు. ఈకార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రాజ్ కుమార్, ఏఈవోలు కళ్యాణి, పంజాల రాజ్, ట్రాన్స్కోలక్ష్మణ్ నాయక్, కాంగ్రెస్ నాయకులు బొమ్మనపల్లి అశోక్ రెడ్డి, సుకినే సంతాజి, గోలి రాజేశ్వరరావు, గొర్రె మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

దేశానికి రైతే వెన్నుముక

ధర్మసాగర్ : దేశానికి రైతే వెన్నుముక అని కాంగ్రెస్ మండలి పార్టీ అధ్యక్షుడు గుర్రపు ప్రసాద్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు రుణమాఫీ విజయోత్సవ కార్యక్రమన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి, అమరవీరుల స్థూపం వద్ద బాణాసంచాల పేల్చి, ర్యాలీగా రైతు వేదిక వరకు చేరుకొని సీఎం రేవంత్ రెడ్డి, ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యే కడియంశ్రీహరి చిత్రపటాలకు పాలాభిషేకాన్ని చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అమరేందర్ రెడ్డి, మాజీ సర్పంచులు పెసరు రమేష్, చాడ వెంకటరెడ్డి, బొడ్డు లేనిన్, యాకోబ్ పాషా,రావుల వెంకట్ రెడ్డి, మొట్టి యామిని సురేష్, ఎర్రబెల్లి శరత్, మాజీ ఎంపీటీసీలు రాజు యాదవ్, వనమాల, అంకం రాజకుమారి, రాజిరెడ్డి, సాంబరాజు, తిరుపతి కాంగ్రెస్ పార్టీ నాయకులు వివిధ గ్రామాల అధ్యక్ష కార్యదర్శులు, రైతు కో-ఆర్డినేటర్లు, రైతులు పాల్గొన్నారు.

కష్టపడేవారికే గుర్తింపు, పదవులు : ఎమ్మెల్యే కడియం



నవతెలంగాణ-స్టేషన్ ఘన్‌పూర్

ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు అందించడంలో పార్టీ శ్రేణులు చురుగ్గా ఉండాలని, కష్టపడే ప్రతీ ఒక్కరికీ తప్పక పదవులు వరి స్తాయని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. గురువారం చిల్పూర్ మండలంలో పదవీకాలం ముగిసిన ఎంపీపీ, ఎంపిటిసిలకు తాజా మాజీ ఎంపీపీ బొమ్మిశెట్టి సరితా బాలరాజు ఆధ్వర్యంలో జరిగినవీడ్కోలు సమావేశాన్ని హాజరై మాట్లాడుతూ పంచాయితీ రాజ్ చట్టమే లోప భూయిష్టమని అన్నారు. ఎంపీటీసీలకు స్పష్టమైన నిధులు, విధులు చట్టాలలో లేవని, ప్రజల ద్వారా ఎన్నికవుతున్నా ఆశించిన గౌరవం లేక అభివృద్ధి పనులు చేయలేకపోతున్నామనే ఆవేదన ఎంపీటీసీలలో ఉందని అన్నారు. ప్రస్తుతం పదవి విరమణ చెందిన ఎంపీపీ, ఎంపీటీసీలు ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేయాలని వారికి మరలా అవకాశం వస్తుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో వరంగల్ లో ప్రకటించిన డిక్లరేషన్ నెరవేర్చే విధంగా పక్కా ప్రణాళికతో పైసా,పైసా కూడబెట్టి రుణమాఫీ సాగుతుందని అన్నారు. నియోజక వర్గ ఇంచార్జీ, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సింగపురం ఇందిర మాట్లాడుతూ ప్రజాస్వామ్యం కల్పించిన అవకాశంతో మండల ప్రాదేశిక సభ్యులుగా మహిళలు ఎక్కువ సంఖ్యలో ఉండడం సుభాషించమని అన్నారు కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుంద ని పేర్కొన్నారు పార్టీలో అవకాశాలు అందరికీ వస్తాయని పార్టీ కోసం పనిచేసే వారికి తప్పకుండా తగిన గుర్తింపు ఉంటుందని ఆ రీతిగా పార్టీ శ్రేణులు పనిచేయాలని సూచించారు.

అనంతరం రైతు రుణమాఫీ నిధుల విడుదలపై కాంగ్రెస్ నేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో తాజా మాజీ ఎంపీపీ బొమ్మిశెట్టి సరితా బాలరాజు, తాజా మాజీ ఎంపిటిసిలు కంకటి రవీందర్, మారేపల్లి లలిత శ్యాం కుమార్ రెడ్డి, ఎన్నకూస కుమార్, మునిపల్లి సుధాకర్, సాదం నర్సింహులు, భూక్య యాదగిరి, జీడి ఝాన్సీ రాణి, తాళ్ళపల్లి ఉమాసమ్మయ్య, పాశం శిరీష సురేష్, మారబోయిన ఐలమ్మ, మాజీ ఎంపీపీ వంగాల జగన్మోహన్ రెడ్డి, బుగులు దేవస్థాన మాజీ చైర్మన్ పొట్ల పల్లి శ్రీధర్ రావు, లింగాల జగదీష్ చందర్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి కేశిరెడ్డి లక్ష్మారెడ్డి, మండల అధ్యక్షులు గడ్డమీది సురేష్, నాయకులు మామిడాల లింగారెడ్డి, పోలేపల్లి రంజిత్ రెడ్డి, రంగు రమేష్, తదితరులు పాల్గొన్నారు.

సోనియా, రాహుల్, సీఎం చిత్రపటాలకు కడియం పాలాభిషేకం

రాష్ట్ర రైతులకు తొలివిడత రుణమాఫీ చేస్తున్న సందర్భంగా గురువారం మండలంలోని ఛాగల్ రైతు వేదికలో అధికారులు, రైతులతో కలిసి సీఎం రేవంత్ రెడ్డి, ఇతర మంత్రులతో ముఖాముఖి వీడియో కాన్ఫరెన్స్ జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ నేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటాలకు ఎమ్మెల్యే కడియం శ్రీహరి పాలాభిషేకం చేశారు. అనంతరం కడియం మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు వరంగల్ వేదికగా ఇచ్చిన రైతు డిక్లరేషన్ హామీ ఇచ్చి నెరవేర్చిన రైతు పక్షపాతి అన్నారు. కార్యక్రమంలో ఆర్డీఓ డీఎస్ వెంకన్న, అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

రైతన్నకు రుణవిముక్తి ... తొలివిడతలో రూ.1లక్ష మాఫీ



నవతెలంగాణ-స్టేషన్ ఘన్‌పూర్

కాంగ్రెస్ అధికారం చేపట్టే నాటికి రాష్ట్రం అప్పుల కుప్పగా మారి ఉన్నది. తెలంగాణను గాడిలో పెట్టేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారథ్యంలో మంత్రివర్గ నిరంతర కషితో రాష్ట్రాన్ని పురోభివద్ధి వైపు పక్కా ప్రణాళికతో ఒక్కో అడుగు వేస్తూ ముందుకు సాగుతోందనడానికి రైతు రుణమాఫీతో కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షపాతిగా నిలిచి రైతన్నను రుణ విముక్తి చేసింది.ఎన్నికల హామీని నిలబెడుతూ తొలి విడతలో రైతు రుణమాఫీ రూ.లక్ష ఉన్నవారికి, కాంగ్రెస్ ప్రభుత్వం మాఫీ చేసింది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రూ. లక్షలోపు రుణాలను మాఫీ చేస్తామని ప్రకటించి ఆ హామీని విస్మరించింది. 2023 ఎన్నికలకు ముందు కొంతమేర రైతు రుణమాఫీ చేయగా, మెజారిటీ రైతులకు రుణమాఫీ అందలేదు. దీంతో గత ప్రభుత్వ వైఫల్యాన్ని అందిపుచ్చుకున్న సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల అస్త్రంగా మలుచుకుని, ఇచ్చిన హామీని నెరవేర్చుకున్నందుకు రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

10927మంది రైతులకు రుణమాఫీ

నియోజకవర్గం పరిధిలో స్టేషన్ ఘనపూర్ 2493 చిలుపూర్ 1154, రఘునాథపల్లి 3227, లింగాలగణపురం 1829 జఫర్ ఘడ్ 2224, వేలేరు, ధర్మసాగర్ మినహాయిస్తే 10927 మంది రైతులకు మొదటి విడుదల కోట్లు రుణమాఫీ కానుంది.

రుణమాఫీ విధివిధానాలు సవరించాలి : మునిగెల రమేష్, సీపీఎం మండల కార్యదర్శి

రుణమాఫీ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన విధి విధానాల్లో కొన్ని లోపాలు ఉన్నాయి వాటిని మార్పు చేస్తేనే రైతులకు న్యాయం జరుగుతుంది కవులు రైతులు రైతు మిత్రులను విస్మరించారు రుణమాఫీ వర్తింపజేయాల నేది సిపిఎం గా ప్రధాన డిమాండ్ చేస్తున్నాం.

రుణమాఫీ తో సంబరంగా ఉంది



గతంలో కాంగ్రెస్ హయంలోనే రూ. లక్షా ఒకే విడతలో రుణమాఫీ పథకాన్ని దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖరరెడ్డి అమలు పరచారు. మరలా కాంగ్రెస్ అధికారంలోకి రాగానే సీఎం రేవంత్ రెడ్డి రైతుల పక్షాన నిలబడి రూ. లక్ష రుణమాఫీ పథకాన్ని అమలు చేస్తుంది. ఆగష్టు లో రూ. రెండు లక్షల రుణమాఫీపై రైతుల్లో సంబరంగా ఉంది.

- మేరుగు రాజయ్య, రైతు, కొత్తపల్లి గ్రామం

రైతుల కోసం సీఎం నిర్ణయం గొప్ప పరిణామం



ఎన్నికల హామీ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం ఏకకాలంలో రుణమాఫీకి గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో రైతుల్లో ఎంతో అనందాన్ని నింపింది. రైతులకు ఏకకాలంలో రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీసుకున్న నిర్ణయంపై హర్షం వ్యక్తం చేస్తున్నాం.

- లింగనబోయిన నారాయణ, రైతు ఇప్పగూడెం